సంపుటము–XVI
సమావేశము–IX
నంబరు. 3

వెల : రూ. 13-00
23 మార్చి, 2017
గురువారము
(శక సంవత్సరము, 1938
ఫాల్గుణ- 26)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

### విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | పేజీ నం. |
|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ. గం. 9.00లకు) | 01-01 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు-సమాధానాలు | 01-14 |
| 3. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు | 14-14 |
| 4. | సభా కార్యక్రమం | 15-23 |
| 5. | ప్రజాపద్దుల కమిటీ రిపోర్టు సభకు సమర్పణ | 23-24 |
| 6. | ఆర్థిక పద్దుల ప్రతిపాదనలు (Demands for Grants) | 24-45 |
| | a) Women Empowerment, Child Welfare and Disabled and Senior Citizens Welfare Department | |
| | b) Social Welfare & Empowerment, Tribal Welfare and Empowerment Department | |
| | c) Backward Classes Welfare & Empowerment, Handlooms and Excise Department | |
| 7. | జీరో అవర్ (శూన్య గంట) | 25-30 |
| 8. | అగ్రిగోల్డ్ అంశంపై ముఖ్యమంత్రిగారిచే ప్రకటన మరియు చర్చ | 30-66 |
| 9. | జాతీయ మహిళా పార్లమెంట్ సదస్సు నిర్వహణ విషయంలో గౌ. సభాపతి గారు నిర్వహించిన ప్రెస్ మీట్ గురించి (సభలో వీడియో ప్రదర్శన మరియు చర్చ) | 66-91 |
| 10. | సభ వాయిదా (మధ్యాహ్నం గం. 1.21 ని.లకు) | 91-91 |

**అనుబంధం :**

| | | |
|---|---|---|
| కొత్త ప్రతిపాదనలు సభకు సమర్పణ (32 to 72) | | 93-100 |


J. No. 16/17

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె.రాజకుమార్ |
| | | శ్రీమతి ఆర్.వనితారాణి |
| | | శ్రీ పి.నరసింహ |
| | | శ్రీ బి.కమలాకర్ |
| | | శ్రీమతి డా.వై.కామేశ్వరి |
| | | శ్రీ ఇ. సంజీవరావు |
| | | శ్రీ కె.వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి.జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## గురువారం, 23వ తేది మార్చి 2017.

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

**MR SPEAKER:** Now, let us take up Question Hour, Question No.2941 Minister for Irrigation.

(సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష వైఎస్సార్‌సిపి సభ్యులు "ప్రత్యేక హోదా ఆంధ్రప్రదేశ్‌కు సంజీవనే", "ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు" , "ప్రత్యేక హోదా లేకపోతే యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి", "ప్రత్యేక హోదా కావాలని కోరుతూ సభలో వెంటనే మరొక్కసారి తీర్మానం చేయాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను గౌరవ సభాపతి వైపు ప్రదర్శిస్తూ, పోడియంను చుట్టి ముట్టి, We want justice, we want special status, అంటూ నినాదాలు చేస్తూ, ఇది రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిందని, మేము మాకోసం అడగటం లేదని, కొత్త రాజధానిలో మళ్లీ తీర్మానం చేద్దామని, నిరుద్యోగులంతా ఎదురుచూస్తున్నారని, భవిష్యత్ తరాల యువకులకు ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్ర పరిస్థితి మారిపోతుందని, ఎంతోమంది రాష్ట్ర ప్రజలు ప్రత్యేక హోదా కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.)

Please, ముందు క్వశ్చన్ అవర్ కానివ్వండీ, తర్వాత ఏదైనా.. మనమందరం అనుకున్నది, అందరూ ఒప్పుకున్నది, ఎట్లాగండీ. ఏదైనా క్వశ్చన్ అవర్ అయిన తర్వాతనే.. మీరు ఒప్పుకున్నదానికే మీరు ఇట్లా చేస్తే ఎట్లా అండీ. No, it's not fair.. దయచేసి కూర్చోండి.

**ప్రశ్న నెం.2941 (81) (పురుషోత్తమపట్నం వద్ద ఎత్తిపోతల పథకం)**

**సర్వశ్రీ**

**గోరంట్ల బుచ్చయ్య చౌదరి,**

**ముడియం శ్రీనివాస్,**

**పిలా గోవింద సత్యనారాయణ – ఎమ్మెల్యేలు.**

గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) గోదావరి నదిపై పురుషోత్తమపట్నం వద్ద ఎత్తిపోతల సాగునీటి పథకం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

బి) అయినట్లయితే, అందుకు సంబంధించిన అంచనా వ్యయం, దాన్ని ఎప్పుడు ప్రారంభించి మరియు ఎంత కాలంలోగా నిర్మాణం పూర్తి చేస్తారు? మరియు

సి) సదరు ఎత్తిపోతల సాగునీటి పథకం నిర్మించడం వలన త్వరితగతిన కలిగే ప్రయోజనాలు ఏమిటి?

**<u>జల వనరుల శాఖా మంత్రి (శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు) గారి సమాధానంః</u>**

ఎ) అవునండీ.

బి) ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1638.00 కోట్లు. ప్రాజెక్టును 30-01-2017న మొదలుపెట్టడమైనది మరియు 29-10-2017 నాటికి పూర్తిచేయాలని కార్యచరణ రూపొందించడమైనది.

సి) సుమారు 30 టిఎమ్‌సిల గోదావరి నీటిని ఎత్తిపోయడం ద్వారా ఉద్దేశించిన ప్రయోజనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1) పోలవరం ఎల్ఎమ్‌సి క్రింద మొత్తం 2.15 లక్షల ఎకరాల విస్తీర్ణం గల క్రొత్త ఆయకట్టుకు సాగునీటి సదుపాయాలు కల్పించడం.

2) ఏలేరు సాగునీటి వ్యవస్థ క్రింద 67,614 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం.

3) ప్రస్తుతం ఉన్న ఎల్.ఎమ్.సి. మౌలిక వసతులను తగురీతిగా వినియోగించుకొంటూ విశాఖపట్నం నగరంలోని పారిశ్రామిక మరియు గృహ అవసరాలకు త్రాగునీరు సమకూర్చడం కోసం 10 నుండి 12 టిఎమ్‌సిల నీటిని ఏలేరు రిజర్వాయర్‌కు అదనంగా అందించడం.

(నినాదాలు కొనసాగింపు)

**MR SPEAKER:** Please, దయచేసి కూర్చోండి. ప్రతీ రోజూ ఇట్లా చేస్తే ఎట్లా అండీ.? దయచేసి కూర్చోండి..

(నినాదాలు కొనసాగింపు)

బుచ్చయ్య చౌదరి గారు.

**శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి గ్రామీణం)ః** అధ్యక్షా, ఎంత దురదృష్టమంటే ప్రజా సమస్యల మీద కనీసం ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించడం కోసం, ప్రభుత్వ యంత్రాంగంలో లోపముంటే సరిచేయడం కోసం క్వశ్చన్ అవర్ అనేది రాజ్యాంగం ఇచ్చిన హక్కుగా, చట్ట సభలిచ్చిన హక్కుగా మనం భావిస్తున్నాం. దురదృష్టవశాత్తు ప్రధానమైన సమస్యల మీద చర్చించే దానికి అవకాశం లేకుండా పోతుంది. ఎలా మాట్లాడాలి, ఏమి మాట్లాడాలి, ఎందుకు మాట్లాడాలి తెలియని పరిస్థితిలో ఉన్నాం. ఈ విధమైన విధానంలో.. అధ్యక్షా, as per Rule Procedure.. out of order sir వీళ్లు. (addressing the Opposition Party Members). వాయిదా

తీర్మానం ఇచ్చిన తర్వాత స్పీకర్‌గారు అనుతిస్తేనే దానిని వారు చర్చించడానికి అవకాశం ఉంటుంది. రోజూ, పోడియం దగ్గరకు రావడం, మొత్తం Question Hour అంతా stall చేసి, మొత్తం సభ్యుల యొక్క హక్కులు, మావే కాదు, ఆ పక్క ప్రతిపక్షం యొక్క హక్కులను కూడా హరిస్తున్నారు, ఇది చాలా దురదృష్టకరం. ఈవిధంగా స్టాల్ చేస్తే, అసలు చట్ట సభ నడిచేదెలాగ? చట్టాలు చేసేది ఎలాగ? ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో మనకు తెలియడం లేదు అధ్యక్షా.

(నినాదాలు కొనసాగింపు)

ఇవాళ అత్యంత అవసరమైంది. ఏదైతే పోలవరం ఎడమ కాలువకు సంబంధించి ఒక ప్రధానమైన ప్రాజెక్టు. అక్కడున్న లోటుపాట్లు అన్నీ మేము చెప్పాలి. ఎలా చెప్పాలో మాకు అర్థం కావట్లేదు, ఈ రణగొణధ్వనిలో ఎలా చెప్పాలో మాకు తెలియట్లేదు. బాధ్యత కలిగిన జగన్మోహన్‌రెడ్డిగారు దయచేసి ఆలోచించండి. యువకుడివి, చాలా భవిష్యత్ ఉంది. ఈవిధంగా రోజూ స్టాల్ చేస్తే ఎలా చర్చించాలి? వాళ్ల హక్కులు పోతున్నాయి. ఆ పక్కన శాసనసభ్యులకు ఎవరికీ అవకాశాలు రావట్లేదు. మా ప్రశ్నలు పోతున్నాయి, మా జవాబులు రావడం లేదని వాళ్లూ మొత్తుకుంటున్నారు. కనీసం క్వశ్చన్ అవర్‌ని సక్రమంగా జరిగేందుకు సహకరించమని మీద్వారా ప్రతిపక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా irrelevant. అసలు రూల్‌కు విరుద్ధంగా.. మీరు accept చేయకపోతే మరో form లో రావాలి. అంతేగాని, రూల్‌కు విరుద్ధంగా వాయిదా తీర్మానం ఇస్తాం, రోజూ బెం।లు ఎక్కుతాం, పోడియం దగ్గర ఉంటామనేది సరైన విధానం కాదు. దయచేసి దీనిమీద తగిన చర్య తీసుకోండి. మా అందరి హక్కులు. మేము వచ్చి ఏం చేయాలి ఇక్కడ. ప్రేక్షకులుగా కూర్చొని పోవటానికి వస్తున్నామా? లేక ప్రజా సమస్యల మీద చర్చించడానికి వస్తున్నామా? రోజూ అత్యంత విలువైన సమయం వృథా అయిపోతూ ఉంటే, ఈ విధానం సరైంది కాదు. ఇంత బాధ్యతారహితమైన ప్రతిపక్షాన్ని 31 సంవత్సరాల చరిత్రలో నేను ఏనాడూ చూడలేదు. దయచేసి ఇప్పటికైనా ఆ మిత్రులను గమనించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** వాయిదా తీర్మానం అయినా, ఇంకే అంశం అయినా క్వశ్చన్ అవర్ తర్వాతనే అండి. దయచేసి కూర్చోండి.. Please.. దయచేసి కూర్చోండి..

**శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి:** అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు పూర్తయి, గ్రావిటీ ద్వారా నీరు వచ్చే లోపల అక్కడ మా గోదావరి జిల్లా, తూర్పు గోదావరి, విశాఖ జిల్లాల వరకూ కూడా ముఖ్యంగా ఎగువ భాగాల్లో నీటి

సమస్య ఉంది. ఇవాళ ఏలేరు ఆయకట్టు కింద కూడా నీరు అందే పరిస్థితి ఉంది. విశాఖపట్టణ అభివృద్ధికి నీరు లేని పరిస్థితి అడ్డంకిగా మారింది. ఈరోజున ఈ ౹పాజెక్టు పూర్తి కావాలంటే, ఇంకా సివిల్ కన్౹స్టక్షన్స్ చాలా ఉన్నాయి. మం౹తిగారిని నేను రిక్వస్ట్ చేస్తున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

ఒకసారి మొత్తం ౹పాజెక్టు అంతా తిరిగి చూస్తే, మట్టి పనులు చేశారు. ఆనాటి ౹పభుత్వ నేతలు బిల్లులు చేసుకున్నారు. ఇవాళ ఎక్కడా కూడా దాదాపుగా 14 civil constructions. National Highway మీద 14 civil constructions, bridges పూర్తి కావలసి ఉంది. ఇవాళ ఇంకా తవ్వకాలు జరగాల్సినవి ఉన్నాయి. 8 packages లో చేస్తే గాని, కాలువ అయితే గాని, ఈరోజు పురుషోత్తమ పట్టణం ఎత్తిపోతల నుంచి నీరు పంపించలేని పరిస్థితిలో ఉన్నాం. ఏవిధంగానైతే challenging గా తీసుకొని పట్టిసీమ ౹పాజెక్టును పూర్తి చేశారో, అదే బేసిస్‌లో ఇవాళ సివిల్ వర్క్స్ అన్నీ జరగాలి. తక్షణమే దీనిమీద మరలా టెండర్స్ పరిస్థితి ఏమిటి? దానికి భూసేకరణ ఎంత మిగిలింది? గతంలో అయిన పని ఎంత? ఇంకా జరగవలసిన పని ఎంత? ఎందుకంటే, కాలువలు తవ్వేసి అయిపోయిందని చెబుతున్నవాళ్లకి సరైన విధానంగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ః** (పోడియం వద్దనున్న ౹పతిపక్షవైఎస్సార్‌సిపి సభ్యులనుద్దేశించి) హౌస్ నడవద్దా?. Business నడవద్దా చెప్పండి. మీరు చెప్పుకున్నదానికే మీరు నిలబడకపోతే ఎట్లాగండి. మీరే ఒప్పుకున్నారు.

**శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః** అధ్యక్షా, ఎడమ కాలువలో మొత్తం వర్క్ బ్యాలెన్స్ ఉంది, సివిల్ వర్క్స్ ఎన్ని ఉన్నాయి? ఎప్పటిలోగా విశాఖపట్నం వరకు నీళ్లు తీసుకెళ్తారు? ఎందుకంటే, విశాఖపట్నంలో పారి౹శామికవేత్తలు ఎవరొచ్చినా అడుగుతున్నది ఒకటే. దయచేసి మాకు నీళ్లు ఇస్తారా లేదా? విశాఖపట్టణం అభివృద్ధికి అడ్డంకిగా మారిన ఈ నీటి సమస్యకు పరిష్కారం, అలాగే విశాఖ జిల్లాలో సాగునీటి వసతి తక్కువగా ఉంది. దయచేసి, ఈ ౹పాజెక్టులు పూర్తయితే విశాఖపట్నంలో సాగునీటి సమస్య తీరుతుంది. అనేక ౹గామాల్లో నీళ్లు లేక మంచినీటికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. కనుక ఈ ౹పాజెక్టుకు సంబంధించి నేను క్లియర్‌గా అడుగుతున్నాను. గతంలో జరిగిన పనులు ఎన్ని? Civil constructions ఎన్ని పెండింగ్ ఉన్నాయి? భూసేకరణలో మిగిలింది ఎంత? దానిమీద వివరణ ఇవ్వవలిసిందిగా గౌరవ మం౹తిగారిని కోరుతున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు శ్రీ పెందుర్తి వెంకటేశ్‌గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

**మిస్టర్ స్పీకర్:** వెంకటేశ్‌గారు.

(నినాదాలు కొనసాగింపు)

**శ్రీ పెందుర్తి వెంకటేశ్ :** ధన్యవాదాలు అధ్యక్షా. పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకానికి నా రాజా నగరం నియోజక వర్గం నుంచే హెడ్ వర్క్స్ ప్రారంభమవుతున్నాయి అధ్యక్షా. పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకానికి 330 ఎకరాల్లో నా ప్రాంతంలో భూసేకరణ పనులు జరుగుతున్నాయి. అందులో ఇప్పటికే 80 శాతం భూసేకరణ పూర్తి అయ్యింది. ప్రతీ రైతుకు కూడా.. అక్కడున్న చెట్లు గానీ, అక్కడున్న బోర్లు గానీ, అక్కడున్న వ్యవసాయానికి సంబంధించినవి calculate చేసుకొని ప్రతీ రైతుకు ఎకరాకు రూ.28 లక్షలు ఇవ్వడం జరుగుతోంది. ఒక ప్రక్కన ఈ రాష్ట్రంలో అనేక మందికి అటు మంచి నీటి వ్యవస్థగా గానీ, ఇటు సాగునీటి వ్యవస్థగా గానీ నా ప్రాంతం ఉపయోగపడుతున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది.

అదేవిధంగా అనేక పథకాలు నా ప్రాంతంలో రావడం వల్ల, అక్కడి రైతాంగం భూములు కోల్పోవడం అనే చిన్న బాధ కూడా నా మనసులో ఉంది అధ్యక్షా. పుష్కర పథకం గానీ, సత్యసాయిబాబ సాగునీటి పథకం గానీ, అదేవిధంగా ఇప్పుడు పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకం గానీ, కొడిగడ్డ పథకం గానీ ఆ ప్రాంతం నుంచే ప్రారంభం కావడం వల్ల అక్కడ ఎక్కువ మంది భూములు కోల్పోయిన పరిస్థితి ఉంది. భారతదేశానికి మహాత్మాగాంధీ ఎటువంటి వాడో, ఈ ప్రాంతానికి నీరు అందిస్తున్న నా ప్రాంత రైతులను కూడా ఈ రాష్ట్రంలో ఒక్కొక్క మహాత్మా గాంధీలా భావించాలని ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. ఆ రైతాంగానికి భవిష్యత్తులో ఎప్పుడు, ఎక్కడ ఏ సమస్య వచ్చినా కూడా ప్రభుత్వం తరఫున మనమందరం కలిసికట్టుగా వారి సమస్యలను తీర్చడంలో ముందుండాలని కూడా మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భవిష్యత్తులో భూ సేకరణ చేసిన రైతాంగానికి మేలు జరిగేవిధంగాను, అదేవిధంగా ఈ రాష్ట్రం సస్యశ్యామలం అవటానికి నా ప్రాంతం సహకరిస్తుందని మీ ద్వారా ఈ ప్రభుత్వానికి, సభకు తెలియజేస్తున్నాను.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. సహకరించండి. ఇలా అయితే కష్టమండి. Everything comes after question hour.

('ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు' అని, we want justice, we want special status అని వెల్‌లో, పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

Please go back to your seats. Yes, Minister garu.

**9.10** am

(అప్పటికే వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు 'ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు', 'వియ్ వాంట్ జస్టిస్', 'వియ్ వాంట్ స్పెషల్ స్టేటస్' వంటి పలు నినాదాలు చేస్తూండడంతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

**MR.SPEAKER :** Please go back to your seats. Please.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం) :** అధ్యక్షా, గౌరవ సభ్యులు బుచ్చయ్య చౌదరి గారు, వెంకటేష్ గారు పురుషోత్తమపట్నం ఆవశ్యకత, ప్రాజెక్టుని త్వరితగతిన చేయాలని కోరారు. 9 నెలల్లో విశాఖపట్నానికి గోదావరి జలాలు తీసుకెళ్ళాలి, ఏలేశ్వరం రిజర్వాయరు కింద గౌరవ ఫైనాన్స్ మినిస్టరు రామకృష్ణ గారు, హోం మినిస్టర్‌గా డిప్యూటీ ఛీఫ్ మినిస్టర్ చినరాజప్ప గారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి దృష్టికి తీసుకెళ్ళి, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈస్ట్ గోదావరి జిల్లాలో మెట్టప్రాంతాలకూ, విశాఖపట్నానికి త్రాగునీరు, సాగునీరు, పరిశ్రమలకు నీరు కావాలని ఈ ప్రాజెక్టు మీద పట్టుపట్టి, ఆ ప్రాంత శాసనసభ్యులు వర్మ గారు, పరుచూరు సుబ్బారావు గారు, చినరాజప్ప గారు, రామకృష్ణగారు వీరందరూ కూడా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకు వెళ్ళిన తరువాత, ఎట్టి పరిస్థితుల్లో 9 నెలల్లో పూర్తి చేయాలని జనవరి 5 న ఈ ప్రాజెక్టుని ప్రారంభం చేశారు.

(వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు 'ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు', 'వియ్ వాంట్ జస్టిస్', 'వియ్ వాంట్ స్పెషల్ స్టేటస్' వంటి పలు నినాదాలు చేస్తూండడంతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది)

ఈ లిఫ్ట్ ప్రారంభం చేశాం. స్టేజ్–2 కింద పర్మనెంటుగా రూ.522 కోట్లు మేము ఖర్చు పెడుతున్నాము. ఆ ఫేజ్–2 లిఫ్ట్ అక్కడ పర్మనెంటుగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. మొదటి దశకు చెందిన పంపులు, పైపులైనులు రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టు పూర్తయిన తరువాత, ఆ పంపులు, మోటార్లు కూడా ఎప్పుడైనా ఉపయోగించుకునే విధంగా ఆ ప్రాజెక్టు నిర్మాణం చేస్తాం.

(సార్, మేము ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతుంటే ఆయన పోలవరం గురించి మాట్లాడతారేంటి సార్ – ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలు, వెల్ మరియు పోడియం వద్ద కొనసాగింపు)

**MR.SPEAKER :** Please.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు :** దీనివల్ల దగ్గర దగ్గర ఏలేరులో 24 టిఎంసిల నీళ్ళు నిలబెట్టడం జరుగుతుంది. గతంలో ప్రతీ సంవత్సరం 10, 15 టిఎంసిలు తక్కువగా వస్తున్నాయి. రబీ పంటకి చాలా ఇబ్బందిగా ఉంది. కాబట్టి, ఏలేరు సిస్టమ్ కింద సుమారు 1,50,000 ఎకరాలు సాగులోకి వస్తాయి. పుష్కర కింద కూడా చాలా పెద్ద ఎత్తున 1,80,000 ఎకరాలు స్థిరీకరించబడుతుంది. విశాఖపట్నానికి 23 టిఎంసిలు త్రాగునీరు, సాగునీరు, పరిశ్రమలకు కూడా నీళ్ళు తీసుకెళ్ళే అవకాశముంటుంది. అంతేకాకుండా ఏలేరు రిజర్వాయరు సిస్టమ్ కింద ఉన్న పోలవరం గానీ, లేక ఏలేరు సిస్టమ్ కింద ఉన్న మెట్టప్రాంతం ఆయకట్టు గానీ, మొత్తం కూడా బ్రహ్మాండంగా పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా సాగులోకి వచ్చింది.

('సార్, ఏంటిసార్ ఈ అన్యాయం' – శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు)
(ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ సభ్యుల నినాదాలు కొనసాగింపు)

**MR.SPEAKER :** Please.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు :** అధ్యక్షా, అంతేకాకుండా, ఈస్ట్ గోదావరి జిల్లాలో 6 మండలాలు, వైజాగ్‌లో 9 మండలాలు మొత్తం 15 మండలాల కింద బ్రహ్మాండంగా లక్షలాది ఎకరాల పంట సాగులోకి రావడమే కాకుండా పురుషోత్తమపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ముఖ్యమంత్రి గారు పట్టుబట్టి పట్టిసీమను సంవత్సరంలో పూర్తి చేశారు. పురుషోత్తమపట్నాన్ని 9 నెలలు తిరగకుండా పూర్తి చేయాలని ఈ ప్రాజెక్టు మీద already Head Works start చేశాం. Pipeline laying star చేశాం.

('ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు' అంటూ వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు చేస్తున్న నినాదాలతో సభకు అంతరాయం కలుగసాగింది.)

గౌరవ శాసనసభ్యులు డా.వెంకటేష్ గారు చెప్పినట్లుగా, ఆ ప్రాంత రైతులు కూడా సహకరిస్తున్నారు. ఫేజ్–2 లిఫ్ట్ కింద కూడా పెద్ద ఎత్తున సహకరిస్తున్నారు. 2013 భూసేకరణ పథకం కింద మొత్తం రైతులకి న్యాయం చేస్తున్నాం.

('సాధిద్దాం, సాధిద్దాం, (ప్రత్యేక హోదా సాధిద్దాం' – (ప్రధాన (ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలు, వెల్ మరియు పోడియం)

**మిస్టర్ స్పీకర్ :** (వైఎస్సార్‌సీపీ సభ్యులతో) దయచేసి కూర్చోండి.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు :** అంతేకాకుండా Polvaram Left Main Canal కింద కూడా మట్టి పనులు చేసేసి, structures కూడా వేశారు. నేషనల్ హైవే కింద ఉన్న (బిడ్జెస్ నిర్మాణం చేస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లో 9 నెలల్లో పురుషోత్తమపట్నం ద్వారా ఏలేరు రిజర్వాయరుకి నీళ్ళు తీసుకెళ్తాం. ఆయకట్టు స్థిరీకరిస్తాం. ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం, మెట్ట(పాంత రైతాంగాన్ని కాపాడతాం.

('(ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు' అంటూ వెల్ మరియు పోడియం వద్దనున్న (ప్రధాన (ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలతో సభకు తీ(వ అంతరాయం కలుగసాగింది)

**మిస్టర్ స్పీకర్ :** వర్మ గారూ.

**శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ(పిఠాపురం) :** అధ్యక్షా, చాలా సంవత్సరాల నుంచి 24 టిఎంసీల కెపాసిటీ ఉన్న (ప్రాజెక్టు 10 టిఎంసిలే నిండుతోంది. దానివల్ల చం(దబాబునాయుడు గారి పాదయా(త్రలోని నియోజకవర్గాలే కాకుండా, విశాఖపట్నం జిల్లాలో కూడా రైతుల గోడు అంతా విని, ఏలేరు (ప్రాజెక్టుని 24 టిఎంసిలు నింపాలంటే ఏమి చేయాలని ఆలోచించి, చం(దబాబునాయుడు గారు ఈరోజు పురుషోత్తమపట్నం విస్తరించారు. పురుషోత్తమపట్నం వలన 2,25,000 ఎకరాలకి ఈరోజు సాగునీరు అందుతుంది. విశాఖపట్నానికి (డింకింగ్ వాటర్, ఇండస్ట్రీకి వాటర్ కూడా పంపడం జరుగుతుంది. విశాఖ జిల్లాలో చోడవరం నియోజకవర్గంలో గానీ, అనకాపల్లి నియోజకవర్గంలో గానీ, సబ్బవరం మండలంలో గానీ మొత్తం 9 మండలాల రైతులకి వై.ఎల్.ఎమ్.సి. ద్వారా నీరివ్వడం జరుగుతుంది.

((ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

('సార్, భవిష్యత్తు తరాల గురించి సార్, రాష్ట్ర (ప్రయోజనాలు సార్' – శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి, (ప్రధాన (ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు)

నేను (ప్రతిపక్షాన్ని ఒక్కటే అడుగుతున్నాను. రైతులకి సాగునీరు పేరు చెప్పేసరికి మీరు సభని బంధిస్తున్నారు. ఈవేళ సాగునీటి మీద క్వశ్చన్స్ ఉన్నాయి. ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం/వైజాగ్ రైతాంగానికి సంబంధించిన క్వశ్చనీర్ ఉండగా, మీరు ఇలా సభని అడ్డుకుంటున్నారంటే, ఈరోజు రైతులకి పురుషోత్తమపట్నం ఇవ్వడం మీకు ఇష్టం లేదని రైతులు

అర్థం చేసుకుంటున్నారు. మీరు విశాఖపట్నం వెళ్ళి ధర్నా చేయండి, మీకు డ్రింకింగ్ వాటర్ వద్దు పురుషోత్తమ పట్నం ద్వారా, అలాగే తూర్పుగోదావరి వెళ్ళి రైతుల దగ్గర ధర్నా చేయండి మీరు తీసుకోవద్దని, అప్పుడు, రైతులు బుద్ధి చెప్తారు.

అధ్యక్షా, పురుషోత్తమపట్నం ఏదైతే ఉందో, ఫేజ్–1 తోపాటు, ఫేజ్–2 కూడా simultaneous గా పూర్తి చేయాలని, దీనివల్ల పిఠాపురం నియోజకవర్గంలో సుమారు 50,000 ఎకరాలు రైతులకి రెండు పంటలు పండడమే కాకుండా, మొత్తం 600 నుంచి 800 కోట్ల రూపాయలు రైతులు ఆర్థికంగా నిలబడే విధంగా చంద్రబాబునాయుడు గారు తూర్పుగోదావరి, విశాఖపట్నానికి అపర భగీరథుడిలాగా చేయడం జరిగింది. ఇదివరకు రాజశేఖరరెడ్డిగారు ఉన్నప్పుడు, ఏరోజూ కూడా, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సరే.., మేము లక్ష సంతకాల ఉద్యమం చేశాం అధ్యక్షా, రైతుల గురించి. అప్పుడు కూడా ఆ ప్రభుత్వంలో చలనం లేదు.

('ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు' అంటూ వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగింది)

(కోట్లాదిమంది ఆంధ్ర ప్రజల ప్రయోజనం కోసం సార్ – ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు, వెల్ మరియు పోడియం)

చంద్రబాబునాయుడు గారు వచ్చాక, ఏలేరు ప్రాజెక్టు ఆధునీకరణకి, కాలువల మోడ్రనైజేషన్‌కి దగ్గర దగ్గర రూ.250 కోట్లు ఇచ్చారు. అదేవిధంగా పురుషోత్తమపట్నం ద్వారా రూ.1650 కోట్లతో పిఠాపురం, తుని, పెద్దాపురం, జగ్గంపేట, పత్తిపాడు, వైజాగ్ జిల్లాలో చోడవరం, అనకాపల్లి, వైజాగ్‌లో 9 మండలాలకు సాగునీరు ఈ విధంగా చంద్రబాబునాయుడు గారు రైతుల్ని ఆర్థికంగా, సంవత్సరానికి 800 కోట్ల రూపాయల అప్పుల ఊబిలోకి పోతున్న రైతుల్ని రెండు పంటలు పండించి ఆదుకునే విధంగా చంద్రబాబునాయుడు గారు ఈరోజు పురుషోత్తమపట్నం ఇచ్చారు. వైఎస్సార్ పార్టీ జగన్మోహన్ రెడ్డిగారు రైతుల సమస్యలు వచ్చినప్పుడు అసెంబ్లీలో ఈ విధంగా చేయకూడదు.

('వియ్ వాంట్ స్పెషల్ స్టేటస్' అంటూ వైఎస్సార్‌సీపీ సభ్యులు బిగ్గరగా చేస్తున్న నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగింపు)

మా నియోజకవర్గాల సమస్యలు చెప్పుకుంటున్నాం. చెప్పుకుంటున్నప్పుడు మీరు ఈవిధంగా సభని స్థంభింపజేయడం పద్ధతి కాదు. క్వశ్చన్ అవర్‌ని మనం నడిపించాలి. వైఎస్సార్ పార్టీ వాళ్ళు సభలో సభ్యుల హక్కులకు భంగం కలిగేలా ప్రవర్తిస్తున్నారు, అంటే వీళ్ళకి సాగునీళ్ళు ఇవ్వడం ఇష్టంలేదు. పోలవరం రావడం ఇష్టంలేదు. ఈరోజు స్పెషల్ ప్యాకేజిలో చంద్రబాబునాయుడు గారు పోలవరానికి నూటికి నూరు శాతం నిధులు తెచ్చారు. చప్పట్లు కొట్టి ధన్యవాదాలు

తెలపాలి. అంతేగానీ, పోలవరానికి మీరు వ్యతిరేకమా, పోలవరం ప్రాజెక్టుకి వ్యతిరేకమా, నూటికి నూరు శాతం నిధులు తెస్తే, అది వ్యతిరేకమా. చంద్రబాబునాయుడు గారికి జగన్మోహన రెడ్డిగారు బొకే ఇచ్చి, పోలవరానికి నూటికి నూరు శాతం నిధులు తెచ్చినందుకు ధన్యవాదాలు తెలపాలని కోరుకుంటున్నాను.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్‌సీపీ నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

**MR.SPEAKER :** Please go back to your seats.

**శ్రీ కూన రవికుమార్(ఆముదాలవలస) :** అధ్యక్షా, ప్రతీరోజూ ఈ శాసనసభలో ప్రతిపక్షంగా ఉన్నటువంటి వైఎస్సార్ పార్టీ ఈరకంగా గొడవ చేయడం, ఇదేమి పద్ధతి కాదు.

(కోట్లాదిమంది ఆంధ్ర ప్రజల ప్రయోజనం కోసం సార్ – ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు, వెల్ మరియు పోడియం)

**మిస్టర్ స్పీకర్ :** దయచేసి కూర్చోండి. Please go back to your seats.

('సార్, భవిష్యత్ తరాల గురించి సార్, రాష్ట్ర ప్రయోజనాల గురించి సార్, మా గురించి కాదు'
– శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యులు)

క్వశ్చన్ అవర్ తరువాత మాట్లాడుకుందాం.

**శ్రీ కూన రవికుమార్ :** బిఏసి లో మనం చాలా స్పష్టంగా ఈ శాసనసభలో ఉన్న సమయాన్ని ఏరకంగా సద్వినియోగం చేసుకోవాలి? ఏయే అంశాలు ఎప్పుడెప్పుడు ఎలా ప్రస్తావన చేసుకోవాలి?

('ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు' అంటూ వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగింది)

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అందించడానికి ఈ ప్రభుత్వం చేస్తున్నదేమిటి? దానికి ప్రతిపక్షం ఏమైనా సలహాలు, నిర్మాణాత్మకమైన సూచనలు ఇస్తే, ఏరకంగా తీసుకోవాలనేఒక స్పష్టమైనటువంటి విధానంపై నిర్ణయం బి.ఏ.సి.లో చేశారు. వైఎస్సార్ పార్టీ తరపున కూడా మన గౌరవనీయులు శ్రీకాంత్‌రెడ్డి గారు,

వాళ్ళందరూ కూడా బిఏసికి వస్తున్నారు. అక్కడేమో, బిఏసిలో ఈరకంగా ఈ సభను నిర్వహణ చేసుకుందామని చెప్పి, బయటికి వచ్చి ఈరకంగా సభలోనేమో వాయిదా తీర్మానం ఇచ్చామని చెప్పడం, వెల్ లోనికి రావడం, వచ్చి గొడవ చేయడం, మిగిలిన సభ్యుల తాలూక హక్కుల్ని ఈ రకంగా కాలరాసే హక్కు ఎవరిచ్చారు అధ్యక్షా, వారికి.

('ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు' అంటూ వెల్ మరియు పోడియం వద్దనున్న ప్రధాన ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ సభ్యుల నినాదాలతో సభకు తీవ్ర అంతరాయం కొనసాగుతోంది)

చాలా స్పష్టంగా మేము విజ్ఞప్తి చేస్తున్నాం, మనం ప్రశ్నోత్తరాల సమయానికి ముందు ఇంకొక అంశం ఏదీ చేపట్టకూడదు. ప్రశ్నోత్తరాల సమయం అయిన తరువాత, వాళ్ళు ఏదైనా నిబంధన ప్రకారం, ఈసభలో ఏ అంశాన్నైనా ప్రస్తావన చేయమనండి. రూల్ 344 ఉంది. షార్ట్ క్వశ్చన్స్ ఉన్నాయి. నిన్న వాళ్ళు గవర్నరు గారి అడ్రెస్ చేసినటువంటి దానిపైన మాట్లాడారు. బడ్జెట్ దానిపైన మాట్లాడారు. రేపు అప్రాప్రియేషన్ బిల్లుపైన మాట్లాడతారు. వారికి అనేక అవకాశాలున్నాయి. ఆ సమయంలో వాళ్ళ ప్రస్తావన చేయకుండా, వేరే ఫార్మ్‌లో రాకుండా, ప్రతీరోజూ, అనుదినమూ, అసెంబ్లీ 9 గంటలకి ప్రారంభం కాగానే వెల్‌లోకి రావడం, గొడవ చేయడం ఇదేం డిసిప్లెయిన్ అధ్యక్షా. వాళ్ళని నియంత్రించాల్సినటువంటి, ఇక్కడ మిగిలిన సభ్యుల హక్కుల్ని కాపాడవలసిన బాధ్యత ఉంది అధ్యక్షా. వాళ్ళు అనుదినమూ, ప్రతీరోజూ ఈరకంగా ప్రవర్తన చేస్తే, మరి మీరు ఆలోచన చేయాలి. వారు ఇవాళ సభలో మాట్లాడుతుందేంటి అధ్యక్షా, వాళ్ళు స్పెషల్ స్టేటస్ అంటున్నారు.

**9.20 am**

(పోడియం వద్ద కొంత మంది, వెల్‌లో మరి కొంత మంది ప్రతిపక్ష సభ్యులు అప్పటికే ఉన్నారు – ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారురు)

అధ్యక్షా, నిన్న కేటగారికల్‌గా ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారు గవర్నర్ అడ్రస్‌కు రిప్లైలో చాలా స్పష్టంగా ఏ పరిస్థితులు ఉన్నాయో చెప్పారు. ముఖ్యమంత్రి గారు చెప్పిన తరువాత ఇంకా వారికి ఈ సభలో ఏమి కావాలి? ప్రభుత్వం సమాధానం చెప్పింది. ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు. What else they require? ఈరకంగా రోజూ వెల్‌లోకి వచ్చి ప్రభుత్వాన్ని సమాధానం చెప్పనీయకుండా, ప్రజలకు ఏ సమాచారం వెళ్లనీయకుండా ఒక దుష్టసాంప్రదాయానికి తెర తీసేటటువంటి చర్యలను మీరు నిరోధించాలి. దీనికి ఎక్కడో ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టకపోతే మిగిలిన సభ్యుల తాలూకు హక్కులను కాలరాస్తున్నారు. సభలో ఉన్న సభ్యుల హక్కులను కాపాడవలసిన బాధ్యత అందరికీ ఉంది. దయచేసి మీరు ఇటువంటివి నియంత్రించాలని చెప్పి మీద్వారా వేడుకుంటున్నాను. వాళ్లు కూడా ఈ అంశానికి సంబంధించి వేరే రూపంలో రావాలని కోరుతున్నాను. 344 కింద రండి. షార్ట్ డిస్కషన్‌లో రండి. లేదా రేపు అప్రాప్రియేషన్‌లో మాట్లాడండి. తప్పనిసరిగా ఈ ప్రభుత్వం సమాధానం చెబుతుంది. ఏ అంశం మీదైనా చర్చించ

డానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఏ విషయంలోనైనా ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం నిర్మాణాత్మకమైన సలహాలు గానీ, సూచనలు గానీ ఇస్తే, ఈ ప్రభుత్వం వాటిని తీసుకుని ఆచరించడానికి సిద్ధంగా ఉంది.

**MR.SPEAKER:** Ok... Right...

(ప్రతిపక్ష సభ్యులు "We want justice" అని నినాదాలు చేయసాగారు)

**శ్రీ కూన రవి కుమార్:** అధ్యక్షా, వాళ్లు ప్రతీ రోజూ ఎందుకు యాగీ చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. వైఎస్ఆర్పార్టీకి హైడ్రోఫోబియా అని వ్యాధి ఏమన్నా సోకిందేమో నాకు అర్థం కావడం లేదు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం గురించి తీసుకు వస్తే యాగీ చేస్తారు. పురుషోత్తంపట్నం ప్రాజెక్టు తీసుకు వస్తే యాగీ చేస్తారు. పట్టిసీమ గురించి మాట్లాడితే గోల చేస్తారు. జగన్మోహన్ రెడ్డి గారికి వాళ్ల పార్టీ సభ్యులకు హైడ్రోఫోబియా జబ్బుంటే, మరి ఈ శాసనసభలోనే డాక్టర్లున్నారు. వారిని అక్కడ చెక్ చేయిస్తే ఆ జబ్బుకు ఏమన్నా మందులిస్తే సభ సజావుగా సాగడానికి అవకాశం ఉంటుంది.

(ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు – We want justice అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

**MR.SPEAKER:** Vishnu Kumar Raju garu....

**శ్రీ పి.విష్ణు కుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం):** అధ్యక్షా, ఈ పద్ధతి ఏమీ బాగలేదు. ప్రతిపక్ష సభ్యులకు, ప్రతిపక్ష నాయకుడికి ఇది గౌరవం తీసుకు రాదు. మనం క్లియర్గా బిఎసిలో మాట్లాడుకోవడం జరిగింది. అయినప్పటికీ ఈ విధంగా గొడవ చేయడమనేది చాలా దురదృష్టకరం. ప్రత్యేక హోదా అనేది closed matter. వీళ్లు ఇదే కాకుండా ఇంకా సమైక్య ఆంధ్రప్రదేశ్ కావాలని కోరితే ఇంకా ఎంత హాస్యాస్పదంగా ఉంటుందో అదేవిధంగా ఇది ఉంది. కేవలం సభా సమయాన్ని వృధా చేయడం గురించి ఈ ప్రక్రియ చేస్తున్నారు. ఇంకొక్క విషయం చెప్పాలి. అధ్యక్షా, పురుషోత్తంపట్నం ప్రాజెక్టు తప్పనిసరిగా విశాఖపట్టణానికి 7 టిఎంసీల నీరు వచ్చే ప్రాజెక్టు ఇది. ఇది వరకు మనం ఒకసారి గుర్తు చేసుకుంటే మనకు విశాఖపట్టణంలో గానీ, ఆంధ్ర రాష్ట్రంలో గానీ విద్యుత్తుకు సంబంధించి ఏవిధమైన కొరత లేదు. కానీ విశాఖపట్టణానికి నీటి సమస్య ఉంది. ఇది వరకు స్టీల్ ప్లాంటు మూతపడే పరిస్థితి వచ్చింది. వాటర్ లేనందున విశాఖపట్టణం స్టీల్ ప్లాంటు మూసేస్తే కొన్ని వందల కోట్ల రూపాయలు నష్టం వచ్చేందుకు అవకాశం ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు దేవినేని ఉమామహేశ్వరరావు గారి చొరవ మేరకు అదనంగా నీటిని విడుదల చేయడమయింది. లేకపోతే మూసేసే పరిస్థితి వచ్చేది. అటువంటి పరిస్థితుల్లో పురుషత్తంపట్నం ఎత్తిపోతల పథకం చాలా ఉపయోగపడుతుంది. ప్రతిపక్ష పార్టీ అభివృద్ధికి దూరం అనడానికి ఇదొక నిదర్శనం. ఈ విధమైన పనులను మనమందరం తీవ్రంగా ఖండించవలసిన అవసరముంది.

(వైకాపా సభ్యులు పోడియం వద్ద ఉన్న కొంత మంది సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు నుద్దేశించి భజన పార్టీ అన్నారు. కొంత మంది సభ్యులు "ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు, వుయ్ వాంట్ జస్టిస్" అనే నినాదాలను కొన సాగించారు – అంతరాయం)

అధ్యక్షా, ఇంకో విషయం, ఏదైతే గౌరవ మంత్రి గారు యనమల రామకృష్ణుడు గారు చెప్పారో అటు వంటిదే ఒక రెడ్ లైన్ వేసి, రెడ్ జోన్ కింద మనం నియంత్రణ చేయకపోతే కష్టం. నేను తమరిని చూసి గానీ మాట్లా డలేను. ప్రతిపక్ష సభ్యులంతా పేపర్లు అడ్డుపెట్టి ఈ విధంగా దుర్మార్గంగా ప్రవర్తించడం కరెక్టు కాదు. తమరు దయ చేసి వాళ్లకు క్రమశిక్షణగా ఎలా ఉండాలో నేర్పండి. క్లాసులు కూడా మీరు తీసుకోవలసిన అవసరముంది. ఈ సభకు మీరు పెద్ద కాబట్టి దయచేసి మీరు దీనిని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** యనమల రామకృష్ణుడు గారు సజెస్ట్ చేసింది గానీ, విష్ణుకుమార్ రాజు గారు సూచించిన విషయాలన్నీ కూడా రూల్స్ కమిటీకి రిఫర్ చేయడం జరుగుతుంది.

**మిస్టర్ స్పీకర్:** అచ్చెన్నాయుడు గారూ...

**శ్రీ కె.అచ్చెన్నాయుడు(టెక్కలి):** ఇది ఇంపార్టెంట్, ఒక్క నిమిషం ఆగండీ (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి), అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు గానీ, ప్రతిపక్ష పార్టీ గానీ టోటల్ కన్‌ఫ్యూజన్‌లో ఉండి శాసనసభ సమయాన్ని వృధా చేస్తున్నారు. అధ్యక్షా, ఈరోజు పురుషోత్తంపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ క్వశ్చన్ ఒకటి ఉంది, పట్టిసీమ మీద ఒక క్వశ్చన్ ఉంది, గిరిజన సమస్యల మీద ఒక క్వశ్చన్ ఉంది. ఇంత ఇంపార్టెంట్ సబ్జెక్ట్స్ ఈరోజు శాసనసభలో ఉంటే కావాలని ఈ సభా సమయాన్ని వృధా చేయడం మంచి విధానం కాదు. ప్రభుత్వ పక్షాన ప్రతిపక్ష నాయకుడికి సభ్యులకు వినయపూర్వకంగా వేడుకుంటున్నాం. శాసనసభ జరిగితే చాలా సమస్యలు చర్చకొచ్చి పరిష్కారాలకు అవకాశం ఉంటుంది. నిన్ననే మనం ఏదైతే అనుకొన్నామో అగ్రిగోల్డ్ మీద ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. దానిపై కూడా ప్రకటన చేసి ఆ బాధితులు ఎదురు చూస్తున్న సమస్యకు పరిష్కారం చూపించాలని ఈరోజు ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇటువంటి ఇంపార్టెంట్ ఇష్యూస్ ఉండేటప్పుడు ఈవిధంగా సభా సమయం వృధా చేయడం భావ్యం కాదు.

(వైకాపా సభ్యులు వుయ్ వాంట్ జస్టిస్, వుయ్ వాంట్ స్పెషల్ స్టేటస్ అని నినాదాలు కొనసాగించారు)

అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను, దయచేసి సహకరించాలని కోరుతున్నాం. మీరు (ప్రతిపక్షంను ఉద్దేశించి) ఈరోజు ప్రత్యేక హోదా సబ్జెక్ట్ తీసుకున్నారు. ఈరోజుకు శాసనసభ ప్రారంభమై ఎనిమిది రోజులైంది. ఈ ఎనిమిది రోజుల్లో వీరికి గుర్తుకు రాలేదు. ఈరోజు రాష్ట్రంలో ప్రభుత్వానికి చెప్పడానికి ఏ సమస్యలు లేవు కాబట్టి, ముగిసిపోయిన సమస్యను తెచ్చి మళ్లీ శాసనసభలో సమయం వృధా చేయడం భావ్యం కాదు. మీద్వారా జగన్మోహన్ రెడ్డి గారిని కోరుతున్నాను, చాలా ముఖ్యమైన ప్రశ్నలున్నాయి. అగ్రిగోల్డ్ మీద ముఖ్యమంత్రిగారు గానీ, హోంమంత్రి గారు గానీ సభలో ప్రకటన చేసి వారికి న్యాయం చేయడానికి ప్రభుత్వం ముందుకొచ్చింది. దయవుంచి ఎన్ని సమస్యలైనా చర్చించడానికి మీరు సహకరించమని కోరుతున్నాను. ఒకవేళ సహకరించకపోతే, అధ్యక్షా మీరు చర్యలు తీసుకోవాలి. ఏదో కొంతమంది గురించి శాసనసభా సమయాన్ని వృధా చేయడం కరెక్టు కాదు. మేము తెల్లవారి నుంచి లేచి అన్నీ

ప్రిపేరై వచ్చి, ఈరోజు ఇక్కడ ఏమీ చెప్పకోలేని పరిస్థితి ఉండటం భావ్యం కాదు. కాబట్టి శాసనసభ అనేది ప్రతిపక్ష పార్టీ గురించి కాదు. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల గురించి ఈ సభను మనం పెట్టకున్నాం కాబట్టి చాలా మంది ప్రజలు ఈరోజు చాలా ఇంపార్ట్‌టెంట్ ఇష్యూస్ ఉన్నాయి, మాకు న్యాయం జరుగుతుందని చాలామంది ఎదురు చూస్తున్నారు. కాబట్టి వారికి సహకరించమని కోరుతున్నాం. సహకరించకపోతే సభ సజావుగా జరపడానికి మీరు చర్యలు తీసుకోవాల ని కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగిస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

**MR.SPEAKER:** The House is adjourned for 10 Minutes.

**(The House then adjourned at 9.27 AM for 10 Minutes)**

**ఉ.11.20**

(The House re-assembled at 11.26 a.m. with Hon'ble Speaker in the Chair)

**MR.SPEAKER:** All the other questions are postponed.

Notice for the Adjournment Motion has been disallowed.

(వారి వారి స్థానాలలో నిలబడి మా Adjournment Motion తిరస్కరించేముందు మాకు ఆన్సర్ చెప్పండి సార్ అని వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు)

All the papers included in the agenda are deemed to have been on the table of the House.

**PAPERS LAID ON THE TABLE OF THE HOUSE:**

1. A copy of the Audit Report and Annual Accounts of the Visakhapatnam Urban Development Authority, for the Year, 2014-15, as required under Section 108 (5) of the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Act, 2016.

(వారి వారి స్థానాలలో నిలబడి స్పెషల్ స్టేటస్‌పైన మాకు సమాధానం ఏమిటి సార్? స్పెషల్ స్టేటస్‌పైన మాకు ఏమి ఆన్సర్ ఉన్నది ఏమి చెప్పలేదు సార్, closed issue అని on record చెప్పమనండి సార్, మాకు స్పష్టమైన ఆన్సర్ ముఖ్యమంత్రిగారిని ఇవ్వమనండి అని వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి , on record చెప్పండి అని శ్రీమతి ఆర్.కె.రోజా మరియు ఇతర సభ్యులు అన్నారు)

ఇది ఇంతకుముందు ముఖ్యమంత్రిగారి ప్రకటనలో వచ్చింది. గవర్నర్‌గారి ప్రసంగంపైన రిప్లై ఇచ్చే సందర్భంలో వచ్చింది. స్టేట్ గవర్నమెంట్ పాలసీ వారు చెప్పారు. అందువల్ల దీనికి అవసరం లేదు.

(ఏమని చెప్పారో చెప్పండి సార్, అంటూ వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు అన్నారు)

ఏమిని చెప్పారో మీరు విన్నారు కదా. ఆ ఇష్యూపైన ప్రభుత్వం వాళ్ల యొక్క పాలసీని spell out చేశారు.

( ముఖ్యమంత్రిగారు దానిపైన ఏమి సమాధానం చెప్తారు? మాకు ఆన్సర్ రానిదే ఎలా సార్? మాకు స్పష్టమైన ఆన్సర్ ముఖ్యమంత్రిగారిని ఇవ్వమనండి, అని స్పెషల్ స్టేటస్ క్లోజ్ చేస్తున్నారా సార్? స్పెషల్ స్టేటస్ క్లోజ్ చేశామని చెప్పండి అని వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు అన్నారు)

No. గవర్నర్‌గారి ప్రసంగంపైన ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి రిప్లై ఇచ్చే సందర్భంలో....

(ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ పోడియం మరియు వెల్‌లోకి వచ్చి, సార్ ఇది చాలా అన్యాయం సార్, భవిష్యత్తు తరాలకు సమాధానం ఏమి చెబుతాం సార్ అని వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు అన్నారు)

About that issue, ప్రభుత్వ విధానం ఏమిటో ముఖ్యమంత్రిగారు స్పష్టం చేశారు.

(ఏమి చెప్పారు సార్ అని వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు అన్నారు)

ఏమి చెప్పారో మీరు విన్నారు. నన్నడిగితే నేను ఏమి చెబుతాను. That is already answered in the House. కొత్తగా మళ్లీ చెప్పేది ఏమిటి?

(సార్ సార్ అని అంటూ ప్రతిపక్షసభ్యులు అంతరాయం కలిగించసాగారు)

Minister for Legislative Affairs, Ramakrishnudu garu. anything that you want to say on this subject.

( అప్పటికే పోడియం మరియు వెల్ చుట్టుముట్టిన వైఎస్సార్‌సీపీ సభ్యులు రెండు సార్లు రిజల్యూషన్ చేశారు, ఇదే అసెంబ్లీలో రెండుసార్లు తీర్మానం చేశారు, ప్రత్యేక హోదా ఓటుకి నోటుకి తాకట్టు పెట్టారా సార్,రాష్ట్ర ప్రయోజనాల కోసం... అని అన్నారు)

చెబుతున్నారు కదా కూర్చోండి...

(తీర్మానం గురించి చెప్పండి మేము వెళ్లి కూర్చుంటాం సార్, రెండు సార్లు రిజల్యూషన్ చేశారు , రిజల్యూషన్‌కి ఎందుకు ఒప్పుకోవడం లేదు అని వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జి.శ్రీకాంత్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు అన్నారు)

మినిష్టరు గారు ఆన్సర్ చేస్తున్నారు కూర్చోండి.

(తీర్మానం గురించి చెబుతారా సార్, తీర్మానం గురించి చెప్పండి మేము వెళ్లి కూర్చుంటాం సార్, తీర్మానం సంగతి ఏమైంది సార్ అని వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జి.శ్రీకాంత్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు అన్నారు)

రామకృష్ణుడు గారు చెబుతారు కూర్చోండి. వినకపోతే ఎట్లా?

(మా యొక్క స్వార్థం కాదు- రాష్ట్ర ప్రయోజనాల కోసం అని వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు అన్నారు)

ఎవరికీ స్వార్థం లేదు. వారిని సమాధానం చెప్పనివ్వండి. మీరు కూర్చోండి. వారు మాట్లాడతామన్నారు. దయచేసి కూర్చోండి. వారు సమాధానం చెబుతామంటున్నారు కూర్చోండి.

(రాష్ట్ర ప్రయోజనం సార్, యువత ప్రయోజనం సార్ అని వైఎస్సార్ సీపీ సభ్యులు అన్నారు)

**శ్రీ యనమల రామకృష్ణుడుః** అధ్యక్షా.....

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్ః** వారు చెప్తారు కూర్చోండి. మీరు అడిగారు. వారు సమాధానం చెబుతామన్నారు కూర్చోండి. Please go back to your seats.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

Legislative Affairs Minister is now on his legs.

( అధ్యక్షా, మైకు ఇవ్వండి సార్, రాష్ట్ర ప్రయోజనాలు ఇంత తేలికగా తీసుకుంటే ఎట్లా సార్ అని వైఎస్సార్ సీపీ సభ్యులు అన్నారు)

ఎట్లాండి, దయచేసి కూర్చోండి. వారిని మాట్లాడనివ్వండి.

(రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించింది సార్ అని వైఎస్సార్ సీపీ సభ్యులు అన్నారు)

**శ్రీ యనమల రామకృష్ణుడుః** అధ్యక్షా, వాయిదా తీర్మానం disallow చేసిన తరువాత మళ్లీ దానిమీద చర్చ పెట్టాల్సినటువంటి అవసరం లేదు. అదేకాకుండా ఇది వాయిదా తీర్మానం కాదు. ఇది ఆల్‌రెడీ హౌస్‌లో ఆన్సర్ చేశాం. అందుచేత స్పెషల్ కేటగిరీ స్టేటస్‌మీద చర్చ ఉండవలసినటువంటి అవసరం కూడా లేదు.

(చాలా అన్యాయం సార్ ఇది, ఒక రాష్ట్ర ప్రయోజనం సార్.. యువత ప్రయోజనం సార్, De-limitation కావాలంటారు ప్రత్యేకహోదా వద్దంటారా అని వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు అంటూ అంతరాయం కలిగించసాగారు)

అందుచేత ఈ క్వశ్చన్ వేరే సందర్భాల్లో ముఖ్యమంత్రిగారు గవర్నర్ అడ్రస్‌కి రిప్లై ఇచ్చే సందర్భంలోనే దీనిమీద క్లారిఫై చెయ్యడం జరిగింది. ఒకసారి దానిని క్లారిఫై చేసిన తరువాత ఒకసారి ఆ ఇష్యూ క్లోజ్ అయిన తరువాత మళ్లీ నోటీసులో allow చేసేటటువంటి పద్ధతి కూడా లేదు. అందుచేత ఈ సెషన్‌లో, ఈ స్పెషల్ కేటగిరీ స్టేటస్‌పై చర్చ అవసరం లేదు.

(ఓటుకి నోటుకి తాకట్టు పెట్టారా సార్ అని ప్రతిపక్షసభ్యులు అంతరాయం కలిగించసాగారు)

**11.30am**

(వెల్ మరియు పోడియంలోనున్న వైసిపి సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

( వెల్‌లోనున్న వైసిపి సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా (మైకులేకుండా) అసెంబ్లీ అన్న తరువాత క్లారిఫికేషన్ ఇవ్వాలి సార్ అని అన్నారు)

(ఆ సందర్భంలో విష్ణుకుమార్ రాజుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

**శ్రీ పి. విష్ణుకుమార్ రాజు :** అధ్యక్షా, ప్రతిపక్షానికి ఏదీ పాయింట్ లేని మూలాన రోజు వచ్చి ఏదో కొత్త విధానం చూపిస్తున్నారు.

(వెల్ మరియు పోడియంలోనున్న వైసిపి సభ్యులు శ్రీ చెవిరెడ్డి బాస్కర్ రెడ్డి మైకు ఇస్తే పాయింట్ చెప్తాం అని అన్నారు)

వాళ్లు కావాలనుకుంటే, సభ ప్రారంభమయిన రోజే 6వ తారీఖునే ప్రత్యేక హోదా గురించి మాట్లాడాలి. అది మానివేసి, ఇప్పుడు ఏదీ పాయింట్ లేని మూలాన వాళ్లు మాట్లాడటం తరువాత ప్రభుత్వం స్టాండ్ ఏమిటని మాట్లాడుతున్నారు.

(వెల్ మరియు పోడియంలోనున్న వైసిపి సభ్యులు శ్రీ చెవిరెడ్డి బాస్కర్ రెడ్డి మైకు ఇవ్వండీ సార్ పాయింట్ చెప్తాం అని అన్నారు)

మైకు ఇస్తారు ... ఒకసారి నన్ను చెప్పనివ్వండీ బాబు... భారతీయ జనతా పార్టీ...

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు ఎందుకయ్యా వినలేక చస్తూ ఉంటే భారతీయ జనతా పార్టీ అని అంటారని అన్నారు)

మీ ద్వారా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గారిని కోరుతున్నాం. వినండీ బాబు... భారతీయ జనతా పార్టీ స్టాండ్ కూడా చెబుతున్నాం. కేంద్ర ప్రభుత్వం తరపున చెబుతున్నాం. ఈరాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వడం జరిగింది.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు మరియు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి సార్ మా అపోజిషన్ లీడర్‌కు మైకు ఇవ్వండి సార్ అని అన్నారు)

ప్రత్యేక హోదా కంటే ప్రత్యేక ప్యాకేజ్‌లో అన్ని విధాలా కూడా ఈ రాష్ట్రాన్ని ఆదుకోవడానికి అత్యున్నతమైన ప్యాకేజీ ఇవ్వడం జరిగింది. కాబట్టి ఇంక ప్రత్యేక హోదా ప్రసక్తి మన రాష్ట్రం ఆలోచించవలసిన అవసరం లేదు. అది వీళ్లకు తెలుసు.. వీళ్ల మనస్సుల్లో ప్రతీ ఒక్కళ్లకు తెలుసు.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ పార్టీ సభ్యులు "ప్యాకేజ్ మీ కోసం, స్పెషల్ స్టేటస్" ప్రజలకోసం ..అంటూ నినాదాలు చేస్తూ సభను హోరెత్తించారు)

కానీ, ఏదో ఒకటి మాట్లాడాలి. ఏదో ఒక విధంగా సభను స్థంభింపచేయాలనే ఉద్దేశంతోటి, ఒక కుతంత్రం తోటి, ఏ పాయింట్ లేకుండా డెవలప్‌మెంట్ అనేది ఆపడం గురించి..

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ పార్టీ సభ్యులు "ప్యాకేజ్ బాబు కోసం, స్పెషల్ స్టేటస్" ప్రజలకోసం ..అంటూ నినాదాలు చేస్తూ సభను హోరెత్తించారు)

ఇటువంటి ప్రక్రియకు ఒడిగడుతున్నారు తప్ప అంతకంటే ఏమి కాదు. మీద్వారా ప్రతిపక్ష నేతను కోరుతున్నాను. సభను సజావుగా సాగించవలసిన అవసరం ఉంది. హుందాగా ప్రవర్తించవలసిన అవసరం ఉంది. అంతేగానీ, ఇట్లా చేయడం ఏమాత్రం సమంజసం కాదు. దయచేసి మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డిగారిని నేను అడుగుతున్నాను.

కానీ, ప్రాబ్లం ఏమిటంటే, ఆయన ఎప్పుడూ ఇయర్ ఫోన్స్ పెట్టుకోరు. ఆయనకు వినపడుతోందో లేదో తెలియడం లేదు. దయచేసి ఇయర్ ఫోన్స్ పెట్టుకోవలసిందిగా జగన్మోహన్‌రెడ్డిగారిని కోరుతున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు మా నాయకుడికి మైకు ఇవ్వండి సార్ అని అన్నారు)

దయచేసి వారు మాట్లాడతారంట.. దయచేసి వారికిఅవకాశం ఉంటే ఒకసారి మైకు ఇస్తే బాగుంటుందేమో అని మీకు తెలియజేసుకుంటున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు స్పెషల్ స్టేటస్ గురించి ఏమి చేశారు సార్ అని అన్నారు)

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్.. నో... That issue is closed. కాలవ శ్రీనివాసులు గారు..

(ఇది చాలా అన్యాయం సార్, ఇది సంప్రదాయం కాదు సార్ అని వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

**శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం) ః** అధ్యక్షా, శాసన వ్యవహారాల కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను గౌరవించరూ, ఆచరించరూ. ఈరోజు ఉదయం నుంచి 11.34నిమిషాలు అయింది. అంటే రెండున్నర గంటల సభా సమయాన్ని వృథా చేయడమే కాకుండా మళ్లీ సభలోకి వచ్చి ఈరోజు ఇట్లా గొడవ చేయడం అనేది సరైన విధానం కాదు. ప్రతీరోజు సభలో చర్చ కంటే రచ్చే కోరుకుంటున్నది ప్రతిపక్షం. ఇది మంచి సంప్రదాయం కాదు. దయచేసి సభా సంప్రదాయాలను గౌరవించండీ. సభా సమయం వృథా కాకుండా కాపాడండీ.

( వెల్ మరియు పోడియం లోనున్న శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి మరి కొంతమంది సభ్యులు
ఛైర్‌ను అవమానిస్తున్నారు సార్ అని అన్నారు)

దయచేసి సభాపతి గారు సభా నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా మీరు సహకరించమని మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను. ఇట్లా ప్రతీరోజు మనం సభా సమయాన్ని వృథా చేస్తే మనల్ని ఎన్నుకున్న ప్రజలు ఏవిధంగా ఉంటారు. మీరు రోజు ఇలా వెల్‌లోకి వస్తే మునిగిపోయేది మీరే.. దయచేసి అర్థం చేసుకోండి. వెల్ అనేది మిమ్మల్ని ముంచే వెల్ అది. దయచేసి అర్థం చేసుకోండి. ప్రతీ నిమిషము చాలా విలువైనది. ప్రతీ నిమిషము ప్రజాధనం ఇన్వాల్వ్ ఉన్నది. దయచేసి మీరు ప్రజా సమస్యలను చర్చించడానికి.

**మిస్టర్ స్పీకర్ః** మీ సభ్యులను కూర్చోమనండీ. నో.. ప్లీజ్..

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి "మా కోసం కాదు సార్ రాష్ట్ర భవిష్యత్తు కోసం" అని అన్నారు)

**శ్రీ కాలవ శ్రీనివాసులు ః** అధ్యక్షా, ఈ రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించడానికి ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సలహాలు ఇచ్చే ఆలోచన చేయమని మీ ద్వారా ప్రతిపక్ష సభ్యుల్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి "మా కోసం కాదు సార్ రాష్ట్ర భవిష్యత్తు కోసం, యువత కోసం సార్" అని అన్నారు)

**మిస్టర్ స్పీకర్ః** ఒక వాయిదా తీర్మానం అనే అంశానికి ఎంత పరిధి ఉంటుందో, ఎంత అవకాశం ఉంటుందో మీకు తెలుసు గమనించి కూడా ఈవిధంగా అడ్డంకులు సృష్టించడం మంచిది కాదు. ప్లీజ్ దయచేసి కూర్చోండీ. మిగతా అంశాలను తీసుకుందాం. నో... దయచేసి కూర్చోండీ. ఈ అంశం మీద ప్రభుత్వం నిర్ణయం వాళ్ల యొక్క నిర్ణయం ఏమిటో చెప్పిన తరువాత అదే పట్టుబట్టడం కరెక్టు కాదు. When the Adjournment Motion is rejected, there is no use of talking about it again. Please దయచేసి కూర్చోండీ. నో... ప్లీజ్

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి వాయిదా తీర్మానాన్ని ఎందుకు డిజ్ అలౌవ్ చేశారు సార్ అని అన్నారు)

( ఆసందర్భంలో అచ్చెన్నాయుడుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

**శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు :** అధ్యక్షా, అసలు వాయిదా తీర్మానం ఏ రూల్ మీద ఇచ్చారో ఒకసారి మీరు కూడా చెప్పాలి. మనం ఒక నిర్ణయం తీసుకున్నాం. ప్రతీరోజు కూడా క్వశ్చన్ అవర్ అనేది జరిపించుకోవాలి. క్వశ్చన్ అవర్ తరువాత ఏదైనా ఉంటే మాట్లాడుకోవాలని ఒక నిర్ణయం తీసుకున్నాం. ఆ నిర్ణయం కూడా కాదని ప్రతీరోజు వాయిదా తీర్మానం ఇచ్చి సభా సమయాన్ని ఈ విధంగా వృథా చేయడం భావ్యం కాదు. ఇప్పటికైనా సరే ప్రతిపక్ష నాయకుడి ద్వారా సభ్యులకు హృదయపూర్వకంగా రాష్ట్ర ప్రజల పక్షాన వినయ పూర్వకంగా కోరుతున్నాం. సభ జరిపించండి. చాలా ముఖ్యమైన విషయాలున్నాయి. నిన్ననే మనం అగ్రిగోల్డ్ గురించి చర్చించుకున్నాం. దానిమీద ముఖ్యమంత్రిగారు ఈరోజు స్టేట్‌మెంట్ ఇచ్చి వారికి న్యాయం చేయాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. అటువంటి ముఖ్యమైన విషయాలు ఈ సభలో చర్చించి ప్రజలకు న్యాయం చేయవలసినటువంటి శాసనసభలో ప్రతీరోజు ఇలా చేయడం భావ్యం కాదు.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "ప్రత్యేక ప్యాకేజ్ మీకోసం", "హోదా ప్రజల కోసం" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయాన్ని కలుగచేశారు)

మేము ఇంత శ్రమపడి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇక్కడ ఉంటే దీనివలన ఫలితం రావడంలేదు. దయఉంచి మీరైన సరే యాక్షన్ తీసుకోవాలి. ఈ సభ సజావుగా జరగడానికి మీరు ఒక నిర్ణయం తీసుకోకపోతే శాసనసభ మీద గౌరవం పోతుంది. ఇటువంటి ప్రతిపక్షం ఎప్పుడు చూడలేదు. ఒకవేళ ఎమోషనల్‌గా ఏదైనా చేస్తే మీరో లేకపోతే సీనియర్ సభ్యులు చెబితే వినేవాళ్లు. కానీ వితండవాదం. ఈరోజు జరిగిపోయినటువంటి విషయాన్ని ఈశాసనసభలో ఐదుసార్లు చర్చించినటువంటి విషయాన్ని, మళ్లీ ఎనిమిది రోజుల తరువాత... నేను ఉదయమే చెప్పాను.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "ప్రత్యేక ప్యాకేజ్ మీకోసం", "హోదా ప్రజల కోసం" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయాన్ని కలుగచేశారు)

వీళ్లకు ప్రత్యేక హోదా మీద చిత్తశుద్ధి ఉండి ఉంటే ఎనిమిది రోజుల వరకు దాని ఊసే ఎత్తలేదు. ఈరోజు రాష్ట్రంలో ఏ సమస్య లేవు కాబట్టి ప్రభుత్వం అన్ని సమస్యల మీద స్పందిస్తుంది కాబట్టి మళ్లీ మురిగిపోయినటువంటి సమస్యలు తీసుకువచ్చి ఈరకంగా సభను సజావుగా జరగకుండా చేయడం భావ్యం కాదు.

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. ప్లీజ్... it is not good. ప్లీజ్... it is not fair.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

**శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు :** అధ్యక్షా, దయఉంచి ఇప్పటికైన సరే ఇంపార్టెంట్ ఇష్యూ అగ్రిగోల్డ్‌ది ఉంది. ముఖ్యమంత్రిగారు వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తారు. దాని మీద మీరు కూడా సలహాలు ఇచ్చి వారికి న్యాయం చేయడానికి మనందరం ప్రయత్నం చేయాలి. ఒకవేళ లేకపోతే మీరైనా సరే సభ సజావుగా జరగడానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పి కోరుతున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సభ్యులు ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని నినాదాలు చేస్తు సభకు అంతరాయాన్ని కలుగచేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

**శ్రీ బోండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్) :** అధ్యక్ష, ఇది చాలా అన్యాయం. మనం ఒక నియమాలు పెట్టుకున్నాం. బిఏసి సమావేశాల్లో ఒక నిర్ణయం తీసుకున్నాం. బిఏసి సమావేశంలో ఒప్పుకొని వచ్చి ఇక్కడ సబ్జెక్టు లేని ప్రతిపక్షం ఈరోజు ప్రతీదాన్ని కూడా ప్రతీరోజు సభా సమయాన్ని వృథా చేయడం అనేది మంచి పద్ధతి కాదు. నిన్న సీనియర్ శాసనసభ వ్యవహారాలశాఖా మంత్రి వర్యులు గౌరవ యనమల రామకృష్ణుడు గారు ఒక ప్రపోజల్ పెట్టారు. దాని మీద మీరు నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

(వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు ఎవరికోసం ప్యాకేజ్, బాబు కోసం .. అంటూ నినాదాలు చేయసాగారు)

అట్లాగే గత కొన్ని రోజులుగా విజయవాడ కేంద్రంగా అగ్రిగోల్డ్ హెడ్ ఆఫీసుగా ఉన్నటువంటి కేంద్రంలో అగ్రిగోల్డ్ బాధితులు కొన్ని లక్షల మంది ఆందోళన చేస్తున్నారు. ఇవాళ కనీసం వాళ్ల మీద వీళ్లకు కనీసం కనికరం లేదు. వీళ్ల నాన్న హయాంలో అగ్రిగోల్డ్ బాధితులు, వీళ్ల కాంగ్రెస్ పార్టీ హయాంలో అగ్రిగోల్డ్ బాధితులు అగ్రిగోల్డ్ సంస్థలను వీళ్లు పెంచిపోషించి యాజమాన్యానికి ఇవాళ... బాధితులకు వేల కోట్ల రూపాయలు బకాయిలు పడిన సందర్భంలో ప్రభుత్వం ముందుకు వచ్చి స్టేట్‌మెంట్ ఇస్తు ఉంటే, ప్రభుత్వం బాధితుల పట్ల బాధ్యత తీసుకుంది. ఇవాళ వీళ్లు చేసిన పాపానికి ప్రభుత్వం బాధ్యత తీసుకొని బాధితులకు అండగా ఉండాలని ఇవాళ ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చే సమయంలో .. ఏంటి అధ్యక్షా ఇది..

**ఉ.11.40**

వీళ్లకు అగ్రిగోల్డ్ బాధితుల పట్ల ఏమాత్రమైనా చిత్తశుద్ధి ఉందా అధ్యక్షా ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధపడి ముందుకొస్తున్న తరుణంలో రోజూ ఏదో కారణాలతో స్పీకర్ పోడియమ్ చుట్టుముట్టడం వలన విలువైన క్వశ్చన్స్ రావటం లేదు. సభా సమయంలో ప్రశ్నలు రానివ్వరు. సభలో డిస్కషన్ జరగనివ్వరు. మీరు disallow చేసిన సబ్జెక్ట్ మీద మొండిపట్టు పట్టి వీళ్లు చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు. సభలోని మిగతా సభ్యులకు న్యాయం చేయవలసిన బాధ్యత మీ మీద ఉంది. సభా సమయాన్ని వృథా చేస్తూ ప్రతిరోజూ ఇలాగే ప్రవర్తిస్తున్న వీళ్ల మీద కఠినచర్యలు తీసుకోండి. క్వశ్చనవర్‌లోనూ, జీరో అవర్‌లోనూ అనేక ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అవకాశాలుంటాయి కాబట్టి ప్రభుత్వం అందుకు సిద్దంగా ఉంటే వీళ్లెందుకు చేస్తున్నారు అధ్యక్షా? వెనకాల నుంచి జగన్మోహన్ రెడ్డి గారు వాళ్లను ముందుకెళ్లమని ఎన్‌కరేజ్ చేయడం మంచి పద్ధతి కాదు అధ్యక్షా. అగ్రిగోల్డ్ బాధితుల పట్ల వైఎస్సార్సీపీ వాళ్లకు ఏ మాత్రం చిత్తశుద్ధి వుంటే వాళ్ల వాళ్ల సీట్లకు వెళ్లి కూర్చోమని చెప్పండి. వెంటనే అగ్రిగోల్డ్ యాజమాన్యానికి అండగా నిలబడొద్దని ప్రతిపక్షవైఎస్సార్సీపీకి చెప్పమనండి. అలాగే జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం. ఇప్పటికైనాసరే మీరు అగ్రిగోల్డ్ యాజమాన్యానికి అండగా నిలబడొద్దు. బాధితుల పక్షాన నిలబడండి. ప్రభుత్వం బాధితులకు న్యాయం చేసే తరుణంలో తమ సభ్యులను ముదుకెళ్లమని ఎన్‌కరేజ్ చేస్తున్న సందర్భం మంచిది కాదు. బాధితుల పట్ల వాళ్లకు చిత్తశుద్ధి వుంటే తమ సీట్లకు వెళ్లమని చెప్పమనండి. ఇప్పటికైనా సరే అగ్రిగోల్డ్ యాజమాన్యానికి అండగా నిలబడొద్దని ప్రధాన ప్రతిపక్షం వాళ్లను చెప్పమనండి సార్... నేను కూడా జగన్మోహన్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు అగ్రిగోల్డ్ యాజమాన్యానికి అండగా నిలబడొద్దు. బాధితుల పక్షాన నిలవండి. ప్రభుత్వం బాధితులకు న్యాయం చేసే సమయంలో ఇలా గొడవ పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. వీళ్ల బాబు వల్ల ఇవ్వాళ లక్షలాదిమంది అగ్రిగోల్డ్ బాధితులు ఉద్యమాలు చేసే పరిస్థితికొచ్చారు. ఇప్పటికైనా సరే బాధితులకు న్యాయం చేయమని కోరుతున్నాను. వీళ్ల మీద తగిన చర్యలు తీసుకోవాలని సభా వేదిక మీద కోరుతున్నాను. మా అందరి హక్కుల్ని కాపాడడానికి మీరు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

( వెల్ ముందున వైసీపీ సభ్యులు ఎవరి కోసం ప్యాకేజీ...... బాబు కోసం ప్యాకేజీ.....ఎవరి కోసం ప్యాకేజీ బాబు కోసం ప్యాకేజీ.., ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు....... ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ గట్టిగా నినాదాలు చేశారు.)

**MR.SPEAKER:** Now let us take up the presentation of Committee Reports.

**SRI B.RAJENDRANATH, CHAIRMAN, PUBLIC ACCOUNTS COMMITTEE:** Sir, I beg to present the following Reports of the Committee on Public Accounts (2016-2017):

1. Report (Fifth) on Report of the Comptroller and Auditor General of India (G&SSA) of Government of Andhra Pradesh for the year 2013-14 pertaining to Women, Children, Disabled and Senior Citizens Department.

2. Report (Sixth) on Report of the Comptroller and Auditor General of India (G&SSA) of Government of Andhra Pradesh for the year 2013-14 pertaining to Health, Medical and Family Welfare Department.

**MR.SPEAKER:** Reports presented to the House.

Now, let us take up the Demands for Grants.

1) **SMT.PEETHALA SUJATHA (MINISTER FOR WOMEN EMPOWERMENT, CHILD WELFARE AND DISABLED AND SENIOR CITIZENS WELFARE, MINES AND GEOLOGY):** On behalf of Minister for Rural Development, Housing And Sanitation: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1456,55,18,000/- under Demand No.XVIII (18) – Housing."

2) **SRI RAVELA KISHORE BABU(MINISTER FOR SOCIAL WELFARE & EMPOWERMENT, TRIBAL WELFARE AND EMPOWERMENT):** Sir, I beg to move:

(i) "That the Government be granted a sum not exceeding Rs.3692,43,56,000/- under Demand No.XXI (21) – Social Welfare."

(ii) "That the Government be granted a sum not exceeding Rs.1815,32,87,000/- under Demand No.XXII (22) – Tribal Welfare."

3) **SRI KOLLU RAVINDRA (MINISTER FOR BACKWARD CLASSES WELFARE & EMPOWERMENT, HANDLOOMS AND EXCISE):** Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.5013,50,36,000/- under Demand No.XXIII (23) – Backward Classes Welfare."

4) **SRI RAVELA KISHORE BABU (MINISTER FOR SOCIAL WELFARE & EMPOWERMENT, TRIBAL WELFARE AND EMPOWERMENT)** On behalf of the Minister For Information And Public Relations, Information Technology & Communications, Non Resident Indian Empowerment & Relations, Telugu Language And Culture And Minority Welfare & Empowerment) Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.840,25,54,000/- under Demand No.XXIV (24) – Minority Welfare."

5) **SMT.PEETHALA SUJATHA, (MINISTER FOR WOMEN EMPOWERMENT, CHILD WELFARE AND DISABLED AND SENIOR CITIZENS WELFARE, MINES AND GEOLOGY) :** Sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.1773,05,10,000/-under Demand No.XXV (25) – Women, Child and Disabled Welfare."

MR.SPEAKER: Demands are moved. Cut Motions from 32-72 are deemed to have been moved.

**జీరో అవర్**

(వెల్‌లో వున్న వైసీపీ సభ్యులచే ప్రత్యేక హోదా...... ఆంధ్రుల కోసం అంటూ నినాదాలు కొనసాగుతూనే వున్నాయి.)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.....

**శ్రీ కె.శంకర్ యాదవ్(తంబళ్లపల్లి) :** ధన్యవాదాలు అధ్యక్షా. చిత్తూరు జిల్లాలో తంబళ్లపల్లి నియోజకవర్గం చాలా వెనకబడిన ప్రాంతం. బాగా కరువు ప్రాంతం. బోర్లు సుమారు రెండు వేల అడుగులకు వేస్తేనే కాని నీళ్లు పడవు. మనషులకు పశువులకు మంచినీటి సమస్య చాలా వుంది. కనీసం మాకు ఒక చిన్న ఫారెస్ట్ అయినా వుంటే బాగుండేది అనుకుంటున్న తరుణంలో గౌ.ముఖ్యమంత్రి గారు మా నియోజకవర్గంలో అనేకసార్లు పర్యటించారు. మాకు హంద్రీనీవా కాలువ చాలా ముఖ్యమైనది. పనులన్నీ పూర్తయ్యాయి. అనంతపురం వరకు ఆ నీళ్లు కాలువ ద్వారా ఇచ్చారు. చిత్తూరు జిల్లాలోని చిత్తూరు, తంబళ్లపల్లి పుంగనూరు, మదనపల్లి,పలమనేరు, కుప్పం వరకు కూడా ఈ సంవత్సరానికి నీళ్లిస్తామని గౌ.ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ సందర్భంగా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే తంబళ్లపల్లిలోని అన్ని చెరువులకు ఆ నీటిని అనుసంధానం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే మాది చాలా కరువు ప్రాంతం. కాబట్టి తప్పకుండా నీరిచ్చి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు అనుసంధానం చేయాలని తద్వారా తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది లేకుండా చేయాలని మరోసారి మీ ద్వారా గౌ.ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి విన్నవిస్తున్నాను.

**శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు:** అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. తగు చర్య తీసుకుంటాము.

(వెల్‌లో వున్న వైసీపీ సభ్యులచే ప్రత్యేకప్యాకేజీ బాబు కోసం అంటు నినాదాలు కొనసాగిస్తూనే ఉన్నారు.)

**శ్రీమతి బి.యామినీబాల (శింగనమల) :** అధ్యక్షా, నూతన అసెంబ్లీ భవనంలో ఈ రోజు తొలిసారి మాట్లాడే అవకాశమిచ్చినందుకు తమరికి ప్రత్యేక ధన్యవాదాలు. 175 మంది సభ్యులున్న మన శాసన సభలో 175

నియోజకవర్గాల సమస్యలు చర్చించాలని, ముఖ్యంగా మహిళా శాసనసభ్యులపై మీడియా ద్వారా, నెట్ ద్వారా చాలా అసభ్యమైన కథనాలు ప్రచురిస్తూ, ప్రత్యేకంగా స్పీకర్ గారిపైన మహిళా సభ్యులపైన రావడం జరుగుతున్నది.

ఉ.11.50

నియోజకవర్గ సమస్యలను చర్చించడానికి కావలసిన సమయమివ్వాలని కోరుతున్నాను. ప్రతిపక్ష సభ్యులు సభలో మా నియోజకవర్గ ప్రజల సమస్యలను చర్చించకుండా అడ్డుకోవడం ఏమాత్రం సమంజసంగా లేదు. దయచేసి తమరు కఠినంగా చర్యలు తీసుకోవాలని, మాకు కూడా సభలో మాట్లాడే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ప్రజల సమస్యల పట్ల నిబద్ధత లేని ప్రతిపక్షసభ్యులకు అంతసేపు సమయం కేటాయించడం ఎంతవరకు సమంజసం? రాయలసీమ జిల్లాలలో కరవు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న, తీసుకొంటున్న చర్యలను, ప్రజలు నీటికోసం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించడానికి మాకు కూడా అవకాశమివ్వండి. వారి అరుపులు, కేకలకే కాక సభ్యులందరికీ సమానావకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను. మా నియోజకవర్గ సమస్యలను ఈ సభలో ప్రస్తావించడానికి మాకు అనుకూల వాతావరణం కల్పించాలని కోరుతున్నాను. కానీ ప్రతిపక్ష సభ్యులు తీవ్ర గందరగోళం సృష్టిస్తుండడం వలన మేం శాసనసభకు రావడం, కూర్చోవడం, వెళ్లడం జరుగుతోంది.

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

**డా.(శ్రీమతి)బి.యామినీబాల:** అధ్యక్షా, మా నియోజకవర్గ సమస్యలను సభలో లేవనెత్తడానికి దయచేసి సమయాన్ని కేటాయించవలసిందిగా కోరుతున్నాను. సభకు అంతరాయం కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ధన్యవాదాలు.

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

("ప్యాకేజి ఎవరికోసం, చంద్రబాబు కోసం" అంటూ ప్రతిపక్ష సభ్యులు పోడియంవద్ద నిలబడి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

**శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థికశాఖామంత్రి):** అధ్యక్షా, మీద్వారా ప్రతిపక్షనాయకులను మరోసారి కోరుతున్నాను. వారు కోరుతున్నదంతా ఒక ముగిసిన అధ్యాయం. మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజి

గురించి కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నది. ప్రత్యేక హోదాకు బదులు ప్రత్యేక సహాయం చేస్తామన్నారు. ప్రత్యేక హోదాతో వచ్చే అన్ని ప్రయోజనాలను ప్రత్యేక సహాయం కింద ఇస్తామని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చెప్పినపుడు రాష్ట్రం అంగీకరించడం జరిగినది. స్పెషల్ అసిస్టెన్స్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని ప్రయోజనాలను కల్పిస్తున్నది. ఇప్పటికే కొన్ని వేల కోట్ల రూపాయలిచ్చారు. ఇంకా మిగిలినవి కూడా ఇస్తామన్నారు. దానిని కూడా కేబినెట్‌లో కూడా ఆమోదించారు కాబట్టి ఇక్కడ మరలా మరలా చర్చించుకోవాల్సిన అవసరం లేదు. అదేవిధంగా మనం మన ప్రొసీజర్ ప్రకారం బీఏసీలో నిర్ణయించిన ప్రకారం ప్రశ్నోత్తరాల సమయం పూర్తయిన తరవాత ఏదైనా ప్రత్యేక అంశముంటే కోరవచ్చు. కానీ ప్రతి రోజూ ఏదో ఒక ఇష్యూను చేపట్టి సభా వ్యవహారాలను అడ్డుకోవడం వారికి, వారి నాయకులకు నిరంతర ప్రవర్తన అయింది. ఇపుడు కూడా ముఖ్యమంత్రిగారు సభలో ఒక ప్రకటన చేయాల్సి ఉంది. అగ్రి-గోల్డ్ డిపాజిట్‌దారులు చాలా ఆందోళనలు చేస్తున్నారు. వారిని కూడా పిలిచి మాట్లాడి వారి కోర్కెలను తీర్చాలనే ఉద్దేశంతో నిన్న జరిగిన మంత్రిమండలి సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించుకున్నది. శాసనసభ సమావేశంలో ఉన్నప్పుడు ప్రభుత్వం మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శాసనసభకు తెలియజేయాలి కాబట్టి ముఖ్యమంత్రిగారు అతి ప్రధానమైన అగ్రి-గోల్డ్ డిపాజిట్‌దారుల ఆందోళన విషయాన్ని పరిష్కరించాలనే ఉద్దేశంతో మంత్రిమండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నది. దానిపైన ముఖ్యమంత్రి గారు సభలో ప్రకటన చేస్తారు. ముఖ్యమంత్రిగారి ప్రకటన సమయంలో సభ్యులందరూ కూర్చోవాలి. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ సభ్యులు పూర్తిగా సహకరించాలి. ముఖ్యమంత్రిగారి ప్రకటన తరవాత అవసరమైతే ప్రభుత్వం నుంచి వివరణలు కూడా కోరవచ్చు. దయచేసి సభ నిర్వహణకు సహకరించాలని మీద్వారా ప్రతిపక్షాన్ని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:** గణబాబు గారూ.

**శ్రీ పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు) (విశాఖపట్నం పశ్చిమం):** అధ్యక్షా, రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా పింఛన్లు అందుతున్నాయి. ముఖ్యంగా వికలాంగులకు మంజూరు చేసే సర్టిఫికెట్లలో 40శాతం వైకల్యం ఉంటే వారికి రూ.1000/-, 80శాతం వైకల్యం ఉన్నవారికి రూ.1500/- పింఛను ఇస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.

**శ్రీ పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు):** అధ్యక్షా, అదేవిధంగా దృష్టిలోపం ఉన్నవారికి అనగా ఒక కన్ను లేనివారికి 35శాతం అంగవైకల్యం మాత్రమే ఉన్నట్లు సర్టిఫికెట్లు ఇస్తున్నందున వారికి వికలాంగులకు ఇచ్చే పింఛను

మొత్తం మంజూరు కావడంలేదు. కావున ఒక కన్ను లేనివారికి కూడా 40 శాతం వైకల్యం ఉన్నట్లు సర్టిఫికెట్లు ఇస్తే వారు కుడా పింఛను పొందేందుకు అర్హులవుతారు. కాబట్టి ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా మీద్వారా వైద్య ఆరోగ్య శాఖమంత్రిగారిని కోరుతున్నాను.

**డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు):** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

**శ్రీ పి.విష్ణుకుమార్ రాజు:** అధ్యక్షా, తిరుమలలో ఏవిధమైన కుంభకోణం జరిగిందో మనం నిన్న టీవీలలో చూశాం. తెలిసి తెలియక చేసిన పాపాలకు పరిహారం చెల్లించుకోవడానికి మనం దేవుని వద్దకు వెళతాం. కానీ తిరుమలలో దేవుని సమక్షంలోనే కొంతమంది పాపాత్ములు చాలా దారుణంగా దేవుడినే దోచుకుంటున్నారు. దీనిమీద సమగ్రమైన దర్యాప్తు జరిపినచో ఇంకా చాలా విషయాలు బయటికి వస్తాయి కాబట్టి పూర్తి స్థాయి విచారణ జరపాలని సంబంధిత మంత్రిగారిని, గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మాకున్న సమాచారం మేరకు వస్త్రం టికెట్ రూ.50వేలు ఉంటే రూ.10 లక్షలకు బ్లాక్‌లో అమ్ముతున్నారు. దీనిని కూడా చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరముంది. అలాగే ఎల్-1 దర్శనం టిక్కెట్లను రూ.10వేలకు అమ్ముతున్నారని కూడా నాకు తెలుస్తున్నది. దయచేసి దేవుని పవిత్రతను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి సమస్య లోతుల్లోకి వెళ్లి విచారిస్తే ఇంకా ఎన్నో విషయాలు బయటికి వచ్చేందుకు అవకాశముంది.

**శ్రీ కె.అచ్చెన్నాయుడు:** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

**శ్రీమతి మీసాల గీత (విజయనగరం):** అధ్యక్షా, ధన్యవాదాలు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ్యులు జీరో అవర్‌లోగానీ, ప్రశ్నోత్తరాలలో గానీ ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తే వాటికి పరిష్కారం దొరుకుతుందని సభ్యులు భావిస్తారు. కానీ రాష్ట్రప్రజల సమస్యల పట్ల శ్రద్ధ చూపుతూ సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్న గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నింటికంటె ముందుగా పరిష్కరిస్తున్నారు. కాబట్టి మా నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సభలో ప్రస్తావిస్తే పరిష్కారం దొరుకుతుందనే ఉద్దేశంతో ఈ సభలో సమస్యలను ప్రస్తావిస్తుంటాం. కాబట్టి సభలో పేచీపెడితే సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటాయనే ఉద్దేశంతో ప్రతిపక్షసభ్యులు ఈ సభలో ప్రయత్నిస్తున్నారు. ఏది ఏమైనా జీవులన్నింటికి ప్రాణాధారమైన జలానికి సంబంధించి నిన్న ముఖ్యమంత్రిగారు సభలో ప్రకటన చేస్తున్నపుడు కూడా ఇలాగే సభలో గందరగోళం సృష్టించారు. అగ్రి-గోల్డ్ డిపాజిట్‌దార్ల సమస్యను పరిష్కరించడానికి నిన్న జరిగిన మంత్రిమండలిలో చర్చించి, తీసుకున్న నిర్ణయాలను శాసనసభకు తెలియజేసినచో ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఆ సమస్య

పరిష్కారమైతే ప్రజలు ప్రభుత్వం పట్ల మొగ్గుచూపుతారనే ఉద్దేశంతో ప్రతిపక్ష సభ్యులు ప్రతిసారీ పోడియం వద్దకు రావడం ప్రశ్నోత్తరాలను జరగనీయకపోవడం, జీరో అవర్‌ను కూడా జరగనీయకపోవడంతో మా సమస్యల పరిష్కారానికి వీలు కావడంలేదు. ఇంతకు ముందు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు మాట్లాడుతూ కూడా ప్రతిపక్ష సభ్యులను సభ సక్రమంగా నిర్వహించడానికి సహకరించాలని కూడా కోరారు. దానికి సంబంధించి సభలో చర్చ జరుగుతుంటే జీరో అవర్‌లో సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి సహకరించాలని కోరుతున్నాను.

విజయనగరం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి రాష్ట్రంలోనే మొదటి స్థానం వచ్చింది కాబట్టి మా జిల్లాకు నర్సింగ్ కళాశాలను మంజూరు చేయాలని వైద్య ఆరోగ్య శాఖమంత్రి గారిని, ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను. నర్సింగ్ కళాశాలను విజయనగరం పట్టణానికి కేటాయించినచో విజయనగరం జిల్లా ప్రజలకు ప్రయోజనం ఉంటుందని కోరుకుంటూ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**డా.కామినేని శ్రీనివాస్‌:** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

**శ్రీ కలమట వెంకట రమణమూర్తి (పాతపట్నం):** అధ్యక్షా, నూతన శాసనసభా భవనంలో తొలిసారిగా మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గంలో గత 10, 12 సంవత్సరాలనుంచి ఒడిశా అడవులనుంచి వచ్చిన ఏనుగులు రైతులు, గిరిజనుల పంటలను పాడుచేయడమే గాకుండా వాటివలన పంట, ఆస్తి నష్టం బాగా జరుగుతున్నది. కాబట్టి ముఖ్యమంత్రి గారు, అటవీశాఖ మంత్రిగారు ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి ఒడిశా నుంచి వస్తున్న ఏనుగులను తిరిగి అక్కడికే పంపించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. వీటివలన పంట నష్టపోయిన రైతాంగానికి, ప్రాణాలు కోల్పోయిన కుటుంబీలకు ఆర్థికంగా పరిహారం చెల్లించి ఆదుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి):** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

**మ.12.00**

**శ్రీ బండారు మాధవనాయుడు(నరసాపురం):** అధ్యక్షా, మా నర్సాపురం నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల కిడ్నీ వ్యాధులతో సతమవుతున్నవారు చాలా ఎక్కువగా ఉన్నారు. డయాలసిస్ చేయించుకోవాలంటే ఏలూరు

గానీ, కాకినాడ గానీ వెళ్లాలంటే సుమారు 100 కి.మీ. ప్రయాణం చేయాల్సి ఉంటుంది. నర్సాపురం నియోజకవర్గం ఆర్థికంగా బాగా వెనుకబడిన ప్రాంతం, మత్స్యకారులు, ఎస్సీలు ఎక్కువగా ఉన్న ప్రాంతం కావడంతో అంత దూరం ప్రయాణించ లేక ఆరోగ్యాన్ని కూడా నిర్లక్ష్యం చేస్తున్నారు. కాబట్టి నర్సాపురం నియోజకవర్గంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటుచేయమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**డా.కామినేని శ్రీనివాస్ః** అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

**మిస్టర్ స్పీకర్ః** ఇపుడు అగ్రి-గోల్డ్ అంశంపైన ముఖ్యమంత్రిగారు ప్రకటన చేస్తారు.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డిచే అంతరాయం)

శ్రీకాంత్‌రెడ్డిగారూ, స్టేట్‌మెంట్ పూర్తయిన తరవాత దానిపై చర్చ ఉంటుంది. అపుడు మీరు మాట్లాడవచ్చు. సమయం కూడా కొంచెం ఎక్కువే ఇస్తాను.

ఇప్పుడు సభానాయకుడు ప్రకటన చేస్తారు.

<u>**ప్రకటన**</u>

**శ్రీ నారా చంద్రబాబు నాయుడుః** అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి వారసత్వంగా చాలా అవతకవతలు అదే మాదిరిగా మోసాలు చేసిన సంఘటనలు, ఫ్రాడలెంట్ కేసులు లాంటివి వచ్చాయి. అందులో ఒక కేసు అగ్రి-గోల్డ్.

అగ్రిగోల్డ్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అనే సంస్థను కంపెనీస్ యాక్ట్ కింద ఎ.వి.రామారావు & బ్రదర్స్ ప్రమోట్ చేశారు. అధిక వడ్డీ రేటు ఆశ చూపి ఈ కంపెనీ రియల్ ఎస్టేట్ వ్యాపారం మరియు డిపాజిట్ల సేకరణ చేపట్టింది. సకాలంలో చెల్లింపులు చేయకపోవడంతో అనేకమంది డిపాజిటర్లు 2014లో కంపెనీకి వ్యతిరేకంగా ఈ దిగువ పేర్కొన్న కేసులను వివిధ పోలీస్ స్టేషన్లలో పెట్టారు.

1. Cr. No. 378/2014 of Nellore-III Town PS, dt. 24-12-2014.
2. Cr. Nos. 3/2015 of Pedapadu PS, West Godavari Dist. dt. 02-01-2015.
3. Cr. No. 31/2015 of Chinnachowk PS of Kadapa District
4. Cr. No. 6/2015 of Madanapalle PS of Chitoor District.
5. Cr. No. 4/2015of Nandyala-I Town PS of Kurnool District
6. Cr. No. 7/2015 of Rajahmundry II town PS
7. Cr.No. 189/2015 of Kurnool II Town PS.
8. Cr.No.9/2015 U/s 420 IPC and sec.4,5(c), Sec.3 of PCMCS(b) Act 1978 & Sec.5 of APPDFE Act 1999 of Ongole-I Town P.S., Prakasham Dist.
9. Cr.No.97/2015 U/s 420 IPC AND sec.4,5 r/w 2(c) of PCMCS(B) Act 1978 & Sec.5 of APPDFE Act 1999 of Kumbum P.S., Prakasham Dist.
10. Cr.No.3/2015 U/s 120-B, 420 IPC and Sec.45 of RBI Act 1934 & Sec.3 r/w 4 of PCMCS(B) Act, 1978, Sec.5 of APPDFE Act, 1999 of Kandukuru P.S., Prakasham Dist.

ఆంధ్రప్రదేశ్ డీజీపీ సూచనల మేరకు ఈ కేసులను 5.01.2015న సీబీసీఐడికి బదలాయించారు. అగ్రిగోల్డ్ గ్రూప్ కింద పేర్కొన్న 3 కంపెనీలు ఇతర బోగస్ కంపెనీల ద్వారా దాదాపు రూ.6380.48 కోట్లు డిపాజిట్లను సేకరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ మొత్తాలను 87 బోగస్ కంపెనీలకు మళ్ళించారు.

1. అగ్రిగోల్డ్ ఫార్మ్ ఎస్టేట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
2. అగ్రిగోల్డ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
3. డ్రీమ్‌ల్యాండ్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్

ఈ విషయంపై సీఐడి ప్రస్తుతం జరుపుతున్న విచారణలో సేకరించిన ఆధారాల మేరకు కంపెనీ రికార్డుల ప్రకారం సుమారుగా 32,02,607 మంది (అన్ని రాష్ట్రాలలో) నుండి సుమారు రూ.6300 కోట్లు మేరకు మోసం జరిగినట్లు, ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమారు 19 లక్షల డిపాజిటర్లు సుమారు రూ.4 వేల కోట్ల మేరకు మోసపోయారని అంచనా వేయడం జరిగింది.

**ఇప్పటివరకు సీఐడి శాఖ అగ్రిగోల్డ్ కేసులకు సంబంధించిన 18 మంది నిందితుల్లో ఈ క్రింది వారిని అరెస్టు చేయడం జరిగింది:**

1. అవ్వా వెంకట రామారావు .......................... 11.02.2016
2. అవ్వా వెంకట శేషు నారాయణరావు@ కుమార్ ... 11.02.2016
3. ఇమ్మడి సదాశివ వరప్రసాద్ ........................ 17.02.2016
4. పఠాన్ లాల్ అహ్మద్‌ఖాన్ ........................... 17.02.2016
5. కె.ఎస్.రామచంద్రరావు ............................. 17.02.2016
6. బి.వి.వి.బాబూరావు ................................. 19.03.2017
7. కాజా కిషోర్.......................................... 19.03.2017

పైన పేర్కొన్న వారందరూ జైలులో ఉన్నారు.

అగ్రిగోల్డ్ ఆస్తుల స్వాధీనానికి ప్రభుత్వం జారీ చేసిన జీవోల వివరాలు :

| GO No. | Properties attached | Movable/Immovable | Extent of properties |
|---|---|---|---|
| GO Ms. No. 22 of Home (Arms & SPF) Department, dt. 20-02-2015 | Gold, Silver, Cash, vehicles, etc | Movable | - |
| GO Ms. No. 23 of Home (Arms & SPF) Department, dt. 20-02-2015 | Properties at Andhra Pradesh | Immovable | 16,857.81 acres<br>82,207.08 Sq.Yds |
| GO Ms. No. 21, dt. 29.02.2016 of Home (Genl. A2) Dept. | Properties at Tamil Nadu, Andhra, Telangana and Karnataka | Immovable | 3212.26 Acres |
| GO Ms. No. 73, dt. 05-06-2015 of Home (Genl-A2) Department. | Properties at different states i.e. Tamil Nadu, Telangana, Orissa and Karnataka | Immovable | 2948.365 Acres |
| G.O.Ms.No.8/2017, Home (Genl-A2) Department. Dt. 31-01-2017. | Properties at different dists. In AP & a building in Somajiguda | Immovable | 249.42 Acres<br>1344 Sq.yds.<br>- |
| Total value as per SROs (approximately) | | | Rs.2500.00 Cr. |

**12.10 PM**

ఇవన్నీ కూడు approximateగా ఎస్ఆర్ఓ చేసిన ఎస్టిమేషన్ ప్రకారం రూ.2500 కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నాయి. వీళ్లు ఏదైతే ముందుకు పోయి ఇవన్నీ ఎటాచ్‌మెంట్స్ ఏవైతే చేస్తున్నారో, ఆ సమయంలో ఒక 'పిల్' వేశారు. 193/2015 filed by Telangana Agri-Gold Customers and Agents Welfare Association in the Hon'ble High Court of A.P. and the Hon'ble High Court is monitoring the investigation and the process of auction of properties owned by Agri-Gold Group of Companies. అని ఒక 'పిల్' వేశారు. అక్కడ నుంచి The auction of Agri Gold properties started in the month of April, 2016 through a Committee constituted by Hon'ble High Court. ఒక కమిటీని constitute చేశారు. ఆ కమిటీ నుంచి వాళ్లు యాక్షన్ చేయడం మొదలు పెట్టారు. ఫస్ట్ అయితే three phases of auction by the said Committee from April to June, 2016లో రూ.16 కోట్ల 26 లక్షలకు ఆక్షన్ వేసి, అది రియలైజ్ చేశారు. రెండో ఆక్షన్ వచ్చి three phases క్రింద చేయడం కోసం 2016 నవంబర్‌లో Hon'ble High Court directed CBCID to assist the Court in the auction process. Some properties in Keesara and commercial properties in Vijayawada City were identified for auction by the Hon'ble High Court. The upset value was fixed by the Court, and advertisements were published in various newspapers, bids were called in sealed covers on or before 26.12.2016. దీని ప్రకారం చూస్తే, upset price కూడా కోర్టే డిసైడ్ చేసింది. 58 బిడ్స్ వచ్చాయి. ఇవన్నీ కోర్టు హాల్లోనే 28.12.2016 నాడు ఓపెన్ చేశారు. వీటిల్లో ఒక రెండు ప్రాపర్టీస్‌కి మాత్రం రెండు కంటే తక్కువ బిడ్స్ వస్తే వాటిని కాన్సిల్ చేశారు. Four Bids take up కాలేదు, ఎవరు వేయలేదు. Four out Eleven properties in Keesara ఆక్షన్స్ వేశారు, దాని మీద రూ.16.05 కోట్లు వచ్చింది. అదేమాదిరిగా మళ్లా కోర్టు ఆలోచించి పెద్ద పెద్ద బిడ్స్ కాకుండా స్మాలర్ బిడ్స్ వేయండి, స్మాలర్ బిడ్స్‌ని వేసినట్లయితే ఎక్కువ మంది పార్టిసిపేట్ చేస్తారు. ఎక్కువ డబ్బులు వచ్చే అవకాశం ఉంటుందని మళ్లీ ఆదేశాలిచ్చారు. దాని ప్రకారం సీబీసిఐడీకి ఎక్స్‌పర్టైజ్ లేదు కాబట్టి సీఆర్‌డీఏని అడిగి అసిస్ట్ చేయమని చెప్పారు. సర్వే చేయడం, ప్లాటింగ్ చేయడం, మ్యాపింగ్ చేయడం, ఇవన్నీ చేయడమే కాకుండా సీఆర్‌డీఏ అధికారులకు ఉండే అనుభవాన్ని తీసుకొని, నెంబర్-1 బిట్‌ని 6 స్మాల్ బిట్లుగా, నెంబర్-2 బిట్‌ని 9 స్మాల్ బిట్లుగా మొత్తం 15 బిట్స్‌ని తయారు చేసి మ్యాపింగ్ చేసి ఇచ్చారు. అది ఇచ్చిన తర్వాత మళ్లీ దీనికి వ్యాల్యుయేషన్ కూడా ఏ విధంగా ఉందో ఇవ్వమంటే దాని కోసం ఎస్టాబ్లిష్ చేసి, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, ఆదాయం పన్నుశాఖ, రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అంతా ఆ డేటా అంతా కలెక్ట్ చేసి రాబోయే వాయిదా రోజున హైకోర్టుకు ఇవ్వబోతున్నారు. ఈ కేసులో ఇవన్నీ చూసిన తర్వాత, ప్రభుత్వం యొక్క రోల్ చాలా తక్కువ ఉంది. సీబీసిఐడి ఈరోజు హైకోర్టు ఆధ్వర్యంలో టైమ్ టు టైమ్ దానికొక జడ్జ్‌గారిని పెట్టుకొని, ఎప్పటికప్పుడు డైరెక్షన్‌నిస్తున్నారు. ఆ డైరెక్షన్‌ని సీబీసిఐడి ఫాలో అవుతూ, ఎప్పటికప్పుడు కోర్టుకు కూడా రిపోర్టు చేస్తున్నారు. అదే సమయంలో ప్రతి ఒక్క క్యాబినెట్‌లో కూడా ఇదొక టేబుల్ ఐటెమ్ క్రింద పెట్టుకొని, ఏమి జరిగింది మళ్లా మనం

ఏమి చేయగలుగుతాం అనే విషయాలన్నీ నేను ఎప్పటికప్పుడు సమీక్షలు చేశాము. కొంతమంది అధ్యక్షా బాధేస్తుంది. వీళ్లు స్వార్థంతో **fraudulent elements,** ఇలాంటి ధారుణమైన పనులు, కామన్‌మ్యాన్‌కి ఏమంటే, వాళ్ల దగ్గర ఏదో కాస్తోకూస్తో కష్టార్జితం ఉంటుంది. ఆ డబ్బులు పెట్టుకొని ఏదో పిల్లల్ని చదివించుకుందామనో, మరొక దాని కోసమే పెట్టుకున్న డబ్బులు, కొంత మంది అట్రాక్టీవ్‌గా మీకు సైట్లిస్తాం, ఫ్లాట్లిస్తాం, రాత్రికి రాత్రే మీకు డబ్బులు ఎక్కువ వస్తాయి, ఇంట్రస్ట్ ఎక్కువ ఇస్తాం, ఇలాంటివన్నీ చెప్పి, ప్రకటనలు ఇవ్వడం, ఆ విధంగా ప్రకటనలు ఇచ్చిన తర్వాత అమాయకులు, కష్టాల్లో ఉండేవాళ్లు మోసపోయి, వీళ్ల దగ్గర డబ్బులు పెట్టడం, అక్కడ నుంచి ఆ డబ్బుల్ని డిఫరెంట్ కంపెనీలకు ఛానలైజ్ చేసి, ఎక్కడికక్కడ వాళ్ల ఆస్తులను పెంచుకోవడానికి, ఫ్రాడ్ చేయడానికి వీళ్లిష్ట ప్రకారం చేశారు. అందులో ఇదొక కేసు. ఈరోజు మీరు చూస్తే, ఇదే కాకుండా రాష్ట్రంలో మొత్తం 205 కేసులు ఇలాంటివి వచ్చాయి. కొన్ని కేసులైతే, ఆక్షయగోల్డ్, గుంటూరులో రూ.74 కోట్ల 43 లక్షలు, అగ్రిగోల్డ్ ఫార్మ్ ఎస్టేట్స్ రూ.2300 కోట్లు, మైత్రి రియాల్టర్స్ అండ్ బిల్డర్స్ రూ.200 కోట్లు, హెచ్ఐఎమ్ అండ్ అదర్ రిలేటెడ్ ఆర్గనైజేషన్స్ నెల్లూరు అండ్ చెన్నైయి రూ.41 కోట్ల 75 లక్షలు, ఇంకో ప్రక్కన పెరల్స్ అగ్రోటెక్ కార్పోరేషన్ లిమిటెడ్ విజయవాడ రూ.80 కోట్ల 44 లక్షలు, ఇలాంటివన్నీ మీరు చూస్తే 205 కంపెనీలు మొత్తం రూ.2900 కోట్ల ఫ్రాడ్ చేసే పరిస్థితికి వచ్చారు.

ఇంకో ప్రక్కన చూస్తే, ఈ ప్రభుత్వం ఒక చట్టానికి మోడిఫికేషన్‌ని కూడా తీసుకొచ్చాం. AP Protection of Depositors of Financial Establishment Amendment Bill 2017. దీని ప్రకారం కొన్ని స్ట్రిక్ట్‌గా మీరు చూస్తే Financial establishments has to file reports and returns, which will enable, prompt identification of fraudsters, this will prevent fraudulent Companies to vanish, overnight and future frauds are prevented.2) Failure to render service is also made an offence.3) The Offences under this Act are made cognizable and non–bailable. 4) The auctioning procedure, is expressly provided. This will facilitate CBCID, to carry out auction of attached properties expeditiously. A specific provision for compounding of offences, provided, so as to, provide for quicker relief to the victims. To specify maximum limit of 180 days, within which the Special Court can make interim Order of attachment, absolute under the Act. Court shall not grant the Anticipatory Bail to the accused.

ఇలాంటి అమెండ్‌మెంట్స్ అన్నీ చట్టంలో తీసుకొచ్చాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ఫ్రాడ్ కాదు ఇది. గడిచిన పది సంవత్సరాల కాలంలో, మా ప్రభుత్వం రాకమునుపు ఏవైతే ప్రభుత్వాలు ఉన్నాయో ఈ కేసులన్నీ అప్పుడు జరిగాయి. అందుకనే చాలా మంది పేద వాళ్లు ఉన్నారు. ఇంతకు మునుపు ప్రీవియస్ కాంగ్రెస్ గవర్నమెంటులో చాలా బ్యాంకులు ఫ్రాడ్ చేశాయి. కృషి బ్యాంక్, చార్మినార్ బ్యాంక్, వాసవి బ్యాంక్ వాళ్లు పెద్దఎత్తున ఫ్రాడ్ చేశారు. అప్పుడు కూడా ఆ ఫ్రాడ్‌నంతా కరెక్ట్ చేశాము. ఎక్కడ ఉన్నా అందరినీ అరెస్ట్ చేశాము. విదేశాలకు వెళ్లినా కూడా వాళ్లను అరెస్ట్ చేశాము. అరెస్ట్ చేసి ఆ డబ్బులన్నీ రికవరీ చేసి ఎవరైతే డిపాజిట్ దారులు ఉన్నారో

వాళ్లందరికీ చెల్లించిన తర్వాతనే వాళ్లను ఒదిలిపెట్టాము. ఈరోజు ఆలోచిస్తే ఇక్కడకు వచ్చేటప్పుడు, ఇప్పుడు నేను చెప్పిన చట్టంలో అమెండ్‌మెంట్స్ తీసుకొచ్చాం, దానికి కూడా ఈ సెషన్‌లోనే ఆ అమెండ్‌మెంట్స్‌ని తమరి ముందు పెట్టపోతున్నాము.

**12.20** p.m

అయితే, మీరు అగ్రిగోల్డ్ విషయాన్ని చూసినప్పుడు, బాధితుల్లో చాలా మంది పేదవాళ్లున్నారు. చాలా మంది ఇబ్బందుల్లో ఉన్నారు. కొంత మంది దిగులుపడిపోయారు. కొంతమందైతే ఆత్మహత్యలు కూడా చేసుకున్నారు. అటువంటి సంఘటనలు కూడా రాష్ట్రంలో చాలా జరిగాయి. అందుకనే, మానవతా దృక్పథంతో ఈ ప్రభుత్వం ఆలోచించింది. అగ్రిగోల్డ్ బాధితులు ఎవరైతే ఆత్మహత్యలు చేసుకున్నారో, గతంలో మన రైతులు ఎవరైనా విధిలేని పరిస్థితుల్లో కష్టాల్లో ఉన్నప్పుడు ఆత్మహత్యలకు పాల్పడ్డారో, అటువంటి వారికి ప్రభుత్వం ఇచ్చే ఎక్స్‌గ్రేషియా ఏదైతే ఉందో, ఆ విధంగానే, ఆత్మహత్యలకు పాల్పడిన అగ్రిగోల్డ్ బాధితులను గుర్తించి ఒక్కొక్కరికి రూ.3.00 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నిన్నటి కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

(ఆ సందర్భంగా ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి సభలో చప్పట్లు వినిపించాయి)

అదే విధంగా ఎవరైతే ఈ అగ్రిగోల్డ్‌కు సంబంధించిన కేసులో ఇన్వాల్వ్ అయినారో, వాళ్లు ఎక్కడున్నా సరే సత్వరమే పట్టుకుని అరెస్ట్ చేయాలని చాలా స్పష్టంగా పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చాం. అందునిమిత్తం పోలీస్ యంత్రాంగం ప్రక్రియను ప్రారంభించింది. అగ్రిగోల్డ్‌కు సంబంధించిన నేరస్తుల ఆచూకీ చెబితే, సమాచారం ఇచ్చిన వ్యక్తికి ప్రభుత్వం తరఫున రూ.10.00 లక్షలు ఇన్సెంటివ్ క్రింద, అవార్డ్ క్రింద ఇవ్వడానికి కూడా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని ప్రకటన కూడా చేయడం జరిగింది. ఇటువంటి సంఘటనలన్ని గతంలో జరిగాయి. అగ్రిగోల్డ్‌కు సంబంధించిన కేసు కూడా previous నుంచి వచ్చినదే. నేను ఒకటే చెప్పాను. ఇటువంటి సంఘటనలు మాకు వారసత్వంగా వచ్చిన సమస్య అని నేను చెప్పడం జరిగింది. అయినప్పటికి ఇటువంటి సంఘటనలకు బాధ్యులైన వారు ఎంతటివారైనా సరే, ఎలాంటి వ్యక్తులైనా సరే, ఎక్కడున్నాసరే పట్టుకుని శిక్షించి మోసపోయిన వారందరికి న్యాయం చేయాల్సిన అవసరం, బాధ్యత ప్రభుత్వం పైన ఉంది.

అధ్యక్షా, అదే తరహాలో మన రాష్ట్రంలో Red sandal smugglers ఉన్నారు. వాళ్లు ఇక్కడి నుంచి చైనా దేశానికి కారిడార్‌నే ఎస్టాబ్లిష్ చేసే స్థాయికి ఎదిగారు. అదే విధంగా వాళ్లు ఇల్లీగల్‌గా డబ్బు సంపాదిస్తున్నారు. అందు నిమిత్తం కూడా ఒక ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకుని వచ్చి హౌస్‌లో పాస్ చేసి, Government of India కు పంపించాం. అక్కడ కూడా చట్టాన్ని ఆమోదించడం జరిగింది. కాబట్టి ఆ చట్టం ప్రకారం ఎర్రచందనం కేసులో ఇన్వాల్వ్ అయిన

వారిపైన కఠినంగా చర్యలను ప్రభుత్వం తీసుకోవడం జరుగుతుంది. ఇలాంటి fraudulent cases అన్నింటిపైన యాక్షన్ తీసుకోవడం కోసం ఒక స్పెషల్ సెల్‌ను ఏర్పాటుచేసి దానికి అవసరమైన resources అంతా ఏర్పాటుచేసి White-collar crimes ఏవైతే ఉన్నాయో అవి జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఒకవేళ ఎవరైనా నేరానికి పాల్పడితే immediate గా చర్యలు తీసుకోవడమే గాకుండా కఠినంగా వ్యవహరించి, వాళ్లపైన కనుక కఠినమైన చర్యలు తీసుకున్నట్లైతే పరిస్థితి కంట్రోల్‌కు వస్తుంది. ఆ విధంగా వ్యవహరించడానికి కూడా ప్రభుత్వం ముందుకుపోతోంది. అందుకే ఇప్పుడు నేను చెప్పిన Financial Establishment Act, 1999 కు సంబంధించిన అమెండ్‌మెంట్‌ను సభ ముందుకు తీసుకురావడం జరుగుతోంది. ఈ సెషన్‌లోనే సభ ముందు ఉంచుతాం. దానివల్ల చాలా వరకు ప్రయోజనం చేకూరుతుంది. నిన్నటి కేబినెట్‌లో కూడా మేం ఒకసారి చర్చించుకున్న తరువాత, సమీక్ష జరిపిన తరువాత మేం ఆలోచించడం జరిగింది. ఏవైతే Investigating and Prosecuting Agencies ఉన్నాయో వాటిని కూడా మేం రిక్వెస్ట్ చేయడం జరిగింది. రిక్వెస్ట్ చేయడమే గాకుండా ప్రభుత్వం తరఫున ఆదేశాలివ్వడం కూడా జరిగింది. కోర్టులకెళ్లినప్పుడు వాళ్లకు కూడా ఈ సీరియస్‌నెస్ గానీ, ఈ సమస్యల గురించి గానీ, కేబినెట్ యొక్క కన్సర్న్ గురించి గానీ మీరు కూడా మన అడ్వకేట్స్ ద్వారా వాళ్లకు చెప్పండి. మనం అన్ని విధాలుగా ఆ ఏజెన్సీకు సహకరిద్దాం. ఇలాంటి ఫ్రాడ్ రాష్ట్రంలో భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లో కూడా జరగకుండా చేయాల్సిన అవసరముంది. అందుకనే, ఈ హౌస్ ద్వారా నేను మీ అందరికి హామీ ఇస్తున్నాను. అగ్రిగోల్డ్‌కు సంబంధించిన కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది. మనం కూడా బాధ్యతగా ఆ కేసును ఫాలో చేయాలి, నేరస్తులపైన యాక్షన్ తీసుకోవాల్సిన అవసరముంది. మనకు ఇంటర్‌స్టేట్ సమస్య కూడా ఉంది. తొమ్మిది రాష్ట్రాల్లో ఈ సమస్య ఉంది. అగ్రిగోల్డ్‌కు సంబంధించిన ప్రాపర్టీస్ మన రాష్ట్రంలోనే గాకుండా మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లో ఉన్నాయి. అయితే, ఆయా రాష్ట్రాల్లో కూడా అందు నిమిత్తం సి.బి.సి.ఐ.డి. యాక్షన్ తీసుకుంటున్నాయి. దీన్ని ఏ విధంగా పరిష్కరించాలో, అన్ని విధాలుగా ప్రయత్నించి నేరస్తులపైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఒకవేళ ఎవరైనా ముందుకువచ్చి "కాదు కేసును సి.బి.ఐ.కి ఇవ్వండి" అని అంటే ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తక్షణమే సి.బి.ఐ.కి కేసును అప్పజెప్పడానికి ప్రభుత్వానికి ఎలాంటి అబ్జక్షన్ లేదు. ఎందుకంటే, ఈ కేసు వేరే స్టేట్స్‌లో కూడా ఇన్వాల్వ్ అయి ఉంది.

(ఆ సందర్భంగా సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

కేసు వేరే స్టేట్స్‌లో ఉన్నప్పుడు విచారణను ఇంకా ఎఫెక్టివ్‌గా చేస్తారని గానీ, డిపాజిటర్స్‌కు న్యాయం జరుగుతుందని మీరు అనుకుంటే కేసును సి.బి.ఐ.కి అప్పజెప్పడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చాలామంది అడిగిందేమిటంటే, సి.బి.ఐ.కి కేసును అప్పజెప్పినట్లైతే మాకు ఇబ్బందులొస్తాయని చెబుతూ, ప్రభుత్వం తరఫున బాధితులకు న్యాయం చేయండని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అందుకుగాను నేను హామీ కూడా ఇచ్చాను. తప్పకుండా అగ్రిగోల్డ్

బాధితులకు న్యాయం చేస్తాను. అగ్రిగోల్డ్ పేరుతో మోసాలకు పాల్పడి నేరస్తులెవరైనా సరే అక్రమంగా డబ్బు సంపాధించినట్లైతే, కేవలం దీంట్లో సంపాదించిన డబ్బే కాదు, ఫ్రాడ్ చేసిన వ్యక్తులు ఏ మాత్రం డబ్బులు దాచిపెట్టుకోవడానికి కూడా అర్హత, అవకాశం లేదు. అలాంటి అవినీతిపరులను ప్రభుత్వం గట్టిగా శిక్షిస్తుంది.

(ఆ సందర్భంగా సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

మరోవైపున అక్రమార్కుల మొత్తం ప్రాపర్టీస్‌ను రికవరీ చేసి, లాస్ట్ పైసాతో సహా రికవరీ చేసి అగ్రిగోల్డ్ డిపాజిటర్స్‌కు పే చేసేట్టుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. There is no second thought.

''The Government would like to assure the House, in no uncertain terms, that is committed to bring all the Offenders in the case to book. The Government is equally committed to ensure justice to all the victims of this fraudulent enterprise. All the concerned agencies of the Government will leave no stone unturned to bring relief to the helpless victims at the earliest''

That is our commitment. No question of compromise.

(ఆ సందర్భంగా సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

అధ్యక్షా, నేను ఒకటే ఈ హౌస్ ద్వారా ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎప్పుడు కూడా ఊరికె ఇస్తానంటే ఎవరూ ఇవ్వరు. ఎక్కువ attract ఇస్తామంటే, వీళ్ల కష్టార్జితం ఇవ్వరు. అందులో వేల కోట్ల రూపాయలు ఇవ్వలేరు. మోసం చేసి ఇస్తారు. అలాంటి మోసాల గురించి ఆలోచించుకోవాల్సినటువంటి అవసరముంది. అందుకనే, ఇలాంటి మోసాలకు ఎవరైనా పాల్పడినప్పుడు మన కష్టార్జితమే మనకు మిగులుతుంది తప్ప, మోసాలను చేసే వ్యక్తులను నమ్ముకుంటే చాలా సమస్యలు వస్తాయి. అందుకే ఈ కేసులన్నింటిని ఒకసారి పరిశీలించండి. నేను పాదయాత్రకు పోయిన ఆ సమయానికి ఈ అగ్రిగోల్డ్ కేసు రాలేదు కానీ, కొన్ని ప్రాంతాల్లో చూసినప్పుడు అక్కడక్కడ attractive boards పెట్టేవాళ్లను చూడటం జరిగింది. మంచి సైట్లు ఇస్తామని బోర్డులు పెట్టిన వాళ్లను మనం చూశాం. బ్రహ్మాండమైన సౌకర్యాలను కల్పిస్తామని ప్రకటనలు చేసే వాళ్లను చూశాం. దాంతో పాపం ప్రజలు అమాయకంగా ఏదో వస్తుంది అనే ఉద్దేశంతో మోసపోవడం జరిగింది. మోసానిగి గురైనా వాళ్లు నా దగ్గరకు వచ్చి వాళ్ల బాధలను చెప్పుకున్నప్పుడు నాకు చాలా బాధ కల్గింది. అందుకే నేను ఈ హౌస్‌లో అందరినీ ఒకటే కోరుతున్నాను. విజయవాడ నందు కూడా ఒక ఇంటెలిజెన్స్ యూనిట్‌ను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇంకో వైపున సి.బి.సి.ఐ.డి. యూనిట్‌తో పాటు Financial Fraud Intelligence, Fraud Investigation Unit ను కూడా విజయవాడ నందు ఏర్పాటుచేయబోతున్నాం. ఎన్ని ఏర్పాటుచేసినప్పటికి ప్రజల్లో కూడా మార్పు రావాలి. ఈరోజున మీరు చూడండి. తిరుపతిలో ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతోంది. ఎంత దారుణం? మనం అందు నిమిత్తం

ఇప్పటికి కూడా యాక్షన్ తీసుకుంటున్నాం. అయినప్పటికి కూడా పరిస్థితి అదుపులోకి రావడం లేదు. నేను ఫలానా అని గానీ, ఎవరని గానీ చెప్పను, అందులో కూడా నాకు రాజకీయ అవసరం లేదు కానీ......

(ఆ సమయంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి " గంగిరెడ్డి" "ఇక్కడే ఉన్నాడు సార్" అనే మాటలు వినిపించాయి)

కానీ, ఫలానా వ్యక్తి అని నేను చెప్పను. అయినప్పటికి కూడా ఒక అస్యూరెన్స్‌ను మాత్రం ప్రభుత్వం తరఫున హౌస్‌కు ఇస్తున్నాను. Definite గా ఎర్రచందనం అక్రమ స్మగ్లింగ్‌లో ఇన్వాల్వ్ అయిన వాళ్లెవరైనా కూడా, వాళ్లందరిని పట్టుకోవడమే కాదు, వాళ్లు అక్రమంగా సంపాదించిన ఆస్తులను కూడా రెవెన్యూ రికవరీ ద్వారా కలెక్ట్ చేసి public exchequer పెడతాం. No question of compromise. ప్రత్యేక చట్టం తీసుకువచ్చాం. No question of compromise. ఎవరైనా సరే, తప్పకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

అధ్యక్షా, రాష్ట్రంలో ఎవరైనా సరే, చట్టప్రకారంగా డబ్బులు సంపాదించుకుంటామంటే మాకు అభ్యంతరం లేదు గానీ చట్టాన్ని ఉల్లంఘించి, అవినీతికి పాల్పడి ఇష్టానుసారంగా ఎవరైనా డబ్బులు సంపాదించడం కోసం ప్రజల్ని మోసం చేసే వ్యక్తులను గానీ, మోసం చేసిన వ్యక్తులను మాత్రం కఠినాతికఠినంగా శిక్షిస్తాం. వదిలిపెట్టే సమస్యలేదు.

(ఆ సందర్భంగా సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

అందుకనే నేను అగ్రిగోల్డ్ బాధితులకు కూడా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. అగ్రిగోల్డ్ బాధితుల్లో సుమారు 19 లక్షల మంది డిపాజిటర్లు ఉన్నారు. ఆ డిపాజిటర్లలో చిన్న కుటుంబాలున్నాయి, మధ్యతరగతి కుటుంబాలున్నాయి అదేవిధంగా కొంత మంది పెద్ద వాళ్లు కూడా ఉన్నారు. అందుకనే, మేం ఆలోచించింది ఒకటే. కోర్టును కూడా అప్పీల్ చేయమన్నాను. అవసరమైతే చిన్న డిపాజిటర్లకు percentage of recovery క్రింద మనకు కోర్టు ద్వారా అగ్రిగోల్డ్‌కు సంబంధించి జప్తుచేసిన సొమ్ము రాగానే వాళ్లకు కొద్దిగా ఎక్కువ పర్సంటేజ్ ఇచ్చి, కొంచెం ఆర్థిక స్థోమత ఉన్న మిడియం, పెద్ద డిపాజిటర్లకు ఇచ్చే మొత్తంలో కొంత శాతాన్ని తగ్గించి సొమ్మును ఎప్పటికప్పుడు చెల్లించే బాధ్యతను కూడా ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరముంది. కోర్టును కూడా రిక్వెస్ట్ చేస్తాం. ఎందుకంటే, చాలా మంది తమ కష్టార్జితాన్ని అగ్రిగోల్డ్‌లో పెట్టి, ఒక్కోసారి ఇంట్లో దాచిపెట్టిన సొమ్మును కూడా ఎవరికీ చెప్పకుండా అగ్రిగోల్డ్‌లో దాచుకున్న కారణంగా సొమ్మును పోగొట్టుకున్న సమయంలో ఇంట్లోవాళ్లు ఎగతాళి చేస్తుంటే, బాధ పెడుతుంటే, బాధపడే పరిస్థితిలో కొంత మంది ఉన్నారు. కొంత మంది ఏజెంట్లు కూడా ఆశపడి, ఎక్కువ డబ్బు కమీషన్ క్రింద వస్తుందనుకుని డిపాజిటర్ల దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేసి మోసపోయిన కారణంగా వాళ్లు కూడా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. ఏది ఏమైనా ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇలాంటి ఫ్రాడ్ భవిష్యత్తులో జరగడానికి వీలు లేదు.

(ఆ సందర్భంగా సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

ఎవరైనా White-collar crimes కు పాల్పడాలనుకుంటే, this is the last day for them. I am very clear. అవసరమైతే హౌస్ ముందుకు ఇంకా కఠినతరమైన చట్టాలను తీసుకువచ్చి ఎంతటి చర్యనైనా ప్రభుత్వం ఇలాంటి వ్యక్తులపైన తీసుకోవడానికి వెనుకాడే ప్రసక్తే లేదు. నేరాలకు పాల్పడే వ్యక్తులపట్ల ప్రభుత్వం అతి కఠినంగా ఉంటుంది. కఠినంగా ఉండటమే కాకుండా నేరాలకు పాల్పడిన వారి నుంచి పైసా,పైసా రికవరీ చేసి, భవిష్యత్తులో ఎవరైనా సరే ఇలాంటి నేరాలకు, ఇలాంటి తప్పుడు పనులకు పాల్పడాలంటే భయమేసే పరిస్థితిని ప్రభుత్వం తీసుకువస్తుందనే విషయాన్ని మరొకసారి సభ ద్వారా తీసుకువస్తూ, ఎవరైతే అగ్రిగోల్డ్ బాధితులున్నారో వాళ్లందరికి కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం బాధితులకు ఎటువంటి సహాయం చేయడానికైనా సిద్ధంగా ఉంది. ఒకవేళ మీరు కాదు, సి.బి.ఐ.కి కేసును విచారణ నిమిత్తం ఇద్దామంటే, మీరు ఆలోచించి చెప్పండి. నేను కేసును సి.బి.ఐ.కి అప్పజెప్పడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. ఇంకా మీకు న్యాయం జరుగుతుందని భావిస్తే ఏ ఏజెన్సీకి కేసును అప్పజెప్పడానికైనా సరే నేను సిద్ధంగా ఉన్నాను. ప్రస్తుతం కోర్టులో ఈ కేసు నడుస్తోంది. కోర్టులో కేసు నడుస్తున్న అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. కోర్టుతోనే ఎప్పటికప్పుడు కోఆర్డినేట్ చేసుకుని ఎప్పటికప్పుడు రిపోర్ట్ చేసుకుంటూ కోర్టు ఇచ్చే ఆదేశాలను ఫాలో అయి మనం యాక్షన్ తీసుకోవాల్సిన అవసరముంది. అందుకే ఈ సభ ద్వారా అగ్రిగోల్డ్ డిపాజిటర్లందరికీ నేను హామీ ఇస్తున్నాను. ఈ ప్రభుత్వం లాస్ట్ మూవ్‌మెంట్ వరకు ట్రై చేసి ప్రతి ఒక్క పైసా బాధ్యుల నుంచి రికవరీ చేసి, బాధితుల నష్టాన్ని భర్తీచేసే బాధ్యత తీసుకోవడమే గాకుండా నష్టపోయిన అగ్రిగోల్డ్ డిపాజిటర్లందరికి న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందనే విషయాన్ని మరొకసారి తెలియజేస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు.

(ఆ సందర్భంగా సభలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

**మిస్టర్ స్పీకర్:** జగన్మోహన్ రెడ్డి గారు.......

12.30 pm

**మిస్టర్ స్పీకర్ :** జగన్మోహన్ రెడ్డి గారూ..

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల):** అధ్యక్షా, ఈవేళ అగ్రిగోల్డ్‌కు సంబంధించి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారు మేము వాయిదా తీర్మానం ఇచ్చి ఒత్తిడి తీసుకువచ్చిన మేరకు స్టేట్‌మెంట్ ఇస్తున్న పరిస్థితులకు..

(ఈ దశలో అధికారపక్ష సభ్యులచే అంతరాయం )

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్...

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** చాలా మంది అగ్రి గోల్డ్ బాధితులు వెయ్యి కళ్లతో ఎదురు చూశారు. ఈ వేళ జరుగుతున్న ఈ అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు గారు దగ్గర నుంచి కొద్దోగొప్ప మానవత్వం కనిపిస్తుంది, కొద్దో గొప్పో ఒక ముఖ్యమంత్రి గా ఆదుకుంటారేమో అని చాలా ఆశగా చాలా గొప్పగా అగ్రిగోల్డ్ బాధితులు ఎదురు చూశారు. ఇక్కడ ఒక విషయం చెప్పాలి అధ్యక్షా మొత్తం రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు ఇంతకు ముందు చెప్పినట్లుగా 19.50లక్షల మంది డిపాజిటర్లు అగ్రిగోడ్డ్ బాధితులు. వీరికి సంబంధించి దాదాపుగా 3957 కోట్లకు సంబంధించిన బకాయిలు వీళ్లకు ఉన్నాయని సాక్షాత్తు రాష్ట్ర ప్రభుత్వం వేసిన సీఐడీసే విచారణలో తేల్చింది. ఇది ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి దేశ వ్యాప్తంగా అయితే 32లక్షల డిపాజిటర్లు రూ.7623కోట్ల డిపాజిట్లకు సంబంధించి న అమౌంట్ అధ్యక్షా మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి మనం గమనించాల్సిన విషయం ఒకటి ఉంది.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులు సర్వశ్రీ కె.అప్పల నాయుడు, కె.బాబురావు, పి.గోవింద సత్యనారాయణ మరి కొందరు ప్లకార్డులు చూపిస్తూ.. కె.డి.నంబర్ –1దీనికి సమాధానం చెబితే బాగుంటుంది అన్నారు.)

కేవలం రూ.1182కోట్లు మాత్రమే... ముఖ్యమంత్రి గారూ మీరు కూడా దయచేసి మానవతా దృక్పథంతో ఆలోచన చేయండి సార్.. కేవలం రూ.1182కోట్లు మాత్రమే అమౌంట్ చూసుకుంటే 19.50 లక్షల మంది డిపాజిటర్లకు రూ.13,83,574 మంది డిపాజిటర్లకు పూర్తిగా న్యాయం జరిగిపోతుంది. అంటే కేవలం రూ.1182కోట్ల మాత్రమే మనం ఇవ్వగలిగితే 13,83,574మందికి న్యాయం జరుగుతుంది అధ్యక్షా. ముఖ్యమంత్రి గారికి అదే పనిగా ఎందుకు చెబుతున్నానంటే ఇక్కడేదో నేనేదో చెబుతున్నాను కాబట్టి చేయకూడదూ అన్న పరిస్థితులే కాకుండా ఆయనలోని మానవత్వాన్ని జాగ్రత్త చేయడాని కోసం నేను ఈవేళ చెబుతున్నాను. అదేరకంగా ఇక్కడ జరుగుతా ఉన్న మొత్తం ఆస్తుల విలువ, వీళ్లకు సంబంధించిన ఆస్తుల విలువ ఇప్పటికే సీఐడీ చేతుల్లో ఉన్న ఆస్తుల విలువ దాదాపుగా 18,662 ఎకరాలు. తరువాత అదేవిధంగా చదరపు గజాల పరంగా అర్బన్ ఏరియాల్లోని భూములు కూడా చూసు కుంటే మరో 90,000చదరపు గజాలు. వీటి మార్కెట్ విలువ దాదాపుగా రూ.7,300కోట్లు. ఇక్కడ గమనించా ల్సిన విషయం ఇంకొకటి కూడా ఉంది, సీఐడీ వారు చేస్తున్న విచారణలు ఎంత దారుణంగా ఉన్నాయంటే వారు కేవలం Agri Gold Farm Estate Private Limited, Agri Gold Constructions Private Limited, Dream Land Ventures Limited. ఇది మాత్రమే వాళ్లు పరిగణలోకి తీసుకున్నారు. మిగిలినవి చాలా ఉన్నాయి. Agri Gold Pariwar Sandal Projects అని,...... Agri Gold Shriya Sandal Projects అని, ... Agri Gold Equity Share Certificates అని, ఇవన్నీ కూడా చాలా ఉన్నాయి. ఎంతమంది డిపాజిటర్స్ ఉన్నారు, పెట్టుబడి ఎంత అన్న విషయం మీద, ఈవేళ అగ్రిగోల్డ్‌లో ఉన్న ప్రతి డిపాజిటర్ ఎందుకు ఆన్‌లైన్‌లో పెట్ట లేదు అని అడుగుతున్నారు. కారణం ఏమిటంటే ఒక్కసారి ఆన్‌లైన్‌లో అంటూ పెట్టడం జరిగితే ఆన్‌లైన్‌లో ఒకవేళ ఆపేరు ఏదైనా కనిపించక పోతే, డిపాజిటర్ ఎవరైతే ఉన్నారో వాళ్లపేరు ఆన్‌లైన్‌లో కనిపించకపోతే వారు కనీసం నమోదు చేసుకునే పరిస్థితి, ప్రక్రియ అన్నా వస్తుంది .

ఈవేళ పరిస్థితి ఏమిటంటే ఆన్‌లైన్‌లో పెట్టని పరిస్థితి ఈవేళ ఉంది. వాళ్ల ప్రధానమైన డిమాండ్లలో... ముఖ్యమంత్రి గారి దృష్టికి చాలా వినయపూర్వకంగా మానవతా దృక్పథంతో తీసుకువస్తున్నాను. ఇక్కడ ఇంకొక విషయం ఏమిటంటే, అరెస్టులు ఎంత మందిని చేశారనేటువంటి విషయాన్ని గమనిస్తే.. వెరీ ఇంపార్టెంట్ యాస్పెక్ట్ అధ్యక్షా.. ఛైర్మన్ గారిని అరెస్ట్ చేశారు, ఛైర్మన్ గారి ఒక తమ్ముడును అరెస్ట్ చేశారు. వారంతా దాదాపు ఎనిమిది మంది అన్మదమ్ములు. ఆ ఎనిమిది మంది అన్నదమ్ముళ్లలో సీతారాం అనే వ్యక్తి పూర్తిగా వ్యాపారాలన్నింటిల్లో కూడా ఇంతకు ముందు డైరెక్టరుగా ఉన్నట్లుగా కమిటీ రిపోర్టుల్లోనే ఆ కమిటీలో ఉన్న పేర్లలో ఆయన పేరు కూడా కనిపి స్తుంది డైరెక్టరుగా ఉన్నట్లుగా కూడా ఆయన పేరు కనిపిస్తుంది. ఈ సీతారాం అనే వారిని అరెస్ట్ చేయలేదు. వాళ్లు అరెస్ట్ చేయని కారణంగా ఈ మధ్య కాలంలోనే... లాస్ట్ టైం నేను సభ దృష్టికి తీసుకు వచ్చాను ఏ రకంగా కొన్ని ఆస్తులు వాళ్లకు సంబంధించిన ఆస్తులు మన సభలోనే మంత్రిగా ఉన్న శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారి భార్య కూడా కొనుగోలు చేయడం కూడా చూశాం. అది కూడా సభ దృష్టికి తీసుకు వచ్చాను.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా నేను చెప్పిన తరువాత చెప్పండి ఎవరి మీద నేను ఇదిగా.. చెప్పడం లేదు.. అదే రకంగా .. ఇంతకు ముందు కూడా సభ దృష్టికి తీసుకు వచ్చాను.. తిరుపతిలో ఏరకంగా .....(మైకు కట్ చేయబడింది)

(ఈ దశలో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతి గారిని కోరారు)

(ఈ దశలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి తమ స్థానం నుండి లేచారు. )

**మిస్టర్ స్పీకర్ :** మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్... ఎస్..

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట) :** అధ్యక్షా.. గత సంవత్సరం జరిగినటువంటి సభలో కూడా జగన్మోహన్ రెడ్డి ఇదే అవాస్తవాలు, అసత్యాలు సభ దృష్టికి తీసుకువచ్చినప్పుడు నేను జగన్మోహన్ రెడ్డి గారిని ఛాలెంజ్ చేశాను అధ్యక్షా.. ఆ ఛాలెంజ్‌కు నిలబడకుండా వారు పారిపోయారు.

( అధికారపక్ష సభ్యులు షేం.. షేం... అన్నారు. )

ఎందుకంటే నేను కొన్నటువంటి భూమి ఆ అగ్రిగోల్డ్‌కు సంబంధించినది కాని, అగ్రిగోల్డ్‌కు సంబంధించిన ఇతర కంపెనీలకు కాని, ఆయెక్క అటాచ్‌మెంటెడ్ భూములలో కాని, సీజ్డ్ భూములలో కాని ఉంటే చూపించమనండి

అధ్యక్షా.. నేను కొన్నటువంటి భూములు ముగ్గురు దగ్గర కొన్నాను. ముగ్గురకు సంబంధించిన ఇన్‌కం ట్యాక్స్ రిటన్స్‌తో సహా, వాళ్ల ఎప్పుడు కొన్నారనే దానిని గురించి వివరాలు కూడా ఇచ్చాను. ఎప్పుడు కొన్నారనే దానిపై స్పష్టంగా ఉదయ్ దినకర్ అయితే 30-07-2014 లో కొన్నారు. అదేవిధంగా 2015లో ఈయెక్క అటాచ్‌మెంటెడ్ రాక ముందే ఈ ఇష్యూ లేనప్పుడు ఈ యెక్క కంపెనీకి సంబంధించిన ప్రాపర్టీ కానటువంటిది, లీగల్‌గా వెరిఫై చేసి అగ్రిగోల్డ్‌కు ఎక్కడా కనెక్టివిటీ లేనటువంటిది కొన్నామని స్పష్టంగా సభలో తీసుకు వచ్చాను. చూపెట్టమన్నాను. ఛాలెంజ్ చేశాను, అవసరమైతే నీవు రాజకీయాల్లో తప్పకో నేను తప్పకుంటానని ఛాలెంజ్ చేశాను అధ్యక్షా..

(అధికారపక్ష సభ్యులు షేం.. షేం... అన్నారు. )

మళ్లా ఏవిధంగా తీసుకువస్తారు అధ్యక్షా.. ఒక అవినీతి పత్రిక ఉందని అధ్యక్షా సభలో ఏది పడితే అది ఆ అవినీతి పత్రిక రాయించి ఇది సభ దృష్టికి తీసుకురావడం న్యాయమా అధ్యక్షా మీరు చెప్పండి ఆ గౌరవ సభ్యులకు.. నిన్న కూడా అధ్యక్షా.. ధర్మశ్రీ గారిది ఒక అవాస్తవం అధ్యక్షా. ఎందుకంటే అగ్రిగోల్డ్‌ను నేను ఛాలెంజ్ చేశాను. ఛాలెంజ్ నుండి పారిపోయినటవంటి జగన్మోహన్ రెడ్డి మళ్లా ఈరోజు.. తీసుకువస్తుంటే.. ఎంతసేపటికీ బురదచల్లే కార్యక్రమం తప్ప... వాస్తవం ఉంటే రెడీ.. అయామ్ రెడీ టు రిజైన్.. యూ ఆర్ రెడీ టు రిజైన్... ఛాలెంజ్.. అధ్యక్షా నేను అది కూడా చేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు షేం.. షేం... అన్నారు. )

ఎలాగు వచ్చింది నిన్న మీరు నాకు అవకాశం వచ్చింది.. నిన్న మీరు నాకు అవకాశం ఇవ్వలేదు. నిన్న ధర్మశ్రీ గారిది మాట్లాడారు. ధర్మశ్రీ గారిది మాట్లాడుతున్నప్పుడు రిలయబల్ కానప్పుడు నేను కూడా మీకు ... అధ్యక్షా సాక్షి పత్రికలో (పత్రికను సభాపతి గారికి చూపిస్తూ ) ధర్మశ్రీ ఉదంతాన్ని బయట పెట్టిన జగన్.. అంట.. అధ్యక్షా.. ఉదంతాన్ని బయట పెట్టారంట. అంటే వాస్తవాలను కప్పిపుచ్చడమో లేకపోతే అవాస్తవాలను రోజు తన అవినీతి పత్రికలో రోజు ప్రచురించడం దానిని అసెంబ్లీలోకి తీసుకు రావడం.

అధ్యక్షా జీ.వో కూడా చాలా క్లారిటీగా ఉంది, నేను జీ.వోను కూడా తీసుకువచ్చాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు టాపిక్ డైవర్ట్ అవుతుంది సార్ అన్నారు. )

జీ.వో కాపీని కూడా తీసుకు వచ్చాను. వినాలి, వినే ఓపిక లేకపోతే మేమేమి చేయలేము. అధ్యక్షా.. together not exceeding Rs.1,50,000/- per family. నేను చాలా స్పష్టంగా ధర్మశ్రీ గురించి చెప్పాను. ఈరోజుకు కూడా నేను ఏదైతే అసెంబ్లీలో చెప్పానో నేను చెప్పిన దానికి కట్టుబడుతున్నాను.

**12.40 PM.**

ఈరోజుకి కూడా, అసెంబ్లీలో ఏదైతే చెప్పానో దానికి నేను కట్టుబడుతున్నాను. నేను చెప్పిన దాంట్లో తప్పుంటే రాజకీయల్లోంచి తప్పుకుంటాను. ఆయన చెప్పిన దాంట్లో తప్పుంటే ఆయన్ని రాజకీయాల్లోంచి తప్పుకోమనండి. ఎందుకంటే అధ్యక్షా, సాక్షి పత్రికలో ప్రచురించడం ఒకటే కాదు, ఈరోజున అధ్యక్షా, ధర్మశ్రీ గారు, వారి భార్య, ఇద్దరూ ఒక ఫ్యామ్లీ. ఒకే రేషన్ కార్డు నెంబరు. తేదిః27.9.2007న 49 సెంట్లుకు ట్ఛిజ్ఞా ౌజ జజ్ఞీ్ఛుఛ్ఛి రూ.14,000లు అయితే రూ.35,000లు తీసుకున్నారు.

(ఈ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇది అగ్రిగోల్డ్ మీద చర్చ సర్ అని అన్నారు)

అంటే, ఒక ప్రజా ప్రతినిధిగా ఉండి, ఇక్కడొక డీవియేషన్. ఎకరానికి రూ.14,000లు scale of finance ఉంది. ఇక్కడ విజయలక్ష్మిగారి పేరుమీద 49 సెంట్లు పెట్టి, రూ.35,000లు తీసుకున్నారు, దీనికి వడ్డీతో రూ.70,000లు అయింది. అంటే 7 సంవత్సరాలు కట్టలేదు. ఒక ప్రజా ప్రతినిధిగా ఉండి, ఆవిధంగా అధ్యక్షా, దానికి కూడా మేము రెండు ఇన్‌స్టాల్‌మెంట్లు ఇప్పుడు కట్టాము. దానికి scale of finance ప్రకారం రూ.13,794 లు ఎలిజిబిలిటీ వచ్చింది. దానికి మొత్తం ఫ్యామ్లీ చూసుకుంటే రూ.1,36,938లు. అధ్యక్షా, ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, నిన్న అంతా సాక్షి చానల్‌లో కావొచ్చు, వాళ్ల పార్టీ సభ్యులు కావచ్చు, 24 hourటరన్ చేశారు.

అధ్యక్షా, రెండవది ధర్మశ్రీ గారి పేరు మీద. అంటే గౌరవ ప్రతిపక్ష నాయకులుగారు కూడా ఇక్కడ తెలుసుకోవలసిన అంశం ఒకటి ఉంది. ధర్మశ్రీ గారి పేరు మీద రూ.50,000లు తీసుకున్నారు.

(ఈ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇది అగ్రిగోల్డ్ మీద చర్చ సర్ అని అన్నారు)

తేదిః09.02.2013న రూ.50,000లు తీసుకున్నారు. ఒక సంవత్సరంలో రూ. 50,000 లోపున్నా, రూ.1,00,000 లు లోపు ఉన్నా వడ్డీ లేదు. జగన్మోహన్‌రెడ్డిగారు అదీ కూడా తెలుసుకోకుండా వడ్డీ పడింది అని నిన్న అన్నారు. లక్ష రూపాయలలోపు సకాలంలో చెల్లించిన వారికి వడ్డీ లేదని తెలిసి, వడ్డీ కూడా వచ్చిందనేది నిన్న చెప్పడం జరిగింది.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు టాపిక్ డైవర్ట్ అవుతోందని అన్నారు.)

మూడవది. ఇక్కడ ఎకరాలు 4.59 సెంట్లు పెట్టారు. ఎకరాలు 4.59 సెంట్లు పెడితే ఎలిజిబిలిటీ రూ.70,680లు ఉండగా, రూ.3,00,000లు తీసుకున్నారు. రూ.3,00,000లు తీసుకుంటే ఈ మొత్తం మీద వారూ, వారి భార్య ఇద్దరే. ఒకే రేషన్ కార్డు. ముగ్గురూ మూడు లోన్లు. ఒకటే ఫ్యామిలీ. Family concerned G.O. ఉంది. ఒక ఫ్యామిలీకి రూ.1,50,000లు అని G.O. issue చేశాము.

అధ్యక్షా, మొదటిది రూ.35,000లు, రెండవది రూ.35,000లు సకాలంలో కట్టలేదు కాబట్టి, అది వడ్డీతో రూ.70,382లు అయింది. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరం) వినాలి.. మీరు అవాస్తవాలు చెప్పడం కాదు. మీరు వాస్తవాలు వినండి.. నేను చాలెంజ్ చేస్తున్నాను. దేనికైనా రెడీ. I am ready to resign. Are you ready to resign?

**MR SPEAKER:** Minister garu, please address the Chair.

(ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరం)

**శ్రీ పత్తిపాటి పుల్లారావు:** అధ్యక్షా, ఇప్పుడు అవాస్తవాలు చెప్పి, నామీద బురద జల్లాలని చూస్తే, ఆ బురద (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీకు పడుతుంది తప్ప నాకెప్పటికీ పడదు. నా జీవితం అది కాదు, మీ జీవితం అది. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు టేబుల్స్‌ను చరిచారు) అదేవిధంగా, వారి భార్య పేరు మీద రూ.35,000లు తీసుకున్నారు. ఏడేళ్లు కట్టలేదు. ఏడేళ్లు కట్టకపోతే అది రూ. 70,382లు అయింది. రెండవది, 2013వ సంవత్సరంలో రూ.50,000లు తీసుకున్నారు. అది వడ్డీ లేని రుణం. చంద్రబాబునాయుడిగారి దయవల్ల అది వడ్డీ లేని రుణం. సకాలంలో రుణ మాఫీ పథకం వచ్చింది కాబట్టి, దానికి వడ్డీ యాడ్ కాలేదు. మూడవది, రూ.70,680లు ఎలిజిబిలిటీ ఉంటే, రూ.3,00,000లు తీసుకున్నారు. దానికింద ఎలిజిబిలిటీ రూ.3,10,458లు వడ్డీ అయితే, మొత్తం కలిసి scale of finance లో చూస్తే, మూడింటికీ కలిపి, మొదటి రూ.35,000లకు రూ.13,794.87 పైసలు, రెండవది రూ.50,000లు, మూడవది రూ.73,143లు. మొత్తం కలిసి రూ.1,36, 938లు.

అధ్యక్షా, రెండు ఇన్‌స్టాల్‌మెంట్లు వేశాం. మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ కింద మూడు ఖాతాలకు రూ.27,387లు వేశాము. రెండవది మళ్లీ రూ.27,387లు వేశాము. అంటే ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే, నిన్న అన్ని చానల్స్‌లో వ్యవసాయ మంత్రి ఏదో తప్పు చెప్పారు, సభకు తప్పుడు సమాచారం ఇచ్చారు, క్షమాపణ చెప్పాలి, నిన్న రోజంతా రన్ చేశారు. అందుకని నేను చెబుతున్నాను.

ఇదే కాదు అధ్యక్షా, అగ్రిగోల్డ్‌కు సంబంధించి నేను ఇప్పుడు కూడా నా మాటకు కట్టుబడి ఉంటున్నాను. I am challenging. ఎక్కడైనా ఉంటే ఆ related చూపించండి. I am ready to resign. (అధికార పార్టీ సభ్యులు టేబుల్స్‌ను చరిచారు.)

**మిస్టర్ స్పీకర్:** జగన్మోహన్‌రెడ్డిగారు.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు తమ చేతిలో కొన్ని ఫొటోలు చూపిస్తూ, మంత్రిగారు అడిగిన దానికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలంటూ అభ్యంతరం తెలియజేస్తూ, సాక్ష్యాలు చూపించాలని అన్నారు)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి :** అధ్యక్షా, ఈ టాపిక్ లోనుంచి ఆ టాపిక్‌లోకి పోతే అగ్రిగోల్డ్ బాధితులకు అన్యాయం జరుగుతుంది కాబట్టి ఆ టాపిక్‌లోకి పోవడం లేదు. (గౌరవ మంత్రి శ్రీ పత్తిపాటి పుల్లారావుగారినుద్దేశించి) ఆయన చెప్పిన ప్రస్తావనకు సంబంధించి ధర్మశ్రీగారే ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి పూర్తిగా క్లారిటీ ఇస్తారు. ఈ టాపిక్‌లోకి పోతే సాక్షాత్తు, మంత్రిగారే ఇంతకుముందు 2014, 2015లో కొనుగోలు చేసినట్లు ఆయనే చెప్పారు. 2015లో కొనుగోలు చేసినట్లు ఆయన నోటిలోనుంచే వస్తోన్న పరిస్థితి. తేదీ:24.12.2014లో అగ్రి గోల్డ్ మీద కేసులు కూడా నమోదు అయిన పరిస్థితి కూడ. ఇంతకుముందే చంద్రబాబునాయుడుగారు కేసులు ఎప్పుడు నమోదయ్యాయని చెప్పుకుంటూ వచ్చినప్పుడు డేట్లు కూడా ఇచ్చారు.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు తమ చేతిలో కొన్ని ఫొటోలు చూపిస్తూ, మంత్రిగారు అడిగిన దానికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలంటూ అభ్యంతరం తెలియజేస్తూ, సాక్ష్యాలు చూపించాలని అన్నారు)

మరి కేసులు నమోదు అయిన తర్వాతనే మంత్రిగారి భార్య వెంకాయమ్మగారు, తక్కువ రేటుకు అగ్రిగోల్డ్ వాళ్లు దివాకర్ అనే వ్యక్తికి GPA ఇస్తే, దివాకర్‌గారు రిజిస్ట్రేషన్ చేశారు. దివాకర్‌గారు అగ్రి గోల్డ్ ఛైర్మన్ గారి బంధువు. ఆయన ప్రాపర్టీస్ మేనేజ్ చేస్తూ ఉంటారు. ఇవన్నీ కూడా లాస్ట్ సభలోనే దృష్టికి తీసుకొచ్చాం. యాక్షన్ తీసుకుంటారో తీసుకోరో మీ ఇష్టం. ఇటువంటిదే తిరుపతిలో ఒక ఘటన జరిగింది.

(ఈ సందర్భంలో గౌరవ మంత్రిగారు పత్తిపాటి పుల్లారావుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు తమ చేతిలో కొన్ని ఫోటోలు చూపిస్తూ, మంత్రిగారు అడిగిన దానికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సమాధానం చెప్పాలంటూ అభ్యంతరం తెలియజేస్తూ, సాక్ష్యాలు చూపించాలని అన్నారు)

**మిస్టర్ స్పీకర్:** One minute, దయచేసి కూర్చోండి.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి :** సీతారాం గారు, వెంకటాద్రి హోటల్స్ అని 1.03 ఎకరాలు అగ్రిగోల్డ్ కంపెనీకి సంబంధించిన ప్రోపర్టీస్ దాదాపుగా రూ.14 కోట్లకు అమ్మేసిన పరిస్థితిని కూడా నిరుటి సభలోనే తీసుకొచ్చాము. యాక్షన్ తీసుకుంటారో లేదో అది మీ ఇష్టానికే విడిచిపెడుతున్నాము. చివరిగా, సీతారాం గారు ఈ సంవత్సరం కూడా, ఒకవైపున ఇది జరుగుతూ ఉండగానే సీతారాం గారి భార్య అవ్వా పుష్పలత, ఈవిడ సీతారాం గారి భార్య. ఈవిడ కూడా 31.78 ఎకరాలు బ్రహ్మంగారి మఠంలో భూములు అమ్మారు. ఈ మధ్యనే సీతారాం గారి కూతురు అవ్వా సింబజ అనే పాప 8 ఎకరాలు బ్రహ్మంగారి మఠంలో భూమిని అమ్మారు. తేది:18.08.2016లో.. (మైకు కట్ చేయబడింది.)

(ఈ సందర్భంలో గౌరవ మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

**మిస్టర్ స్పీకర్:** మినిష్టరుగారు.

**శ్రీ కె. అచ్చెన్నాయుడు:** అధ్యక్షా, మీరు కూడా మా rescue కు రావాలి. ఎవరిమీదపడితే వారిమీద ఆరోపణ చేయడం, బురద చల్లడం అలవాటైపోయింది. నేను మాట్లాడకూడదు. (ఆవేశాన్ని దిగమింగుకుంటూ) నాకు వచ్చేస్తుంది గాని, మాట్లాడకూడదని, గౌరవంగా మాట్లాడుతున్నాను. గతంలో హైదరాబాదు శాసనసభలో కూడా సహచర మంత్రివర్యులు పుల్లారావుగారి మీద నేరుగా ఒక ఆరోపణ చేస్తే, ఆరోజు కూడా చాలెంజ్ చేశాము అధ్యక్షా. చాలెంజ్‌కు నిలబడనటువంటి వ్యక్తిని ఏమి అనాలో నాకు అర్థం కావడం లేదు. ఈరోజు కూడా మీరు మాట్లాడించాలంటే మా rescue కు రావాలి. ఒక గౌరవ మంత్రిగారి మీద అన్యాయంగా ఒక ఆరోపణ చేసేటప్పుడు ఆ మంత్రి సభలోనే చాలెంజ్ చేశారు.

12.50 pm

(అప్పటికే వారి వారి స్థానాల్లో లేచి నిలబడివున్న పలువురు అధికారపక్ష సభ్యులు తెలుపుతున్న అభ్యంతరాలతో సభకు తీవ్ర అంతరాయం కలుగసాగింది)

పుల్లారావు గారు మాట్లాడుతూ 'మా ఆవిడ పేరుతో ఉన్నటువంటి భూమికి, అగ్రిగోల్డ్‌కి వెతికి వెతికి ఎక్కడైనా సరే చిన్న లింకుంటే నాకు చూపించండి. నేను వెంటనే నా పదవికి రాజీనామా చేస్తాను, లేకపోతే నువ్వు రాజీనమా చెయ్యి' అని ఇంత బహిరంగంగా ఈ సభలో ఛాలెంజ్ చేస్తే, దాన్ని స్వీకరించకుండా మళ్ళీ ఏదో ఒకటి మాట్లాడుతుంటే ఏమనాలి? (షేమ్ అంటూ బిగ్గరగా అధికారపక్ష సభ్యులు అన్నారు) ఏమనాలి చెప్పండి? ప్రజలు ఒకసారి అర్థం చేసుకోవాలి. అలవాటయ్యింది. ప్రతిపక్షనాయకుడు కాబట్టి, మైకు దొరికితే ఏదిపడితే అది మాట్లాడడం, ఎవరిమీద పడితే వాళ్ళమీద ఆరోపణలు చేయడం అలవాటయిపోయింది. ఇదే ఉదాహరణ. దీన్ని consideration లోకి తీసుకెళ్ళండి.

ఆయన మాట్లాడాలంటే, ఏదైతే పుల్లారావు గారు ఛాలెంజ్ చేశారో, ఆ ఛాలెంజ్‌ని స్వీకరించకపోతే, ఆయన్ను అసలు ఏమనాలో నాకర్థం కావడం లేదు. స్వీకరించకపోతే, నువ్వు పూర్తిగా ఈ సభలో ఉండడానికి కూడా అర్హత లేదు. అర్హత లేదు అధ్యక్షా. అర్హత లేదు. ఇదేదో సీక్రెట్‌గా కాదు. ఇదేదో ఇద్దరి మధ్యన కాదు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ ద్వారా 5 కోట్ల మంది సమక్షంలో ఒక సభ్యుడి మీద తప్పుడు ఆరోపణలు. ఏదో తెలియకుండా ఒకసారి చేస్తే, ఏదో తెలియకుండా జరిగిందనుకోవచ్చు. గత శాసనసభలో చేశావు. ఆరోజు ఛాలెంజ్ చేశాం. మళ్ళీ *** లేకుండా ఈరోజు శాసనసభలో కూడా నువ్వు ఛాలెంజ్‌కి నిలబడకపోతే, నిన్నేమనాలి. నువ్వు చెప్పినవన్నీ కూడా పచ్చి ***. ఎవరిమీదైనా సరే బురద చల్లడం మీకు అలవాటయింది. ప్రతి ఒక్కరి పేరు తీసుకోవడం, అసత్యాలు ప్రసారం చేయడం అలవాటయింది. విజ్ఞులైనటువంటి ప్రజలు, ప్రతిపక్షనాయకుడు ఈరోజు ఈ ఛాలెంజ్‌కి స్వీకరించకపోతే, ఆయన్ను పూర్తిగా బహిష్కరించాలని నేను ఈ సందర్భంగా నేను కోరుతున్నాను.

(శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు తమకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

**శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు :** మరలా ఒకసారి అధ్యక్షా, ఇప్పుడు ఏదైతే ఆ 14 ఎకరాలకు సంబంధించి, పోయినసారి సభలో ఛాలెంజ్ ఇచ్చాను. మరలా తిరిగి ఇప్పుడు ఒక క్లారిటీ ఇస్తున్నాను. 'కొనకల్లు ఉదయ దినకరన్' అని వారు చెప్పారు. ఉదయ దినకరన్ 31.07.2014లో కొనుక్కున్నారు. వారు గతంలో హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకులో పనిచేయడం జరిగింది. తరువాత ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ బ్యాంకులో పనిచేశారు. తరువాత, వైఫ్ కూడా విజయవాడ శాతవాహన కాలేజి, ఎయిడెడ్ ఎంప్లాయ్‌గా పనిచేస్తున్నారు. ఎందుకంటే, వారు బంధువు అని చెప్పారు. వారి వైఫ్‌గానీ, వారు గానీ పనిచేసినటువంటిది. ఆ ఉదయ దినకరన్‌కి రూ.10,85,000/– శాలరీ తీసుకొని పనిచేస్తున్నట్లు, ఇన్‌కంట్యాక్స్ రిటర్న్స్ కూడా నేను పోయినసారి సభ దృష్టికి తీసుకువచ్చాను. అదేవిధంగా వాళ్ళు అమ్మినటువంటిది కూడా ఇన్‌కంట్యాక్స్ రిటర్న్స్‌లో చూపించారు. ఏదైతే వారు కొన్నారో చూపెట్టారు. అమ్మినటువంటిది చూపెట్టారు. ఆ ఎవిడెన్సుని కూడా నేను సభ దృష్టికి తెచ్చాను.

***Expunged as ordered by the Chair

ఒక్కరిది కాదు అధ్యక్షా, ఇది ముగ్గురిది. రెండవ అతను మంత్రి ప్రగడ విజయకుమార్. రెండెకరాల అరపై సెంట్లు ఒకటి. 57 సెంట్లు ఒకటి. 28.02.2010 వాళ్ళు కొనుక్కున్నారు. అధ్యక్షా, 2010 సంవత్సరంలో కొనుక్కొని, 2015 జనవరిలో రిజిస్టర్ చేశారు. 2010లో వారు కొనుక్కొని వచ్చేటప్పటికి 2015లో మూడవది, కంపెనీ తరపున డైరెక్టరుగా 15వ సంవత్సరంలో చేరారు. తరువాత బండ్ల శ్రీనివాస రావు. 5 ఎకరాల 40 సెంట్లు. ఇది పదిహేడు నాలుగున కొన్నారు. వాళ్ళు మాకు రిజిస్టర్ చేసింది 31.01.2014. గుంటూరులో కాటన్, చిల్లీస్ కమీషన్ ఏజెంటు. ఇన్‌కంట్యాక్స్ రిటర్న్‌లో కూడా స్పష్టంగా వేశారు. అంటే, అగ్రిగోల్డ్ సంబంధం లేదనేదానికి తిరిగి మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

దీనిమీద నాకేమీ అభ్యంతరం లేదు. జగన్మోహన్ రెడ్డి లాగా సిబిఐ నిర్ధారణ చేసినా కూడా, ఇంకా నా దగ్గర ఏమీ లేదు. 10% ఇవ్వండి అని మాట్లాడుతున్నారు. (షేమ్ అంటూ బిగ్గరగా అధికారపక్ష సభ్యులు అన్నారు) సీబిఐ నిర్ధారణ చేసిన దానిని కాదన్నటువంటి జగన్మోహన్ రెడ్డి. ప్రజలేమో లక్ష కోట్లు అంటున్నారు. సీబిఐ 43000 కోట్లు అధికారికంగా నిర్ధారణ చేసినా కూడా, నాదగ్గరేమీ లేదు, పది పర్సెంట్ నాకివ్వండి, మొత్తం రాసిస్తానన్నటువంటి జగన్మోహన్‌రెడ్డి, అవాస్తవాలు, అసత్యాలు చెప్పడానికే ఉన్నాడు అధ్యక్షా. నేనిప్పుడు కూడా చెప్తున్నాను. నాకేమి అభ్యంతరం లేదు. పదే, పదే సభ దృష్టికి తీసుకువచ్చి, నాకున్న ప్రతిష్టని దెబ్బదీయాలనే ఒక కుట్ర జగన్మోహన్ రెడ్డి గారు, ఆ పత్రిక చేస్తూ ఉంది కాబట్టి, ఇప్పుడైనా నేను ఛాలెంజ్ చేసిన దానికి కట్టుపడమనండి, లేని పక్షంలో దీనిపై నిజాలు తేల్చడానికి హౌస్ కమిటీ వేసినా కూడా నాకేం అభ్యంతరం లేదు. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

**మిస్టర్ స్పీకర్ :** జగన్మోహన్ రెడ్డి గారూ.

(ఆ సందర్భంలో అధికారపక్ష సభ్యులు పెద్దగా అరుస్తూ తమ నిరసనను తెలియజేశారు)

(శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు తమకు మైకివ్వాల్సిందిగా గౌరవ సభాపతి కోరారు)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** అధ్యక్షా, మంత్రి గారు... (మైకు నిలుపుదల చేయబడింది).

**మిస్టర్ స్పీకర్ :** మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్.

(శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులకు మైకు ఇవ్వబడింది)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** (మైకు లేకుండా) ఏమిటి అధ్యక్షా, ఇది. మైకు కూడా ఇవ్వకపోతే ఎలా?

**శ్రీ యనమల రామకృష్ణుడు :** అధ్యక్షా, ఒక ఇష్యూ మీద ఛాలెంజ్, ప్రతి ఛాలెంజ్... సరే ఛాలెంజ్ వచ్చింది గానీ, ప్రతి ఛాలెంజ్ రాలేదు. సరే, వచ్చినప్పటికీ కూడా మంత్రిగారు స్వయాన ఆయన క్లారిఫికేషన్ ఇచ్చారు. క్లారిఫికేషన్ ఇవ్వడమే కాకుండా, నేను ఛాలెంజ్ చేస్తాను, నిరూపించండి అని ఛాలెంజ్ చేశారు. ప్రతిపక్షనాయకుడు కామ్‌గా ఇంకో ఇష్యూకి వెళ్ళిపోతున్నాడు. ఇక్కడ అది కాదు. మంత్రిగారే స్వయంగా 'హౌస్ కమిటీ వెయ్యండి. దీనిలో వాస్తవాలు ఏంటో తెలియాలి' అన్నప్పుడు, ప్రతిపక్ష నాయకుడు ఏమంటారు? దీనికి ఔనా! కాదా! అనేటువంటిది చెప్పాలి కదా.

(మాకు మైకు ఇస్తే కదా అని ప్రతిపక్ష సభ్యులు వారి స్థానాల్లో కూర్చుని ఉండి మంత్రిగారితో అన్నారు)

మైకిస్తారు. ఇప్పుడు మైకిస్తారు. 'వెయ్యండి, వెయ్యండి అని అనాలి' కదా ఆయన. వెయ్యండి, నేను నిరూపిస్తాను అని ఆయన అనాలి. కానీ, వెయ్యండి నేను నిరూపిస్తాను అని అనడం లేదు. ముందు అది ఏమిటో తేలిన తరువాత next subject కు వెళ్తే బాగుంటుంది.

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి మైకు కనెక్ట్ చేయబడింది)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన ఈ ఉదయ్ దినకరన్ హాయ్‌ల్యాండ్‌లో సిఈఓ గానూ, హాయ్‌ల్యాండ్‌లో డైరెక్టరు గానూ ఉన్నారు.

(ఆ సందర్భంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య జరిగిన వాద, ప్రతివాదాలతో సభకు అంతరాయం కలిగింది)

ఆ తరువాత మంత్రిగారి ఇష్టం. చంద్రబాబునాయుడుగారి ఇష్టం. ఎంక్వైరీ వేస్తారా? ఎంక్వైరీ లేదా? ఏరకమైన ఎంక్వైరీ... హాయ్‌ల్యాండ్ అనేది ఎవరిదో కూడా అందరికీ తెలుసు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య జరిగిన వాద, ప్రతివాదాలతో సభకు అంతరాయం కలుగసాగింది)

అధ్యక్షా, నేను ఇక్కడ ఒక్కటి చెప్పదలచుకున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** ఎస్. జగన్మోహన్ రెడ్డి గారూ.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** అధ్యక్షా, ఇక్కడ మనం ఆలోచన చేయాల్సింది ఒక్కటి. ఒకటే అధ్యక్షా, ఇక్కడ నేను అడిగేది. ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందడుగులు వేస్తే న్యాయం జరుగుతుందన్నది మాత్రం నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, నేనిక్కడ ఒకటి అడుగుతున్నాను. ఆక్షన్‌లో హాయ్‌ల్యాండ్‌కు సంబంధించిన...

**మిస్టర్ స్పీకర్ :** జగన్మోహన్ రెడ్డి గారూ, ఇదీ...

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** హాయ్‌ల్యాండుకు సంబంధించిన భూములు ఎందుకు ఆక్షన్‌కు రావడం లేదు.

**మిస్టర్ స్పీకర్ :** జగన్మోహన్ రెడ్డి గారూ, మినిస్టర్...

(మైకు నిలుపుదల చేయబడింది)

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మైకు కట్ చేయడంపై 'మళ్ళీ మైకు కట్' అంటూ తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు)

వినండీ, Legislative Affairs Minister issue raise చేశారు. మీరు మాట్లాడండి. దీనికి సమాధానం చెప్పి, మాట్లాడడం బాగుంటుందని వారి ఉద్దేశం.

(బిజెపి శాసనసభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు తమకు మైకివ్వాల్సిందిగా కోరారు)

(బిజెపి శాసనసభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారికి మైకు కనెక్ట్ చేయబడింది)

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు వ్యక్తం చేయబడ్డాయి)

please, wait, let the issue come to conclusion.

**శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు :** అధ్యక్షా, ప్రతిపక్ష నేత తప్పనిసరిగా ఛాలెంజ్ తీసుకుంటారని మేమనుకుంటున్నాము. మేము తీసుకునేటప్పుడు.., దానికి మీరు సమాధానం చెప్పాలి. మంత్రివర్యులు హౌస్ కమిటీ వేయమని చెప్పారు. వారు కూడా ఏదో ఒకటి చెప్పాలి కదా. అంతేగానీ, ఇదొక అలవాటయిపోయింది. నిన్న, ధర్మశ్రీ గారు చేసిన స్టేట్‌మెంట్ టి.వి.లో పదే పదే చూపించిన మూలానే, నేనూ అది వాస్తవమేమో అని నమ్మి, ఇవాళ

ప్రొద్దుటే మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారిని అడగడం జరిగింది. అంటే, అవాస్తవాలని వాస్తవంగా చిత్రీకరించడంలో ఆ సాక్షి ఛానల్, ఆ సాక్షి పేపరు కూడా ఎంత బ్రహ్మాండంగా తీసుకెళుతోందనేది మనం ఆలోచించవలసిన విషయం. అధ్యక్షా, అవాస్తవాలను చూపించడాన్ని మనం నిరోధించకపోతే, పబ్లిక్‌కి ఒక రాంగ్ మెస్సేజ్ వెళ్తుంది. అందుకు చాలా జాగ్రత్త వహించాల్సిందిగా నేను కోరుతున్నాను.

**1.00 pm**

ఏది ఏమైనప్పటికీ, ఇప్పటివరకు అగ్రిగోల్డ్ విషయంలో ప్రత్తిపాటి పుల్లారావు గారి మీద చాలాసార్లు ఇదివరకు శాసనసభలో కూడా ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) ఆరోపణలు చేయడం జరిగింది. ఇప్పుడు కూడా చేస్తున్నారు. వారు ఛాలెంజ్ చేశారు. ఆ ఛాలెంజ్‌ను స్వీకరించాల్సిన ధర్మం, నీతి, నిజాయితీ గనుక మీకు ఉంటే ఆ ఛాలెంజ్‌ను మీరు స్వీకరించాల్సిందిగా నేను కోరుతున్నాను.

(సభ గందరగోళం మధ్య శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారి ప్రసంగం సాగింది)

నేనేగనుక మీ స్థానంలో ఉంటే తప్పనిసరిగా నేను ఆ ఛాలెంజ్‌ను తీసుకుంటాను. పిరికివాళ్ల లాగా పారిపోవడం ఎందుకు? ఆ ఛాలెంజ్‌ను తీసుకోవాలి. తీసుకోవలసిందిగా నేను కోరుతున్నాను.

(ఈ సందర్భంగా 'భజన పార్టీ' అని పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి అన్నారు)

మీకు దమ్మూ, ధైర్యం, నీతి, నిజాయితీ ఏమాత్రం గనుక ఉంటే మీరు ఛాలెంజ్‌ను తీసుకోలసిందిగా నేను కోరుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

(ఈ సందర్భంలో ఆర్థిక, శాసన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని అడిగారు)

**శ్రీ యనమల రామకృష్ణుడు :** అధ్యక్షా, ఈ కాంటెక్స్ట్ చూస్తే, మంత్రి గారు ఛాలెంజ్ చేసిన తరువాత ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) ఏమీ మాట్లాడటం లేదు. విష్ణుకుమార్ రాజు చాలా ధైర్యంగా ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) ఒప్పుకుంటారని చెబుతున్నారు. కానీ ఆయన మనస్సులో భయం ఉంది. ఆయన

మనస్సులో భయం ఉంది కాబట్టి ఆయన ఏమీ మాట్లాడటం లేదు, ప్రూవ్ చేయలేదు. ఇక్కడ ఒక్కటే క్లారిఫికేషన్. కేబినెట్‌లో ఉండి ఒక మంత్రి గారు ఛాలెంజ్ చేసిన తరువాత దానిని అంగీకరించకపోతే తప్పును ఒప్పుకున్నట్లే. రేపు House Committee వేస్తే, రిప్లై ముఖ్యమంత్రి గారు చెబుతారు కాబట్టి ఏమి చేయాలో చెబుతారు. కమిటీ గాని వేస్తే ప్రతిపక్షనాయకుడు చెప్పిన విషయం ప్రూవ్ కాకపోయినట్లైతే ఆయన ఈ సభలో ఉండడానికి వీల్లేదు అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నెంబర్ టూ అధ్యక్షా, ఒకవేళ మంత్రి గారు ఇచ్చిన ఛాలెంజ్ ప్రకారం మంత్రి గారిది తప్పు గానీ ఉంటే ఈయన కూడా సభలో ఉండడానికి వీల్లేదు అధ్యక్షా. ఈ రెండూ సమానమే. దానికి ఒప్పుకుంటారా అని ప్రతిపక్షనాయకుడిని అడుగుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభలో గందరగోళం నెలకొంది)

అంత గ్లేరింగ్‌గా ఒక ఛాలెంజ్‌ని మంత్రి గారు కేబినెట్ తరపున విసిరిన తరువాత ఈ కాంటెక్స్ ఇష్యూలో ఏ ఎంక్వైరీ చేయడానికైనా Government ready గా ఉంది. House Committee వేయాలంటే House Committee వేస్తారు, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతారు. దీనికి ప్రతిపక్ష నాయకుడిగా సమాధానం ఏమని అడుగుతుంటే మాట్లాడకుండా తప్పించుకొని పోతున్నారంటే మీరు చేసే allegations.. ఈ allegation నే కాదు, ఏ allegation లో కూడా వాస్తవాలు ఉండటం లేదని చాలా స్పష్టంగా ఉంది. ఒక పేపర్‌ను అడ్డుపెట్టుకొని ఈవిధంగా చేయడమన్నది కరెక్ట్ కాదు. కమిటీ వేస్తే, కమిటి తప్పకుండా ఆ పేపర్‌ను కూడా interrogate చేస్తుంది.

(తమ నాయకుడు మాట్లాటడానికి మైక్ ఇవ్వాలని వెల్‌లో, పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతి గారిని కోరుతూ సభకు అంతరాయం కల్గించసాగారు)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** అధ్యక్షా, House Committee .. రకరకాల గురించి మాట్లాడారు.

(ఈ సమయంలో వెల్‌లో, పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్లారు)

ఆ House Committee లో ఏమవుతుంది. Privileges Committee మాదిరిగానే ఉంటుంది. ఏడు మంది సభ్యులున్న Privileges Committee లో ఆరుమంది వాళ్లవాళ్లే (అధికారపక్ష సభ్యులను ఉద్దేశించి). House Committee కూడా అదే తీరులోనే జరుగుతుంది.

('మంత్రి గారు అడిగిన దానికి సమాధానం చెప్పు' అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

ఉండేది అధికారపక్షం, ప్రతిపక్షం. వాళ్ల ఇష్టమొచ్చినట్లు జరుగుతుంది. Judicial Enquiry వేయండి.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

Judicial Enquiry with a sitting Judge చేత.. మేము ఒకటే చెబుతున్నాం, రెండవసారి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాం. యాక్షన్ తీసుకుంటారా లేదా మీ ఇష్టం. ఇంకో విషయం..

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యులు తమ నాయకుడు మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని పోడియంలోకి వచ్చారు)

**మిస్టర్ స్పీకర్ :** అచ్చెన్నాయుడు గారు.

('మైక్ ఇస్తే చెబుతా' అని ప్రతిపక్ష నాయకుడు అన్నారు)

**SRI KINJARAPU ATCHANNAIDU :** Judicial Enquiry వేస్తారో, House Committee వేస్తారో మనందరం చర్చించిన తరువాత జరుగుతుంది.

(ఈ సందర్భంగా అధికార, విపక్ష సభ్యులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది)

నేను స్పష్టంగా ప్రతిపక్షనాయకుడికి అడుగుతున్నాను. గౌరవ మంత్రి గారు చేసిన ఛాలెంజ్‌కు మీరు అంగీకరిస్తున్నారో లేదో చెప్పాలి.

(అధికార, విపక్ష సభ్యుల సవాళ్లు, ప్రతి సవాళ్లతో శాసనసభ హోరెత్తింది)

దానికి సమాధానం చెప్పిన తరువాత ఏదైనా మాట్లాడడానికి మీకు అర్హత ఉంది. అది మాట్లాడకుండా వేరే విషయాలపై మాట్లాడడానికి అర్హత లేదు.

**మిస్టర్ స్పీకర్ :** మీరు (ప్రతిపక్షసభ్యులను ఉద్దేశించి) దయచేసి కూర్చోండి. సవాళ్లు, ప్రతి సవాళ్లు ఉన్నాయి. సమాధానం చెప్పమని అడుగుతున్నారు. మీరు సమాధానం చెప్పడం లేదు.

**శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు :** ఏమైనా సరే దమ్మనేది ఉంటే, చీము నెత్తురు ఉంటే మంత్రి పుల్లారావు చేసిన ఛాలెంజ్‌ను ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) స్వీకరించాలి.

(సభ గందరగోళం మధ్య మంత్రి గారి ప్రసంగం సాగింది)

స్వీకరించకపోతే మీరే ఈ సభ నుంచి బహిష్కరించాల్సిన అవసరం ఉంది అధ్యక్షా.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఆ విషయం మాట్లాడకుండా ఆ కమిటీ వేయండని, ఈ కమిటీ వేయండని సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ముందు ఛాలెంజ్‌ను స్వీకరిస్తారో లేదో చెప్పమనండి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

తరువాత మిగతా విషయాలు మాట్లాడమని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్ :** దయచేసి కూర్చోండి. బుచ్చయ్య చౌదరి గారూ.

**శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి :** అధ్యక్షా, ఈరోజు ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఎన్టీ రామారావు గారిపై హిటాచీ పైప్స్ కుంభకోణంలో ఆరోపణలు చేసి కోర్టుకు వెళ్లి సాక్షం చెప్పడానికి భయపడి పారిపోయారు.

(INTERRUPTIONS CONTINUED)

ఈవాళ తండ్రికి తగ్గ తనయుడు జగన్మోహన్ రెడ్డి. తండ్రికి తగ్గ తనయుడుగా ఈవాళ పారిపోతున్నాడు. మంత్రి గారిపై ఆరోపణలు చేసి నిరూపించుకోలేని ఈ వ్యక్తి ఈవాళ సభలో ఎలా కూర్చుంటారు, ఎలా మాట్లాడతారు?

(మైక్ కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్ :** జగన్మోహన్ రెడ్డి గారూ.

(ప్రతిపక్ష నాయకుడికి మైక్ కనెక్ట్ చేయగానే పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు వారి వారి సీట్లకు పోసాగారు)

శ్రీ కాలవ శ్రీనివాసులు గారూ.

**శ్రీ కాలవ శ్రీనివాసులు :** అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు గానీ..

(తమ నాయకుడు మాట్లాడానికి మైక్ ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులు మరలా వెల్‌లో, పోడియంలోకి వచ్చి గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

ఆ ప్రతిపక్ష నాయకుడి సారథ్యంలో నడుస్తున్న అవినీతి విష పుత్రిక సాక్షి పత్రిక గానీ లేదా సాక్షి ఛానల్ గానీ పదే పదే ప్రభుత్వం మీద, ప్రభుత్వాధినేత మీద, అలాగే అధికార పార్టీ సభ్యుల మీద చివరికి సభాపతి గారైన మీమీద కూడా అనేక అవాస్తవాలు ప్రజలకు పంపే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో..

(సభ గందరగోళం మధ్య ప్రధాన సచేతక్ గారి ప్రసంగం సాగింది)

మొన్న చూశాం అధ్యక్షా, మహిళా పార్లమెంటు, భారతదేశం గర్వించేదగ్గ విధంగా మనం నిర్వహిస్తే దానిపై కూడా విషం కక్కి మీరు అనని మాటలు, చెప్పని విషయాలు పదే పదే చూపిస్తూ జాతీయ స్థాయిలో సభాపతి గారి స్థానానికి, అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అగౌరవం తీసుకొచ్చారు. కాబట్టి దయచేసి దాన్ని కూడా సభ్యుల కోసం మీరు ప్రదర్శించాలి.

(Interruptions continued)

అధ్యక్షా, ఒకసారి మిమ్ములను, గౌరవ ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయడానికి జరుగుతున్న కుట్రల్ని ప్రజలకు వివరించేవిధంగా మీరు దయచేసి National Women Parliament విషయాల్ని కూడా సభ్యులకు చూపించి వాళ్లను (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) కళ్లు తెరిపించాలి.

(YSRCP Members raised slogans ‘We want Judicial Enquiry’)

దీనిపై కఠిన చర్యలకు సభా సంఘాన్ని వేయాలని కూడా మేము విజ్ఞప్తి చేస్తున్నాం.

(Interruptions continued)

**MR.SPEAKER :** Please be seated. దయచేసి కూర్చోండి.

('రెండు చేతులు జోడించి నమస్కరిస్తున్నాం, దణ్ణం పెట్టి అడుగుతున్నాం, స్పీకర్ గారు మా నాయకుడు మాట్లాడడానికి మైక్ ఇవ్వండి' అని పోడియంలోనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు గౌరవ సభాపతితో అన్నారు)

Yes, Jagan Mohan Reddy garu. మీరు సమస్యను జటిలం చేస్తున్నారు. ఒక అంశంపైన మంత్రి గారిపై మీరు ఆరోపణను చేశారు. మంత్రి గారు ఒక సవాళును విసిరారు. దానికి అవునో, కాదో చెప్పి సబ్జెక్ట్‌లోకి వెళ్లండి.

('మాకు మైక్ ఇస్తేనా చెప్పేది' అని ప్రతిపక్ష నాయకుడు అన్నారు)

ఆరోపణను మీరు నిరూపించుకోవాలి కదా! ఆరోపణను నిరూపించుకోండి. తరువాత సబ్జెక్ట్‌లోకి వెళ్లండి.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీమతి వంగలపూడి అనిత తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

**శ్రీమతి వంగలపూడి అనిత(పాయకరావుపేట) :** ధన్యవాదాలు అధ్యక్షా. నాది ఒక చిన్న విన్నపం అధ్యక్షా.

(కొంతమంది ప్రధాన ప్రతిపక్ష సభ్యులు బీజేపి పార్టీ సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారి సీటు దగ్గరకు ఆవేశంగా వెళ్లడం కనిపించింది)

ఈ టైంలో మనకు అవకాశం వచ్చింది కాబట్టి నేనొక విషయాన్ని మీకు తెలియజేయాలనుకుంటున్నాను అధ్యక్షా.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మొన్న మహిళా అత్యాచారాలపై ఒక ప్రశ్న వచ్చినపుడు తమరి దృష్టికి తీసుకొచ్చాం అధ్యక్షా.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

ఈరోజు సందర్భం వచ్చింది. వీళ్ల (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) తాలూకు తప్పుడు ప్రచారాలు గానీ, తప్పుడు మాధ్యమాలు గానీ, ఎన్ని రకాలుగా అధికారపక్షం తాలూకు నీతిని, నిజాయితీని అసందర్భంగా, అక్రమాలకు పాల్పన్నట్లుగా చిత్రీకరించడం చూస్తుంటే నిజంగా చాలా బాధ అనిపిస్తుంది.

(సభ గందరగోళం మధ్య శ్రీమతి వంగలపూడి అనిత గారి ప్రసంగం సాగింది)

ఎందుకంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈరోజు చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రతి కార్యక్రమాన్ని కూడా వీళ్లు ఇలాగే తీసుకుంటున్నారు. మరొక చిన్న విన్నపం పవిత్ర సంగమం దగ్గర national level లో Women Parliament ప్రపంచానికి ఒక ధీటుగా మీరందరూ నిర్వహించాలని చూశారు అధ్యక్షా.

('వియ్ వాంట్ జుడీషియల్ ఎంక్వారీ' అని వెల్‌లో పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు గట్టిగా నినాదాలు చేయసాగారు)

మొన్న మూడు రోజుల పాటు అత్యంత ఘనంగా జరిగింది. అటువంటి టైంలో సభాపతి అయిన మీరిచ్చిన స్టేట్‌మెంట్‌ను కూడా వాళ్లు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) వక్రీకరించి cut and paste చేసి ఏదైతే మధ్యలో మాట్లాడారో దానిని social media లో పెట్టి, పత్రికల్లో రాసి తమరు మహిళలకు ఏదో వ్యతిరేకంగా మాట్లాడినట్లు చిత్రీకరించారు. అసలు ఆరోజు ఏం జరిగిందో మేము చూడాలి అధ్యక్షా.

**మ.01.10**

(అప్పటికే వెల్ మరియు పోడియం చుట్టుముట్టిన ప్రతిపక్షసభ్యులు వుయ్‌వాంట్ జ్యుడిషియల్ ఎంక్వైరీ అని నినాదాలు చేయసాగారు)

అసలు ఆరోజు ఏమి జరిగిందో మహిళా శాసనసభ్యులుగా మేమందరం కూడా చూడాలనుకుంటున్నాం. ప్రజలకి తెలియచెప్పాలి. ఎందుకనంటే మీరు అది ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దానిని తీసుకున్న తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా దానిమీద 33శాతం రిజర్వేషన్‌కి కూడా నేను కట్టుబడి ఉన్నాను. ఈరోజు అమ్మను గౌరవించే పవిత్రమైన స్థలం ఇది. మహిళలందర్నీ గౌరవించాలని నిర్మాణాత్మకమైన తీర్మానాన్ని ఇచ్చారు.

(వెల్ మరియు పోడియం చుట్టుముట్టిన ప్రతిపక్షసభ్యులు వుయ్‌వాంట్ జ్యుడిషియల్ ఎంక్వైరీ అని నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి..

**శ్రీమతి వంగలపూడి అనిత:** అటువంటి దానిమీద మీరు ప్రెస్‌మీట్ పెడితే, ఆ ప్రెస్‌మీట్‌ని కూడా వక్రీకరించారు. మేము డిమాండ్ చేస్తున్నాం. మహిళా శాసనసభ్యులం అందరం కూడా మేము డిమాండ్ చేసి అడుగుతున్నాం. దయచేసి ఆరోజు ఏమి జరిగిందో మీరు మాకు డిస్‌ప్లే చేసి చూపించాలి. ఇది ఒక ఉదాహరణ. వీళ్లు ఎన్ని రకాలుగా అబద్ధపు ప్రచారాల్ని వాళ్లు సాక్షి మీడియా ద్వారా చూపిస్తున్నారో, జనాలకి తెలియజెప్పాలంటే ఇది ఒక మాధ్యమం. దయచేసి ఈ వేదికను మాకు వినియోగించవలసిందిగా మిమ్మల్ని వేడుకుంటున్నాం.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి..

**శ్రీమతి వంగలపూడి అనిత:** ముఖ్యంగా ఈ సాక్షి పేపర్ ఏదైతే ఉందో దీనికి సంబంధించిన విషయాలన్నీ కూడా వక్రీకరించి రాస్తున్నారు. అదేవిధంగా ఆడవాళ్లమైన మహిళా శాసనసభ్యుల మీద కూడా ఇష్టానుసారంగా మాట్లాడుతూ రాస్తున్నారు. దీనిమీద కఠినమైన చర్యలు తీసుకోవాలి. ఇక్కడ మీరు ఏదైతే డిస్‌ప్లే చేశారో, అది ఏదైతే ఉందో, దాని నిజానిజాలు బయటపడాలి. దాని నిజానిజాలు బయటపడిన తరువాత ఈ సాక్షి మీడియా తాలుకా పెద్దని ఎవరైతే ఎడిటర్ ఉన్నారో వాళ్లని ఇక్కడికి పిలిపించి క్షమాపణ చెప్పించండి అని మేము ఈరోజు డిమాండ్ చేస్తున్నాం. ఎందుకంటే వీళ్లు చేసిన అక్రమాలన్నింటినీ కూడా కప్పిపుచ్చుకోవడానికి, అధికారపక్షం చేస్తున్న మంచి పనుల్ని వక్రీకరించి రాస్తున్నారు. సభాపతి అయిన మీ మాటలకే ఆరోజు cut & paste చేస్తే, ఇక మాలాంటి పరిస్థితి ఏమిటి? మాములు శాసనసభ్యులుగా మా పరిస్థితి ఏమిటి? దీనిమీద డిమాండ్ చేస్తున్నాం. దయచేసి అది డిస్‌ప్లే చేసి చూపించండి.

(నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** మినిష్టర్ అచ్చెన్నాయుడు గారు....

(నినాదాలు కొనసాగింపు)

**శ్రీ కె.అచ్చెన్నాయుడు:** అధ్యక్షా,

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి.. నా మాట వినండి. కూర్చోండి.

(నినాదాలు కొనసాగింపు)

**శ్రీ కె.అచ్చెన్నాయుడు:** అధ్యక్షా, చెప్పేది వినండి.... వినండి.. ఒక్క నిమిషం...

(వుయ్‌వాంట్ జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటూ నినాదాలతో ప్రతిపక్షసభ్యులు సభను హోరెత్తించారు)

మీరు వినండి. మీరు అన్నదానికి... అన్ని విషయాలు చెబుతాను, ఒక్క నిమిషం. వీళ్లు జ్యుడిషియల్ ఎంక్వైరీ అడుగుతున్నారు. ముందు జగన్మోహన్‌రెడ్డి గారికి నేనొక విషయాన్ని చెబుతున్నాను. జ్యుడిషియల్ ఎంక్వైరీ వెయ్యడానికి కూడా నాకు తెలిసి ఎటువంటి అభ్యంతరం లేదు. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు ముందు ఒప్పుకోవాలి. అందులో పుల్లారావు గారి తప్పుంటే ఈ శాసనసభకు శాశ్వతంగా రాకూడదు. ఒకవేళ ఆయన చేసిన ఛాలెంజ్ తప్పు అయితే జగన్మోహన్‌రెడ్డి ఈరోజు నుంచి శాసనసభకు రానని చెప్పి చెప్తే, ఏ ఎంక్వైరీ వెయ్యడానికైనా ఇబ్బంది లేదు.

(ప్రతిపక్షసభ్యులచే నినాదాలు, అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ముందు జగన్మోహన్‌రెడ్డి నోరు విప్పి నేను ఛాలెంజ్‌కి అంగీకరిస్తున్నాను. ఏ ఎంక్వైరీలోనైనా సరే పుల్లారావుగారు చేసినది వాస్తవం అయితే ఆయన తప్పుకోవాలి. ఆయన చేసింది తప్పు అయితే, జగన్మోహన్‌రెడ్డికి ఈ హౌస్‌కి శాశ్వతంగా రాకుండా ఒప్పుకుంటే ఏ ఎంక్వైరీ వెయ్యడానికైనా అభ్యంతరం లేదు.

(ప్రతిపక్షసభ్యులచే నినాదాలు, అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

ముందు ఆయనని ఒప్పుకోమని చెప్పండి. ఆయన మాట్లాడి, పుల్లారావుగారు చేసిన ఛాలెంజ్‌కి ఒప్పుకుంటే ఏ ఎంక్వైరీ వెయ్యడానికి అయినా ఇబ్బంది లేదు. ఎంక్వైరీలో పుల్లారావుగారిది తప్పు అయితే ఆయన శాశ్వతంగా ఈ సభకు రాకుండా బహిష్కరిద్దాం. జగన్మోహన్‌రెడ్డిది తప్పు అయితే ఈ సభకు రాకుండా శాశ్వతంగా బహిష్కరిద్దాం. ముందు ఆయనని నోరు విప్పమని చెప్పండి. తరువాత మేము మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాం.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు, అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.. సభకి, సభ్యులందరికీ విజ్ఞప్తి.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

Legislative Affairs Minister గారు మాట్లాడారు. అచ్చెన్నాయుడు గారు మాట్లాడారు. కాలవ శ్రీనివాసులు గారు మాట్లాడారు. అనిత గారు మాట్లాడారు.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

దయచేసి వినండి. వారు ఒక మినిష్టరు గారిపైన తీవ్రమైన ఆరోపణ చేశారు. ఆరోపణకి సమాధానంగా ఒక ఛాలెంజ్ మినిష్టరు గారు చేశారు. దానికి ప్రతిపక్షనాయకులు సమాధానం చెప్పి, సమస్యలోకి వెళ్లాలి. అలాకాకుండా ఒక ఛానెల్‌లో, ఒక పేపర్లో విషయాలన్నింటినీ కూడా తప్పుదారి పట్టిస్తూ, ప్రజాప్రతినిధులపైన ఆరోపణలు ప్రజలలో ఒక విశ్వసనీయత పోయేటట్లుగా చేస్తున్నారనేది సభ్యులు, నాయకులు యొక్క ఆరోపణ.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

అలాగే అనిత గారు మాట్లాడుతూ స్పీకర్‌గా నేషనల్ వుమెన్ పార్లమెంటుకి సంబంధించి నిర్వహణలో వేసినటువంటి "Meet the Press" లో ఇచ్చినటువంటి వ్యాఖ్యలని పూర్తిగా తప్పుదారి పట్టించి cut & paste లో wrong root లో define చేసేటట్టు, అప్రతిష్టపాలు చేసినటువంటిది అందరూ కూడా చూశారు. నేను చాలా బాధ పడ్డాను. ఎందుకంటే నేషనల్ వుమెన్ పార్లమెంటుని నిర్వహించింది నేను. ఆతిథ్యం ఇచ్చింది ప్రభుత్వం. నా విశ్వసనీయతని దెబ్బతినేటట్టుగా cut & paste లో ఛానల్స్‌లో కానీ, పేపర్లో కానీ వచ్చిన తరువాత, నా విశ్వసనీయత పోయిన తరువాత నేషనల్ వుమెన్ పార్లమెంట్ విశ్వసనీయత పోతుంది. నేషనల్ వుమెన్ పార్లమెంట్ సమావేశం యొక్క విశ్వసనీయత పోతే ఆతిథ్యం ఇచ్చినటువంటి ప్రభుత్వం విశ్వసనీయత పోతుంది. ఆతిథ్యం ఇచ్చిన ముఖ్యమంత్రిగారి విశ్వసనీయత పోతుంది.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

కాబట్టి వాస్తవాలు ఐదు కోట్ల ప్రజానీకానికి, చట్ట సభకు తెలియాల్సిన అవసరం ఉంది. As demanded by the Hon'ble Members from the Treasury Benches as also the Chief Whip, ఒక పదినిమిషాలు విరామం తరువాత అసలు ఏమి మాట్లాడామో....., Yes, Leader of the House.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

**శ్రీ నారా చంద్రబాబునాయుడుః** అధ్యక్షా, వాళ్లు కూర్చుంటే..

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

**మిస్టర్ స్పీకర్ః** దయచేసి కూర్చోండి..

**శ్రీ నారా చంద్రబాబునాయుడుః** అధ్యక్షా, వాళ్లు అడిగిన దానికి చెబుతాను. జ్యుడిషియల్ ఎంక్వైరీ అడిగారు. కూర్చోవాలి. కూర్చుంటే చెబుతాను.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

జ్యుడిషియల్ ఎంక్వైరీకే ఆన్సర్ చేస్తున్నాం.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

**మిస్టర్ స్పీకర్ః** దయచేసి కూర్చోండి..

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

**శ్రీ నారా చంద్రబాబునాయుడుః** కూర్చోవాలి. ఎవరూ పారిపోరు. మీరే పారిపోతారు. కూర్చోండి.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

**మిస్టర్ స్పీకర్ః** ప్లీజ్ దయచేసి కూర్చోండి.(ప్రతిపక్షసభ్యులనుద్దేశించి).

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

**శ్రీ నారా చంద్రబాబునాయుడుః** అధ్యక్షా, దయచేసి మెంబర్లు కూర్చోవాలి. మీ విషయమే చెబుతున్నాను.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

నేను ఆ విషయమే మాట్లాడుతున్నా. అంత rude behaviour ఏమిటి అధ్యక్షా, ఈ సభ్యత ఏమిటి? ఈ అన్‌రూలింగ్ న్యూసెన్స్ ఏమిటి? మీ దానికి సమాధానం చెబుతున్నా, వినే ఓపిక లేకపోతే ఏట్లా ?

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

**మిస్టర్ స్పీకర్‌:** మీరు అడిగిన దానికి సమాధానం చెబుతున్నారు. ప్లీజ్ దయచేసి కూర్చోండి.

**శ్రీ నారా చంద్రబాబునాయుడు:** ప్రజలు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. వీళ్లు అడిగిన దానికే సమాధానం చెబుతున్నా. కూర్చోండి మీరు. మీరు అడిగిన దానికి సమాధానం చెబుతున్నా. జ్యుడిషియల్ ఎంక్వైరీ అడిగారు. దానికే చెబుతాను.

(జ్యుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)
ఏమిటి అధ్యక్షా, దౌర్భాగ్యం.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

దౌర్భాగ్యం కాకపోతే ఇంకేంటి. ఏ భాషలో చెప్పాలి సార్ వాళ్లకు.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం)

**మిస్టర్ స్పీకర్‌:** దయచేసి కూర్చోండి. ఆరోపణలు చేసిన తరువాత వినే ఓపిక కూడా ఉండాలి మీకు. మీరు ఆరోపణలు చేశారు. వారు సమాధానం చెబుతారు. దయచేసి వినండి.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం)

ప్లీజ్.. దయచేసి వినండి..
(అధికార, ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం)

దయచేసి కూర్చోండి.. Please go back to your seats.

(అధికార, ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం)

**శ్రీ నారా చంద్రబాబునాయుడుః** అధ్యక్షా, ఆరోపణలు చేసి....

( అప్పటికే వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు జ్యుడిషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్ః** దయచేసి కూర్చోండి.వినండి... Please Leader of the House.

**శ్రీ నారా చంద్రబాబునాయుడుః** అధ్యక్షా, ఇక్కడ రెండు విషయాలు. ఒకసారి కాకుండా, రెండవసారి గడచిన అసెంబ్లీలో పుల్లారావుగారి పైన ఆరోపణలు చేశారు.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు జ్యుడిషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని నినాదాలు చేయసాగారు)

**1.20PM**

(అప్పటికే వెల్ మరియు పోడియంను చుట్టుముట్టిన వైఎస్సార్ సీపీ సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

ఆరోజు పుల్లారావు గారు చెప్పారు. ఈరోజు మళ్లీ ఆరోపణలు చేశారు. ఇప్పుడు పుల్లారావు గారు ఒక సవాలు విసిరారు. నేను సవాలు విసురుతున్నాను. మీరు ప్రూవ్ చేయగలిగితే నేను రాజకీయాలు విరమించుకుంటాను. లేదు మీది తప్పు అయితే మీరు రాజకీయాలనుంచి వైదొలగుతారా అని చాలా స్పష్టంగా ఒక సవాలు విసిరారు. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు) ఈ సభలో ఎవరైనా మాట్లాడవచ్చు. సబ్జెక్టు చెప్పొచు.

(వెల్ మరియు పోడియంలోనున్న సభ్యులు వుయ్ వాంట్ జుడిషియల్ ఎంక్వైరి అంటూ నినాదాలు చేయసాగారు)

ఆరోపణలు చేయవచ్చు, చేసిన తరువాత ఆ ఆరోపణలను సమర్ధించే విధంగా ఆ ఆరోపణలను నిరూపించే డాక్యుమెంటరీ ఎవిడెన్సూ ఉండాలి. వాళ్లు జుడిషియల్ ఎంక్వైరీ... పుల్లారావు గారు అడిగారు. ఏ ఎంక్వైరీకైనా సిద్ధంగా ఉన్నారు. వారు ఒక మాట చెప్పారు. మీరు హౌస్‌లో హౌస్ కమిటీ వేసి వాస్తవాన్ని ఎస్టాబ్లిష్ చేయడం ఒక

విషయం. లేదు వారు కోరినట్టే జుడిషియల్ ఎంక్వైరీ వేయడం రెండో విషయం. ఈరెండింటిలో ఏమి కావాలనో వారినే అడుగుతున్నాను.

(వెల్ మరియు పోడియంలోనున్న సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

ఆ జుడిషియల్ ఎంక్వైరీ వచ్చిన తరువాత పుల్లారావు చెప్పినది తప్పు అని నిరూపిస్తే పుల్లారావుని ఈహౌస్ నుంచి వెలివేద్దాం. అదేవిధంగా అపోజిషన్ లీడర్ చేసినది తప్పు అని నిరూపిస్తే ఆయనను కూడా ఈహౌస్ నుంచి వెలివేద్దాం. (అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు) ఈరెండు చేయడానికి మీరు సిద్ధపడితే, మీ ఎమ్మెల్యేలు సిద్ధపడితే, ఇప్పుడే జుడిషియల్ అనుకొని ఆర్డర్ వేస్తున్నాను. (ఆసందర్భంలో అధికారపక్షసభ్యులు వారివారి స్థానాల్లో నిలబడి బల్లలు చరుస్తూ,అరుస్తూ ముఖ్యమంత్రికి మద్దతు పలికారు)

**మిస్టర్ స్పీకర్:** లీడర్ ఆఫ్ ది హౌస్..

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

**శ్రీ నారా చంద్రబాబు నాయుడు:** అధ్యక్షా,ఇప్పుడు మీరు డిసైడ్ చేసుకోండి. ఎవరైన ఈ హౌస్‌లో ఒక్కరే ఉండాలి. Either పుల్లారావు గారైన ఉండాలా లేదా జగన్మోహన్ రెడ్డి అయిన ఉండాలా? ఎవరు ఉండాలనో ఆ వాస్తవాలు ద్వారా తెలిసిపోతుంది. నేను సవాలు విసురుతున్నాను. రెండోవిషయం.. మీ ఆధ్వర్యంలో ఒక ప్రతిష్టాత్మకంగా మహిళా పార్లమెంట్ నిర్వహించాం. భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా మహిళా పార్లమెంట్ నిర్వహించాం. మహిళా పార్లమెంట్ నిర్వహిస్తే, మొదటి రోజున నేను అక్కడికి వచ్చాను. అది చూసిన తరువాత అన్ని టివీల్లో స్పీకర్ గారు మహిళలపట్ల అనరాని మాటలు అన్నారని ఒక టివీ నుంచి వచ్చి .. సాక్షి నుంచి ప్రారంభమై మిగిలిన టివీలు కూడా పికప్ చేస్తు ఉంటే నేను ఆందోళన పడి మీకు ఫోన్ చేశాను, ఏమి సార్ ఈమాదిరిగా జరిగిందని.. మీరు నేను ఆరోజు అలా అనలేదని అన్నారు. అయితే ఈ హౌస్‌లో ఉండే సభ్యులు చాలా మంది చూసి ఉండరూ. మీరేమన్నారు, మీరేమి మాట్లాడారు. ఆ పేపర్లో ఏమి వేశారు. అవి కూడా వేసి ఇక్కడ టివీలు కూడా ఉన్నాయి. ఒక ఐదు నిమిషాలు వేసి చూపియండీ. దానికి కూడా ప్రతిపక్షనాయకుడు సమాధానం చెప్పాలి. పేపర్ ఉందని ఇష్టానుసారంగా బురదజల్లే కార్యక్రమం చేసుకుంటే.. (అధికార పక్షసభ్యులు బల్లలు చరిచారు) ఈహౌస్‌కి కూడా హక్కులున్నాయి. సభాపతికి గౌరవం ఉండాలి. కడాన సభాపతిపైన ఇష్ట ప్రకారం రాస్తే చర్య తీసుకునే అధికారం కూడా ఈ హౌస్‌కి ఉంది. అది కూడా నిర్ణయించాల్సినవసరం ఉంది. ఈరెండు కూడా జరగాలి. (అధికార పక్షసభ్యులు బల్లలు చరిచారు)

(ఆ సందర్భంలో శ్రీ కామినేని శ్రీనివాసు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

**శ్రీ కామినేని శ్రీనివాస్ః** అధ్యక్ష, ఈ రాష్ట్ర ప్రతిష్ట కోసం మహిళా పార్లమెంట్‌ను నిర్వర్తిస్తామంటే మీ యొక్క ప్రతిష్టకు భంగం కలిగించేటట్టు వచ్చినప్పుడు సభకు నిజం ఏంటో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సభలోనే వేసి చూపించాలి. మనం అప్పుడు నిర్ణయం తీసుకుందాం.

(ఆ సందర్భంలో వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్‌సీపీ సభ్యులు జుడిషియల్ ఎంక్వైరీ అంటే పారిపోతున్న ప్రభుత్వం అని అన్నారు)

(ఆ సందర్భంలో వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాల్లో వెళ్లి కూర్చొని ఉన్నారు)

(శ్రీమతి ఆర్ కె. రోజా మరి కొంతమంది సభ్యులు ఆంధ్రజ్యోతి పేపర్‌లో కూడా వేశారని అన్నారు)

**మిస్టర్ స్పీకర్ ః** నేను స్పీకర్‌గా "Meet the press" లో చేసిన వ్యాఖ్యలు వక్రీకరించి అప్రతిష్టపాలు చేసే విధంగా వచ్చిన మాట వాస్తవం. ఆ ఛానల్‌లో, ఆ పేపర్‌లో వచ్చిన మాట వాస్తవం.

(అధికార పక్ష సభ్యులు కొంతమంది వెనక్కి వెళ్లండయ్యా అని అన్నారు)

సాక్షి పేపర్‌లో, సాక్షి ఛానెల్‌లో వచ్చిన మాట వాస్తవం. నాకు ప్రతిష్ట కూడా అవసరం. నాకు ప్రతిష్ట లేనప్పుడు సభ నడిపితే సభకి కూడా విలువ ఉండదు. కాబట్టి వాస్తవాలు తెలుసుకోవాల్సిన అవసరం నాకే కాదు, మీకే కాదు, ఈ ప్రజలకు కూడా ఉంది. ఒక్క పది నిమిషాలు విరామం ఇచ్చిన తరువాత ఆ visuals కూడా project చేయడం జరుగుతుంది. Now, the House is adjourned for 10Minutes.

(The House then adjourned at 1.24 p.m.)

**మ..1.30**

(శాసన సభలోని గడియారం ప్రకారం సభ మధ్యాహ్నం 1.37 నిమిషాలకు ప్రారంభమైంది. విజయవాడలో జరిగిన మహిళా పార్లమెంటు సదస్సు విజువల్స్‌ను శాసనసభలోని రెండు తెరల మీద ప్రదర్శించటం ప్రారంభమైంది)

**(విజువల్స్ ప్రదర్శించటం ప్రారంభమైంది. వాటికి సంబంధించిన చర్చాసరళి కార్యక్రమం యథాతథంగా..)**

**మీడియా కన్వీనర్ :** ప్రభుత్వం తరఫున అసెంబ్లీ స్పీకర్ గారి తరఫున మేం ఒక రోజు గాని రెండు రోజులు కాని మీ సహకారంతో నిర్వహించటానికి రెడీగా ఉన్నాం. హైదరాబాదు అసెంబ్లీలో జర్నలిస్టుల తరఫున మీడియా అడ్వైజరీ కమిటీ ఒకటి ఉంటుంది.

**వై.ఎస్.జగన్ (మైకు లేకుండా):** అధ్యక్షా,.......

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి...

(వైసీపీ సభ్యులచే సభకు అంతరాయం )

అన్నీ డిస్కస్ చేయొచ్చు దయచేసి కూర్చోండి.....

**మీడియా కన్వీనర్ :** ఇప్పుడు కొత్త రాజధానిలో కొత్త అసెంబ్లీ ఏర్పడబోతుంది. కాబట్టి దానికి సంబంధించి కొత్త మీడియా అడ్వయిజరీ కమిటీని శాసన సభ బడ్జెట్ సమావేశాలలోపే ఫామ్ చేస్తే బాగుంటుంది.

(వైసీపీ సభ్యులు అగ్రిగోల్డ్ మీద చర్చ చేపట్టకుండా ఇదేంటి అధ్యక్షా అని వైసీపీ సభ్యులు వ్యాఖ్యానించారు)

**మిస్టర్ స్పీకర్:** అన్నీ డిస్కస్ చేయొచ్చు దయచేసి కూర్చోండి.....

**మీడియా కన్వీనర్ :** దానికి సంబంధించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని సూచిస్తూ ప్రస్తుతం రెండు అంశాలు..... 1. వుమెన్ పార్లమెంటు సమావేశాలు...... 2. శాసనసభ సమావేశాలు.... ఒక గంట సేపు జరిగే ప్రోగ్రామ్ ఇది. ఆహ్వానితులు, దానికి సంబంధించిన అంశాలపై స్పీకర్‌గారిని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్:** Let the House run as announced. ప్రకటించిన విధంగా సభని జరగనివ్వండి.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

ప్లీజ్ కూర్చోండి..... అన్నీ జరుగుతాయి... కూర్చోండి....... వాస్తవాలు చూడండి.

( విజువల్స్ ప్రదర్శిస్తుండగానే సభలో ఉన్న ప్రతిపక్ష సభ్యులందరూ షేమ్, షేమ్ అని అంటూ వాకౌట్ చేసి వెళ్లిపోయారు.)

మ.1.40

**మిస్టర్ స్పీకర్:** మిత్రులందరికీ నమస్కారం. తప్పనిసరి పరిస్థితులలో నేను ఆలస్యంగా వచ్చాను. దయచేసి క్షమించండి. నేను బెజవాడలో, రాజమండ్రిలో ప్రెస్ మీట్లు చాలా పెట్టాను. కానీ మీట్ ది ప్రెస్ మాత్రం ఇదే మొదటిసారి. థాంక్యూ. ప్రెస్ క్లబ్ చైర్మన్ మరియు మిత్రుడు జయరాజ్‌గారికి, సెక్రటరీ గౌరవనీయులు స్వామిగారికి, గౌరవనీయులు ఆంజనేయులుగారికి, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను.

నేను గత 35 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉన్నాను. నా 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో మా పార్టీ 15 సంవత్సరాలు అధికారంలో లేదు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజా జీవితంలో ఉన్నాను, 25 సంవత్సరాలు వైద్యుడిగా నాకు సుదీర్ఘమైన అనుభవముంది. అదే విధంగా రాజకీయాలలో కూడా ప్రతిపక్షంలో ఉన్నాను, అధికారపక్షంలో ఉన్నాను, శాసనసభ్యునిగా పనిచేశాను, మంత్రిగా పనిచేశాను. నాకు అనేక అవకాశాలు వచ్చాయి, అనేక ఇబ్బందులు వచ్చాయి, ఆటుపోట్లు చూశాను, ఎగుడు దిగుళ్లు కూడా చూశాను. అయినటప్పటికీ ఈరోజువరకు నేను స్ట్రైట్‌లైన్ జాకీ ఎటువంటి డీవియేషన్స్ లేవు, పక్కదారులు నా రాజకీయ జీవితంలో అసలే లేవు. నాకు ఇప్పటికి కూడా వైద్యవృత్తి అంటే చాలా ఇష్టం. అందువలన రాజకీయాలలోకి వచ్చినా కూడా 20, 25 సంవత్సరాలు నా వైద్యవృత్తిని సక్సెస్‌ఫుల్‌గా నిర్వహించాను. 100 పడకల ఆసుపత్రిని నా చేతుల మీదగానే నిర్వహించాను. That is my satisfaction with the job. అందువలన మా ప్రాంతంలో ఎవరినైనా అడిగితే స్పీకర్‌గారో, మంత్రిగారో, ఎమ్మెల్యే గారో అని ఎవరూ అనరు. మా డాక్టరుగారని అంటారు. ఆ మాటలు వింటుంటే నాకు చాలా ఆనందంగా అనిపిస్తుంది. అలాంటి అనుభవం నాకుంది.

అలాగే 35 సంవత్సరాలుగా నాకు మీడియాతో సత్సంబంధాలున్నాయి. మన రాష్ట్రంలో కావచ్చు, హైదరాబాదులో కావచ్చు, నేను ఏ ప్రాంతానికి వెళ్లినా కూడా నాకు మీడియా మిత్రులతో మంచి సత్సంబంధాలున్నాయి.

వారికి నామీద అభిమానం కావచ్చు, గౌరవం కావచ్చు, ఆ గౌరవం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. నేను గతంలో హోం మంత్రిగా, మేజర్ మరియు మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రిగా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసినా నాకు చాలా సంతృప్తిని కలిగించిన శాఖ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాత్రమే. నేను ఆ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భారతదేశంలో మొట్టమొదటిసారిగా డ్వాక్రా పథకాన్ని ప్రవేశపెట్టినపుడు ఈ రాష్ట్రంలో సుమారు 70వేల మంది డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా చేరియున్నారు. మన రాష్ట్రంలో ఉన్న జనాభాలో సగభాగమైన మహిళలు అనుత్పాదకంగా ఉండి ఎటువంటి యాక్టివిటీ అనగా స్వయం ఉపాధి లేక వారి పాత్రను పెంచేందుకు డ్వాక్రా గ్రూపులను బాగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో వారు సరైన సూచన అప్పటి ముఖ్యమంత్రిగారు చేయగానే నేను చాలా సంతోషించాను. రెండు సంవత్సరాలలో డ్వాక్రా గ్రూపుల సంఖ్యను 70వేల నుంచి 50లక్షలకు పెంచాను. డ్వాక్రా గ్రూపులను పెంచడం, డ్వాక్రా గ్రూపులలో మహిళను ఇన్‌వాల్వ్ చేయడమే కాకుండా వారు గ్రూపులో ఒక రూపాయి పొదుపు చేసుకుంటే ప్రభుత్వం ఒక రూపాయి ఆ గ్రూపులకు ఇచ్చింది. దానితో బ్యాంకులు డ్వాక్రా గ్రూపులకు రుణాలివ్వడంతో వారికి పొదుపు అలవాటైంది. బ్యాంకులు రుణాలివ్వడంతో వారిలో మహిళా సాధికారత వచ్చింది. వారు చురుగ్గా పాల్గొని పాడి గేదెలు, కోళ్లు, గొర్రెలు కొనుగోలు చేయడం, కూరగాయలు సాగుచేయడం, పండ్ల తోటలు సాగు చేయడం, విస్తరాకులు, కొవ్వొత్తులు, పచ్చళ్లు తయారు చేయడంలాంటి 156 వస్తువులు తయారుచేయడం వారు నేర్చుకున్నారు. వారికి ఆసక్తి ఉన్న రంగం పట్ల వారికి శిక్షణ కల్పించాం. తరవాత వారు తయారుచేసిన, ఉత్పత్తి చేసిన వస్తువులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాం. దానిద్వారా వారు చదువుకున్నా, చదువుకోకపోయినా, గ్రామవాసులైనా, పట్టణవాసులైనా వారు ఏ ఆఫీసుకైనా వెళ్లి మాట్లాడడం ప్రారంభించారు, వారి హక్కుల గురించి మాట్లాడడం, అడగడం ప్రారంభించారు. వారి ఆదాయం పెరగడంతోబాటు వారిలో సాధికారత వచ్చింది, ధైర్యం కూడా పెరిగింది. ఏ పనైనా చేయగలమనే ధైర్యం వారికి వచ్చింది. ఆ విషయంలో నాకు చాలా సంతోషం కలిగింది. ఆ విధంగా అప్పటినుంచి నాకు ఇప్పుడు శాసనసభాపతిగా అవకాశం వచ్చిన తరవాత కూడా రోజుకు 12 గంటలు తక్కువ గాకుండా పనిచేస్తుంటాను. కానీ స్పీకర్‌గా అంత పని ఉండదు. కానీ నాకు ఊరికే కూర్చోవడం ఇష్టముండదు.

ఆ విధంగా ఆలోచించినపుడు కొత్తగా శాసనసభ్యులుగా ఎన్నికైనవారికి రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించాను. చట్టసభల నియమాలు, సూత్రాలు ఎలా ఉంటాయి, చట్టసభలను ఎలా ఉపయోగించుకోవాలనే అంశం మీద రెండు రోజులు నిర్వహించాం. కొద్దిరోజుల తర్వాత విశాఖపట్నంలో కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్ నిర్వహించాను. తరవాత శాసనసభ్యులందరినీ తీసుకొని శ్రీహరికోటలోని షార్ సెంటర్‌కు, శ్రీసిటీ సెజ్‌కు, కృష్ణపట్నం పోర్టుకు తీసుకొనివెళ్లి వారికి అవగాహన కల్పించాను. గతంలో మహిళా సాధికారత గురించి బాగా చేశాం, తరవాత బాగా వెనుకబడింది కాబట్టి మరలా మహిళా సాధికారత ఎలా పెంచాలా అని ఆలోచిస్తుంటే నాకు నేషనల్ వుమెన్

కాన్ఫరెన్స్ ద్వారా మహిళా సాధికారత సదస్సు నిర్వహిస్తే బాగుంటుందనే ఆలోచన వచ్చింది. వెంటనే ముఖ్యమంత్రిగారితో చర్చించగా వారు చాలా మంచి కార్యక్రమం కాబట్టి మీరు నిర్వహించమని, ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని, మన రాష్ట్రమే ఆతిథ్యమిస్తుందని చెప్పారు. దానితో మొదలైన ఈ ప్రయాణం పుణేలోని ఎం.ఐ.టి. అనే విద్యాసంస్థ కూడా ఇందుకు సాంకేతికంగా తోడ్పాటు అందిస్తామని చెప్పారు. ఆ తరువాత 120 రోజులపాటు ఈ కార్యక్రమం మీద కసరత్తు చేస్తున్నాం. సాంకేతికపరంగానే కాకుండా ఇతరత్రా అన్ని విధాలా ఎటువంటి లోటు లేకుండా ఆడబిడ్డలకు ఒక నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించడానికి, ధైర్యం ఇవ్వడానికి ఈ సదస్సు నిర్వహించాలని మొదలుపెట్టాం. భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఒక రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ కలిసి చేస్తున్న మెగా నేషనల్ వుమెన్ పార్లమెంట్.

మన దేశంలోని జనాభాలో 50 శాతం మహిళలే కానీ వారికి 50శాతం అవకాశాలు దొరకడంలేదు, అభివృద్ధిలో పాల్గొనే అవకాశం కలగడం లేదు. కుటుంబపోషణలో కూడా పాల్గొనే అవకాశం వారికి ఉండడం లేదు. ఇది ఒక కోణం. మరో కోణమేమంటే మహిళలపై వేధింపులు, నిర్లక్ష్యం, దాడులు, వరకట్న వేధింపులు ఉన్నాయి. వీటికి పరిష్కారం దొరికితే అభివృద్ధికి పరిష్కారం దొరుకుతుంది. సాధికారతకు అవకాశం దొరకుతుంది. ఎంత కాలమైనా తల్లిదండ్రులు పిల్లలను బయటికి పంపించాలంటే భయం, భర్త భార్యను ఆఫీసుకు పంపించాలంటే భయం, ఆఫీసునుంచి ఇంటికి వచ్చేటప్పుడు భయం. ఆడపిల్లలు కాలేజీలో చదువుకుంటుంటే భయం. దాడులు, అత్యాచారాలు జరిగితే దోషులకు సరైన శిక్షలు పడడంలేదు. దోషులు దర్జాగా తిరుగుతున్నారనే బాధ ఉన్నటువంటి నేపథ్యంలో భద్రత ఉండాలి, డిస్క్రిమినేషన్ పోవాలి. ఆడపిల్లలు పుడుతుంటే అబార్షన్ చేసే పరిస్థితులు పోవాలి. అవి పోతే వారిలో ఆటోమేటిక్‌గా వారిలో ధైర్యం పెరుగుతుంది, వారిలో ఆత్మగౌరవం ఆటోమేటిక్‌గా పెరుగుతుంది. వారి శక్తిసామర్థ్యాలకు గుర్తింపు వస్తుంది. అపుడు దేశం అభివృద్ధి చెందుతుంది. ఈ మూడు అంశాల మీద ఆలోచించడం జరిగింది. ఆ విధంగా మొదలుపెట్టాను. నేను ఈ దేశంతో బాటు చాలా దేశాలు తిరిగి చాలామందిని కలిసి ఈ సదస్సులో పాల్గొనమని చెప్పాను. ఈ సదస్సుకు ఎవరెవరిని పిలిచానంటే విదేశాలతోబాటు, మన దేశంలోని సుమారు 60 మంది పాల్గొంటున్నారు. దేశంలో, రాష్ట్రంలోని ముఖ్యనాయకులను ఈ సదస్సులో పాల్గొనమని కోరాను. ఈ సదస్సుకు ఎంతమంది పురుషులు ఉండాలో చూశాను. మాట్లాడేవారిలో 70శాతం పైగా మహిళలు ఉండాలని, కేవలం 30శాతం మాత్రమే పురుషులు ఉండాలని చూశాను. రాష్ట్రం నుంచి సుమారు 30శాతం, దేశంలోని ఇతర రాష్ట్రాలనుంచి సుమారు 30శాతం, విదేశాల నుంచి 30శాతం పిలిచినచో ఎవరినీ కించపరచకుండా, తక్కువ కాకుండా ఈ కార్యక్రమం రూపొందించవచ్చుననిపించింది.

అదేవిధంగా అనేక రంగాలలో పార్టిసిపేట్ చేసిన వారు అనగా క్రీడారంగం, విద్యారంగం, వైద్యరంగం, మీడియారంగం, రాజకీయరంగం, సేవారంగం లాంటి అన్ని రంగాలలో పార్టిసిపేట్ చేసి కష్టాలు ఎదుర్కొని విజయాలు సాధించిన ఆడపిల్లలను ఈ సదస్సుకు ఆహ్వానించాం. ఉపన్యాసాలు ఎవరైనా చెబుతారు. విజయాలు సాధించినవారు,

గట్టి సమస్యలు ఎదుర్కున్నవారు మాట్లాడితే వాటికి అర్థం, పరమార్థం ఉంటుంది. అలాంటివారిని ఎంపిక చేసుకున్నాం. మీకు ఎగ్జాంపుల్ కూడా చెప్పవచ్చు. ఈ మూడు రోజులలో రెండు భాగాలుగా మధ్యాహ్నం వరకు వారి ఉపన్యాసాలు, సందేశాలు ఉంటాయి. వచ్చిన డెలిగేట్లలో శాసనసభ్యులు కావచ్చు, పార్లమెంటు సభ్యులు కావచ్చు, చివరికి విద్యార్థినులు కూడా కావచ్చు, వారికి కూడా మాట్లాడే అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఇక్కడ జరిగే కార్యక్రమం మొత్తం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం ఉంటుంది. సెల్‌ఫోన్ ఉంటే చాలు they can see the total conference on the screen. రాష్ట్రంలోని వంద కళాశాలలకు లైవ్ స్కీం లింక్ చేశాం. వారు కూడా చూస్తూ ప్రశ్నలు అడిగే అవకాశం కూడా ఇచ్చాం. టెక్నాలజీ ఉపయోగించుకొని చాలా మందిని పిలిచాం. సుమారుగా పది నుంచి 13వేల మంది ఈ సదస్సులో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. టెక్నాలజీ కూడా వినియోగించుకున్నాం. వారిలో ఎక్కువ మంది విద్యార్థినులు. తరవాత స్థానికసంస్థలలోని మహిళా ప్రతినిధులు, అదేవిధంగా మహిళా శాసనసభ్యులు, మహిళా పార్లమెంటు సభ్యులను, మన దేశంలోని అన్ని రాష్ట్రాల స్పీకర్లను కూడా ఆహ్వానిస్తున్నాం. వారందరూ సదస్సులో వారి వారి ఉపన్యాసాలు ఇస్తారు.

రెండోది సాయంత్ర సమయాల్లో స్పెసిఫిక్ సబ్జెక్ట్ పైన రౌండ్ టేబుల్ సమావేశం ఉంటుంది. మొత్తం వంద రౌండ్ టేబుళ్లు ఉంటాయి. ఒక్కొక్క టేబుల్ ముందు 150 నుంచి 160 మంది విద్యార్థినులుంటారు. దానికి rapporteurs ఉంటారు, ఫెసిలిటేటర్లు ఉంటారు. లీడ్ స్పీకర్లు ఉంటారు. చర్చలుంటాయి, ఆయా అంశాల మీద సిఫారసులుంటాయి. మేం వచ్చాం, విన్నాం, వెళ్లిపోయాం, ఏముంది అనుకోకుండా anybody can question, can speak for one or two minutes. ఆ అవకాశం కూడా ఇస్తున్నాం. మూడు రోజుల తర్వాత చివరిరోజున Run for Women Empowerment ఉంటుంది. విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి పిడబ్ల్యుడి గ్రౌండ్‌వరకు కె-రన్ పెడుతున్నాం. అదే విధంగా ఒక సమగ్రమైన రూపాన్ని దానిలో తీసుకున్నాం. ఏర్పాట్లన్నీ పూర్తి కావచ్చాయి. రేపు మధ్యాహ్నం వరకు అన్నీ పూర్తవుతాయి. చాలా ముఖ్యమైన వ్యక్తులు వారి రంగాలలో విజయం సాధించిన వ్యక్తులందరూ వస్తున్నారు. అది మనందరికీ గర్వకారణం. ఇందులో మూడు అంశాలు మనం చూడవచ్చు. At the ending of the Conference, women should have confidence. భవిష్యత్తులో గుర్తుండేటట్లుగా ఈ సమావేశం జరుగుతుందని నేను ఆశిస్తున్నాను. రెండోది, ఆంధ్రప్రదేశ్ ఇలాంటి ఈవెంట్లను సమర్థవంతంగా నిర్వహిస్తుంది, అందరూ పాల్గొంటారు, అందరి సహకారం ఉంటుందని నిరూపించుకోవాలి. మూడవది, మనది కొత్త రాష్ట్రం.

1.50 pm

సమస్యలు అయినప్పటికీ కూడా ఈ రాష్ట్రం ఎట్లా అభివృద్ధి చెందుతుంది, మనకు ఉన్న వనరులు ఏమిటి, మనకున్న ఆకర్షణ ఏమిటి, ఇవన్నీ ప్రదర్శించే అవకాశం వస్తుంది. So it is a part of propaganda about our state. ఎందుకంటే ఈ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం మనం కొత్త దేశాలను అడుగుతున్నాం. కొత్త రాష్ట్రాల వాళ్లు

పెట్టుబడులు పెట్టాలంటే కేంద్రం సిఫారసు చేస్తుంది. They doing best business in Andhra Pradesh అని.. దానిని ప్రత్యక్షంగా చూపించడానికి అవకాశం ఉంది. ఈ విధంగా ఈ కాన్ఫరెన్స్ ముఖ్యోద్దేశం ఏమిటంటే ఆడబిడ్డలు, వాళ్ల empowerment. ఆ విధంగా ఈ కార్యక్రమానికి మీ సహకారం కోరుతున్నాను. కొంతైనా ఉన్న పరిస్థితుల కంటే మెరుగుపడితే I will be the most happiest person. ఆ విధంగా చేయాలని మీ సహకారం కోరుతూ అవకాశం ఇచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**పత్రికా విలేఖరిః** డాక్టర్ గారూ, మీ సదస్సు మొదలు పెట్టిన తరువాత కొన్ని గణాంకాలు పరిశీలిస్తే మహిళల మీద అత్యాచారాల విషయంలో గానీ, బాల్య వివాహాలు గానీ, మహిళల అక్రమ రవాణా వీటన్నింటినీ ప్రపంచ దేశాల్లో 90 దేశాల్లో చూస్తే భారతదేశం 5వ స్థానంలో ఉంది. మనకు చట్టాలకు మాత్రం కొదవ లేదు. పార్లమెంటులో గానీ, అసెంబ్లీలో గానీ అన్నీ చట్టాలున్నాయి. బాల్య వివాహాలను ఆపడానికి కనీసం 30 మంది మీద కేసులు పెట్టవచ్చు, బాల్య వివాహాలు చేస్తుంటే. అయితే చట్టం చేసే వాళ్లు, పెళ్లి చేసే వాళ్లు, చేయించే వాళ్లు, మంగళ వాయిద్యాలు మోగించే వాళ్లు, హాలు ఇచ్చేవాళ్లు చట్టంలో పేర్కొనబడింది. అయితే బాల్య వివాహాలు ఆపడానికి గానీ, కేసుల నమోదుకు అనేక పొలిటికల్ వత్తిడులు, ఏదో పేదవాళ్లు చేసుకుంటున్నారు అని చట్టంలో లొసుగు ఉంది గానీ, మహిళా ప్రతినిధులు కూడా కనీసం పంచాయతీల్లో, జెడ్పీ లో కనీసం 50 శాతం మంది ఉన్నారు. వీళ్లు చట్టాలు అమలు చేయడం కోసం వత్తిడులు తేవడం లేదు. ఎం.పీలు తేవడం లేదు., ఎంఎల్ఏలు తేవడం లేదు. కాబట్టి ప్రధానంగా ఉన్న చట్టాలను అమలు చేసేందుకు గట్టి సిఫారసు, గట్టి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది.

**మిస్టర్ స్పీకర్ః** ఆడబిడ్డలంటే మామిడి చెట్టు బాగా కాచిందనుకోండి, మడిగుడ్డ చుడితే దొంగతనం ఆగుతుందా? కర్ర తీసుకుని మనిషి నిలబడితే దొంగతనం ఆగుతుంది. అట్లాగే చట్టాలు మడిగుడ్డలు లాంటివి. ఆడబిడ్డలు మామిడి చెట్టు లాంటి వాళ్లు. వాళ్లకు రక్షణ కల్పించాలంటే చట్టాలు చేస్తే సరిపోదు. చట్టాలు అమలు చేసే సిస్టమ్ బాగుండాలి. రెండోది మామిడి చెట్టులాగా కాకుండా మాపైన దాడి జరిగితే ఊరుకోము, మాకూ నోరుంది, మాకు ధైర్యముంది అని చెప్పే సత్తా ఆడబిడ్డల్లో కలిగించాలి. అప్పుడే చట్టాలు పదును తేలతాయి. So, this is what we want. ఈ వేదిక మీద రెండు అంశాలున్నాయి. ఒకటి వాళ్ల మీద జరుగుతున్న దాడులు, వివక్ష, discrimination కావచ్చు, రెండోది empowerment. మొదటిది ఆగితే రెండవది పెరుగుతుంది. దానికి ఆడబిడ్డలకు మనం వాయిస్ ఇవ్వాలి. ధైర్యం ఇవ్వాలి. నిర్భయ చట్టం వచ్చింది. మహిళా పోలీసు స్టేషన్లు వచ్చాయి. అమలు చేసేది ఎప్పుడు, ఆడవారు గొంతెత్తి అరుస్తున్నారు అంటే వస్తాయి. ఆ ధైర్యాన్ని కలుగజేయడమే మెయిన్. చట్టాలు చేయడానికి ఇదొక బెంచ్‌మార్క్ కావాలి. ఇక్కడ చేసే సిఫారసులు ఫాలో కావాలి. ఇంకొకటి ఇది వార్షిక కార్యక్రమం కావాలి. ప్రతీ సంవత్సరం ఇలాంటి సదస్సులు పెట్టాలి. అప్పుడే గ్రావిటీ పెరుగుతుంది. స్ట్రెంగ్త్ పెరుగుతుంది. ఆ ఆలోచన కూడా ఉంది.

**పత్రికా విలేఖరిః** గౌరవనీయులైన స్పీకర్ గారికి నమస్కారం. సార్, empowerment ద్వారా మహిళలు రోడ్డు మీదకు వచ్చి వాళ్లు self employment గానీ రకరకాలుగా వాళ్లు స్వయం సమృద్ధి అవడానికి ఉపయోగపడుతున్నాయి. అదే సమయంలో మహిళల మీద different situations లో జరిగే నేరాలు మాత్రం అదే రేంజ్‌లో

పెరుగుతున్నాయి. నేరాలు జరిగిన తరువాత చట్టాలున్నాయి. నేరం చేసిన వారిని శిక్షించడానికి గానీ, గాయపడిన వారికి మానసికమైన సాంత్వన కలుగడానికి గానీ. కానీ నా సలహా గానీ ప్రశ్న గానీ ఎలా అనుకున్నా నా ఆలోచన ఏమి టంటే 7వ తరగతి నుంచి రాష్ట్రంలో మీకు అవకాశం ఉంటే దేశంలో ప్రతీ స్కూలులో బాలికలకు self-protection అనే విషయంలో it is a compulsory subject either kung-fu or karate or others, 7వ తరగతి నుంచి వాళ్లకు తప్పనిసరిగా ఎందుకు అమలు చేయడం లేదు? నేరం జరిగిన తరువాత వాళ్లను రక్షించడానికి చట్టాలు చేస్తున్నాం గానీ వాళ్లకు వాళ్లు మగరాయుళ్ల లాగా రోడ్డు మీద we are equal to the men లేదా we are equal to the boys అనే అభిప్రాయం మొదటి నుం। వాళ్లలో కలుగజేసే విధంగా ప్రభుత్వ పరంగానే ఇది జరుగుతుంది. మేము ఎన్ని రాసినా గానీ అవి మీ దృష్టికి రావడమనేది చాలా సందర్భాల్లో సాధ్యం కాదు. ఇది ఒక వేదిక పార్లమెంటే రియన్ సదస్సు. దాంట్లో దీనికి సంబంధించిన కోణంలో ఏదైనా ఒక తీర్మానం చేస్తే తప్ప ప్రతీ స్కూలులో 7వ తర గతి నుంచి తప్పనిసరి చేస్తే తప్ప self protection రాదు.

**మిస్టర్ స్పీకర్:** ఒక వెహికిల్ కొన్నారనుకోండి. ఇంట్లో షెడ్డులో పెడితే యాక్సిడెంట్స్ జరగవు. బజారుకు పోతేనే, రోడ్డు ఎక్కితేనే యాక్సిడెంట్ జరిగే అవకాశాలుంటాయి. అది కూడా స్పీడు పెరిగితే యాక్సిడెంట్ అయ్యే అవకాశం ఉంటుంది. 50 కిలోమీటర్లు తక్కువ స్పీడు యాక్సిడెంట్ జరిగేందుకు అవకాశం తక్కువ. 100 కిలోమీ టర్ల స్పీడుతో వెళితే యాక్సిడెంట్స్ ఎక్కువ అవుతాయి. అలాగే ఆడపిల్లలు హౌస్ వైఫ్‌గా ఉండి గతంలో లాగా ఉంటే వాళ్ల మీద ఏమీ జరగవు except discrimination. వాళ్లు ఇవాళ చదువుతున్నారు. ఉద్యోగాలు చేస్తున్నారు. వ్యాపారాలు చేస్తున్నారు. They are exposed to society. అలా expose అయినప్పుడు ఇలాంటివి జరిగే అవకాశాలు పెరు గుతాయి. Eve teasing కావచ్చు, harassment కావచ్చు, atrocities కావచ్చు, rapes కావచ్చు, kidnaps కూడా పెరుగతున్నాయి కదా? ఇళ్లలోంచి బయటకు పోకపోతే జరగవు. కానీ అంత మాత్రం చేత ఆడబిడ్డలు ఉన్నది ఎందుకు? పోవాలి, ధైర్యంగా చదవాలి. ఉద్యోగాలు చేయాలి. దానికితోడు వాళ్లకు కుంగ్‌ఫూ ఒక్కటే కాదు. కుంగ్‌ఫూ లాంటి self defensive mechanism ఒక ఎత్తయితే దానికన్నా వాళ్లల్లో ధైర్యం రావాలి. ఆ ధైర్యాన్ని మనం ఇవ్వాలి. దానికి వాళ్లు బరువు, ఎత్తు, లావు ఉండేది కాదు. That is the in built.. ఆ ధైర్యాన్ని మనం ఇవ్వాలి. ధైర్యం ఇస్తే సమస్యకు పరిష్కారం వస్తుంది. అప్పుడు ఇవన్నీ నేర్చుకుంటే ఉపయోగం ఉంటుంది గానీ అది ఫస్ట్ అని నా ఉద్దేశం. అంత మాత్రం చేత వాళ్లను చదివించకుండా, ఇంట్లో పెట్టుకుంటే they are safe అనుకుంటే కాదు. చదివించాలి. ఉద్యోగాలు చేయించాలి. గౌరవంగా సంపాదించుకునే అవకాశాలివ్వాలి. ఇవన్నీ చేయాలి. దాంట్లోనే మనం ప్రొటెక్షన్ కూడా కవర్ చేసుకోవాలి.

**పత్రికా విలేఖరి:** స్పీకర్ గారూ, ఇప్పుడు జరుగుతున్న Women Conference కు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా ప్రచారమనేది చాలా ఇంపార్టెంట్. గూగుల్ లాంటి సైట్‌లో, ఎక్కడ ఏమి జరిగినా ఆరోజుండే మొత్తం ప్రాముఖ్యతను తెలియచేస్తుంది. అలాంటి దానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని నా మొదటి సలహా. అంటే గూగుల్‌లో ప్రపంచ వ్యాప్తంగా దానిని వీక్షిస్తారు. Women Parliament అనేది గూగుల్ సైన్‌లో చెప్పడం జరుగు తుంది. అందుకు మన అధికారులు ప్రయత్నం చేస్తే బాగుంటుంది. రెండోది మినిట్ టు మినిట్ ప్రోగ్రామ్ ఇప్పుడే వచ్చిందని అంటున్నారు. ప్రముఖమైన వ్యక్తులు ఎవరు వస్తున్నారో వివరాలిస్తే బాగుంటుంది.

**మిస్టర్ స్పీకర్:** సోషల్ మీడియాలో ప్రచారం సుమారుగా 34 రోజుల నుంచి జరుగుతోంది. అది గూగుల్ కావచ్చు, ఫేస్‌బుక్ కావచ్చు, ట్విట్టర్ కావచ్చు, ఇవాళ సినిమా హాళ్లలో ప్లే చేస్తున్నారు. ఛానల్స్‌లో స్పెషల్ డిస్కషన్స్ వస్తున్నాయి. వసుంధర లాంటి, వనిత లాంటి వాటిల్లో వస్తున్నాయి. అదే విధంగా సింధూ లాంటి ఆడబిడ్డలు, మగ వాళ్లు అందరూ women empowerment గురించి విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆవిధంగా విస్తృతమైన ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా మనం ఇంకా ఏదైనా చేయాల్సి ఉంటే. ఇప్పుడు జరుగుతున్నది ప్రపంచం మొత్తం live telecast ఇస్తున్నాం. దానికి మొత్తం ప్రచారం Minute to Minute live telecast ఇచ్చే అవకాశం మనం చూస్తున్నాం. ఇది చాలా పెద్ద లిస్ట్.

2.00pm

**MR. SPEAKER:** But anyway I will read it. Shri. Nara Chandrababu Naidu garu, H.H. Dalai Lama garu, M. Venkaiah Naidu garu, Ela Ben Bhatt Dr. Shirin Sharmin Chaudhury, Dr. Ranjana Kumari, Suchitra Ella, Smt. Ritu Chhabria, Smt. Juhi Chawla, Ms. Katheriene Hay, Smt. Kavali Prathibha Bharathi, Smt. Peethala Sujatha, Ashok Gajapathi Raju, Smt. Sulajja Firodia Motwani, Laxmi Agarwal (acid attacker survivor), Manisha Koirala (Cancer survivor), Aruna Miller (in America she is a Congress woman), Smt. Smitha Prakash (Famous woman Journalist), Muhammad yunus (famous Grameena bank organisor), Smt. Kavitha Kalvakuntla, Smt. Tangirala Sowmya (MLA), Ms. Sagarika Ghose (woman media person), Smt. Sathya Prabha (MLA), Smt. Alka Sirohi (UPPSC retired Chairperson), Chakrapani (Council Chairman), Nara Brahmani, G. Rohini (Delhi Chief Justice), E. S. L. Narasimhan (Governor), Smt. Vanitha Datla, Smt. Deepa Venkat, Smt. Bhavana Doshi, Smt. Indira Dutt, Asa Torkelsson, Ms. Akhila Priya (MLA), Janet Ongera (From Africa), Smt. Kiran Bedi, Y. S. Chowdary, Santosh Yadav, Prakriti Poddar, Dr. Seema Rao, Smt. D.K.Aruna (Congress MLA), Smt. G. Anuradha, P. V. Sindhu, Smt. Ratna Reddy, Smt. Sailaja Kiran (Teacher), Smt. Paritala Sunitha, Smt Vangala Anitha, Raju Vegesna, Ms. Srimathi Shiva Shankar, Dr.Sonal Mansingh, Smt. Sumitra Mahajan (Speaker Parliament), Ms. Joyce Laboso (from Africa), Smt. Kimidi Mrunalini, Smt. Smriti Irani (Minister) and Smt. Jayasudha. This is the list. ఇది confirmed List. ఏవైనా అనివార్య కారణాల వలన ఒకళ్లిద్దరు తగ్గొచ్చు ఒకళ్లిద్దరూ పెరగొచ్చు. ఎందుకంటే శ్రీలంక ప్రధానమంత్రిగారి భార్య కూడా హాజరవుతానన్నారు. అటువంటి వాళ్లు రావచ్చు లేక ఒకళ్లిదరు డ్రాప్ కావచ్చు. This is the List.

**ఒక పత్రికా విలేకరి :** యాజ్ ఏ శాసనమండలి స్పీకర్‌గా ఒక ప్రతిపక్ష పార్టీకి, వాళ్ల యొక్క ప్రజావాణిని వినిపించకుండా చేస్తున్నారనే అపవాదు ఉంది దాని మీద మీ అభిప్రాయం ఏమిటి?

**మిస్టర్ స్పీకర్ :** మీకు తెలుసా? నేను దీని గురించి 123 రోజుల ముందు అనుకున్నప్పుడు you believe me, I go on record, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో కనీసం నాలుగుసార్లు మాట్లాడాను. కాంగ్రెస్ పార్టీ వారితో

మాట్లాడాను. సీపీఐ మరియు సీపీఎం పార్టీల వారితో మాట్లాడాను. బీజేపీ పార్టీ వారితో మాట్లాడాను. టీడీపీ పార్టీ వాళ్లతో మాట్లాడాను. వచ్చే వాళ్లు ఉంటే అందరినీ ఇంక్లూడ్ చేస్తానని చెప్పాను. మీరనుకునే వాళ్లందరితో రమ్మని నాలుగు సార్లు మాట్లాడాను. ఇక అంతకంటే నేనేమి చేయలేను కదండి.

**ఒక పత్రికా విలేకరి :** కానీ ప్రతిపక్ష పార్టీకి అవకాశం ఇవ్వడం లేదని అపవాదు ఉంది.

**మిస్టర్ స్పీకర్ :** ఏది అసెంబ్లీలోనా.. ఒకే.. మీరు మీడియా పీపుల్ కదా. మీరు ఇందాక మా వాళ్లు అడిగిన రెండు పాయింట్లకు సమాధానం చెప్పాలి. ఒకటేమిటంటే కొత్త శాసనసభ మన రాష్ట్రంలో రాబోతుంది. ఇక్కడి మీడియాకి శాసనసభ ప్రోసీడింగ్స్, చట్టాలు కొత్తగా ఉంటాయి. మాకు రెండు రోజులు అప్‌గ్రేడేషన్ క్లాసెస్ పెట్టమని అడిగారు. ఒప్పుకుంటున్నాను, రెండు రోజులు పెడతాను. రెండోది, అసెంబ్లీ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు అక్కడ మీడియా ఎడ్వైజరీ కమిటీ ఉంది. ఆ కమిటీని ఇక్కడ కూడా పెడతాను. మీరు యునానిమస్‌గా పేర్లను ఇవ్వండి. ఆ కమిటీని మేము ఆర్గనైజ్ చేసి, మీ రిపోర్టర్లకు సంబంధించి, మీడియాకి సంబంధించి ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుంది. మూడోది, మీ మీడియా కమిటీని ఏర్పాటు చేస్తున్నారు కదా, this is left to you, your journalist organization. వాళ్లందరినీ నా దగ్గర కూర్చోమనండి, అసెంబ్లీ రికార్డులను చూపిస్తాను. జరిగిన అసెంబ్లీ ఎన్ని గంటలు జరిగింది. ఆ సమయంలో ఏ పార్టీ వాళ్లు ఎన్ని గంటలు మాట్లాడారు? ఎంత మంది మాట్లాడారో నేను రికార్డు చూపిస్తాను. అప్పటికీ నేను చెప్పాను, జీరో అవర్‌లో గానీ, క్వశ్చన్ అవర్‌లో గానీ మరొక అంశంలో గానీ ఎంత మంది మాట్లాడారనేది నేను ప్రతిసారి సభలో చదువుతుంటాను. అసెంబ్లీ ఇన్ని గంటలు జరిగింది, ఎంత మంది మాట్లాడారు. అందులో ఈ పార్టీ వారు ఎంత మంది ఆ పార్టీ వారు ఎంత మంది. సార్.. నేను ఎవరి ముందు దోషిగా నిలబడను. I do my job sincerely. Sincere గా చేస్తాను. కోఆపరేట్ చేయకపోతే నేనేమి చేయలేను. బికాజ్ నాకు ఎంత బాధ్యతలు ఉన్నాయో సభ్యులకు కూడా అంతే బాధ్యతలు ఉన్నాయి.

**(అంతటితో సభలో నిర్వహించిన వీడియో ప్రదర్శన కార్యక్రమం ముగిసింది)**

**మిస్టర్ స్పీకర్ :** వాస్తవంగా జరిగింది ఇది. ఎస్.. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారూ..

**శ్రీ యనమల రామకృష్ణుడు :** ఈ కాన్‌టెక్స్ట్‌ని బాగా హైలెట్ చేస్తే బాగుంటుంది. ఎందుచేతంటే because he is a Managing Director of the Sakshi Newspaper. మేనేజ్‌మెంటు మొత్తం సాక్షి పేపర్ గానీ, సాక్షి టీవీ గానీ ప్రతిపక్షనాయకుడి చేతిలో ఉంది కాబట్టి ఆయన చూడాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రతిపక్షసభ్యులందరూ కూడా చూడాలి. వాళ్లు సభలో ఉండగా మరలా ఒకసారి ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మీరు

చెప్పిన దానితో, ఆరోజు జరిగిన దానితో, మేమందరం కన్విన్స్ అయ్యాం. వాళ్లు కూడా కన్విన్స్ అవుతారా లేదా అనేది చూడాలి. ఎందుకంటే ఆ కాన్‌టెక్స్ట్ మొత్తాన్ని హైలెట్ చేసి చూపిస్తే, ఈరోజు సభ నుండి వెళ్లిపోయినా రేపైనా చూపించాలి. చూపించిన తర్వాత వాళ్ల మీద చర్యలు తీసుకోవాలి.

**మిస్టర్ స్పీకర్ :** స్పీకరే కాదు ఏ గౌరవ సభ్యుడికైనా సామాన్య సిటిజన్‌కైనా కూడా, అనని మాటలు అన్నట్లు, లేనివి, అప్రతిష్టపాలు చేసే విధంగా, వ్యాఖ్యలు, రాతలు, ఎలక్ట్రానిక్ మీడియాలో చేయడం చాలా బాధనిపిస్తోంది. ఇది ఒక్కటే కాదు, దయచేసి వినండి. సోషల్ మీడియాలో ఇదే వ్యక్తులు ఇదే సంస్థలు మా కుటుంబంలో నా కుమార్తె – అల్లుడు, నా కోడలు–కొడుకు, ఇద్దరు కూడా ఇద్దరు పిల్లలతో సంతోషంగా ఉంటే, వాళ్ల మీద లేనిపోనివన్నీ సోషల్ మీడియాలో పెట్టి అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం చేశారు. అది బాధాకరం. ఇది అన్యాయం, అక్రమం, అవాస్తవం, అనైతికం.

**శ్రీ యనమల రామకృష్ణుడు :** అధ్యక్షా In social media you may not be able to identify particular person who is putting into social media that is a different matter. వాళ్లు చేసేది కూడా తప్పు. మెంబర్లే కాదు అందరి గురించి రాస్తున్నారు. ఈ ఇష్యూలో మాత్రం . Because speaker belongs to the people of the entire State.

అందుచేత స్పీకర్ గారిని అగౌరవపరచడమనేది ఈ రాష్ట్ర ప్రజలందరినీ అగౌరవపరచడమే. అందుచేత అది కేటగారికల్‌గా మనకు తెలుస్తుంది. కాబట్టి దాంట్లో లేనిది చిత్రీకరించడం, లేనిది చిత్రీకరించే సాక్షి గానీ, సాక్షి పేపర్ గానీ, వీటిని మనం ఎక్స్‌పోజ్ చేయాల్సిన అవసరం ఉంది. అవసరమైతే వాళ్ల మీద, ఈ హౌస్ యాక్షన్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. యాక్షన్ తీసుకునే దానికి ముందు, న్యాచురల్ జస్టిస్ క్రింద వాళ్లకు కూడా దీనిని చూపించాలి, వాళ్లు కూడా దీనిని చూడాలి. ఎందుచేతంటే, వాళ్లు చిత్రీకరించే వాళ్లు కాబట్టి. ఇది ఎంత వరకు నిజమనేది వాళ్లు కూడా చూస్తే బాగుంటుంది. వాళ్లు ఉన్నప్పుడు ఒకసారి ప్రదర్శించండి. దానిని హైలెట్ చేసి చూపిస్తే ఇంకా బాగుంటుంది. As it is గా చూసిన తర్వాత, House will take a decision. ఎందుచేతంటే సాక్షి పేపర్ మీద గానీ సాక్షి మీద గానీ లేక దాని మేనేజ్‌మెంటు మీద గానీ, ఈ విధంగా రాంగ్‌గా చిత్రీకరించే కేరక్టరైజేషన్ చేయడం, ఒక కేరక్టర్‌ని డ్యామేజ్ చేయాలనే ప్రయత్నం చేస్తున్నప్పుడు, అటు ఎవరి మీదైనప్పటికీ కూడా, బయటి వాళ్ల మీదైనా లేక ఇక్కడి మెంబర్స్ మీదైనా, పర్టికులర్‌గా స్పీకర్ గారంటే ఒక పర్టికులర్ పొజీషన్ కాబట్టి, ఆ పొజీషన్‌ను డ్యామేజ్ చేయాలని చూశారు కాబట్టి definitely House will take it into consideration.

**శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్):** అధ్యక్షా తమరు ఆరోజు ఉమన్ ఎంపవర్‌మెంటు కోసం కండక్ట్ చేసిన ప్రెస్‌మీట్‌ను పూర్తిగా మేము చూశాము.

2.10 p.m.

సాక్షిలో ఆరోజున వచ్చిన వార్తలను కూడా మేం చూశాం. ఈరోజున అందరూ ఒకసారి చూసి వాస్తవ, అవాస్తవాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతో తమరు ఇక్కడటి.వి.లను ఏర్పాటుచేసి ప్రదర్శన నిమిత్తం ఏర్పాటు చేశారు. ఎందుకు వెళ్లారు? ఇప్పటిదాక హౌస్‌లోనే ఉన్నారు కదా! ప్రదర్శన మొదలుకాగానే సభలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి గారు వారి పార్టీ సభ్యులను తీసుకుని బయటకు ఎందుకు వెళ్లిపోయారు? ఇది ఎందుకంటే, "గుడ్డ కాల్చి అవతలపడేసి ఆర్పుకోమన్నట్టుగా" పరిస్థితి తయారైపోతోంది. (ప్రతిపక్షపార్టీ నాయకుడు, శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి నుద్దేశి ంచి) వారి తండ్రి గారి హయాం నుంచి వీరి దాక ప్రతిసారీ ఒక అలవాటైపోయింది. ఒకసారి మీకు గుర్తుచేస్తున్నాను. ఇందాక మీకు సరిగా వినిపించకపోవచ్చు. ఒకనాడు శ్రీ నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో వీరి తండ్రి గారైన రాజశేఖరరెడ్డి గారు ఒక ఆరోపణ చేశారు. "ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం" అన్నట్టుగా ఒక హిటాచి కుంభకోణం అని చెప్పి ప్రచారం చేసి పత్రికకు ఇచ్చి పెద్ద యాగి చేశారు. ఆయన కోర్టుకు వెళ్లారు. కోర్టుకు వెళ్లి కేసు వేశారు. కోర్టు ఆయనను సాక్షిగా పిలిచింది. ఆయన సాక్షిగా గైర్‌హాజరైన కారణంగా కోర్టు ఆ కేసును కొట్టివేయడం జరిగింది. మరల ఇవాళ వారి తనయుడు కూడా అదే దారిలో వెళ్తున్నాడు. ఒకటి కాదు సాక్షి పేపరు మరియు సాక్షి టి.వి. ఛానల్ రెండూ ఏ విధంగా అవాస్తవాలను చూపుతున్నాయో, ఇష్టారాజ్యంగా చేస్తున్నాయో అందరికి తెలిసిందే. మీరు ఒక డా.కోడెల శివప్రసాద రావు గారిగా కాదు. ఒక శాసనసభ అధిపతిగా గౌరవించదగ్గ స్థానంలో మీరున్నారు. మిమ్మల్ని గౌరవించాల్సిన బాధ్యత మా అందరిపైనా ఉంది. ఆవేశకావేశాలున్నా కూడా మిమ్మల్ని గౌరవించి, మీ స్థానానికి ఇచ్చే గౌరవం అది. ఈరోజున మీకే ఈ విధంగా వక్రభాష్యం చెప్పడమనేది జరిగింది. అసలు మీరేమన్నారు? మహిళలు గౌరవంగా ఉండాలనే అంశంలో ఎన్నో విషయాలను మీరు చెప్పడం జరిగింది. మహిళలు ఏ విధంగా ఉండాలి? ఇవాళ empowerment లో రావాలని చెబుతూ కూడా ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానం క్రింద మీరు చెప్పారు. "నేరాలు పెరుగుతున్నాయి, పూర్వం మహిళలు ఇండ్లల్లో ఉండే వాళ్లు. ఇప్పుడు బయటకు వచ్చి పనిచేస్తున్నారు. బయటకు వచ్చి పనిచేసే పరిస్థితుల్లో కొంచెం నేరాలు కూడా పెరుగుతున్నాయి, ఈ పరిస్థితులను అరికట్టాల్సిన పరిస్థితులున్నాయి కాబట్టి అందుకు ధైర్యాన్ని ఇవ్వాలని" మీరు చెప్పారు. మీరేమి తప్పు చెప్పలేదు. "అబలలు కాదు, సబలలుగా ఉండాలి, ధైర్యంగా ఉండాలి, ఒక కరాటే కాదు, కుంగ్‌ఫూనే కాదు, మహిళలు మానసికంగా తట్టుకునే స్థితిలో ఉండాలి" అనే ఉద్దేశంతో మహిళలకు మీరు ధైర్యం చెబుతుంటే, సిగ్గు, ఎగ్గు లేకుండా ఏ విధంగా ఆ సాక్షి పత్రిక యాజమాన్యం ఈ విధంగా వాస్తవాన్ని ఎడిట్ చేసి ప్రసారం చేయడమనేది దురదృష్టం. నేను వారిని ఒకటే అడుగుతున్నాను. ఈ విధంగా వాడటం సరైనది కాదు. మమ్మల్ని ఏమన్నా పర్వాలేదు. మీ స్థానాన్ని కించపర్చారు కనుక ఆ ఎడిటర్‌ను, పబ్లిషర్‌ను కూడా ఇక్కడకు పిలవాల్సిన అవసరముంది.

(ఆ సందర్భంలో సభలో అధికారపక్షం వైపు సభ్యుల నుంచి చప్పట్లు వినిపించాయి)

ఇవాళ ఏదైతే శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు సభలో చెప్పారో, అందు నిమిత్తం అవాస్తవాలను వ్రాసిన, ప్రసారం చేసిన వాళ్లను ఇక్కడకు పిలవాల్సిన అవసరముంది. ఇది హౌస్‌కు సంబంధించిన ప్రివిలేజ్. వాళ్లను పిలిపించి ఇక్కడే మరొకసారి ప్రదర్శన ద్వారా జరిగిన వాస్తవాన్ని చూపించండి.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు ఎందుకు హౌస్ నుంచి వారి పార్టీ సభ్యులతో సహా బయటకు వెళ్లారు? నేను వారిని ఒకటే అడుగుతున్నాను. నీవు తప్పు చేయకపోతే, నేరస్తుడివి కాకపోతే, నీవు దుర్మార్గుడవు కాకపోతే ఎందుకు బయటకు వెళ్లిపోయావని నేను అడుగుతున్నాను. ఇక్కడ ఉండి చూడు? నీ పత్రిక ఏమి వ్రాస్తుందో? నీ యాజమాన్యం ఎలా వ్యవహరిస్తోందో ఇక్కడ ఉండి చూడు? వాస్తవాన్ని చూసి *** తెచ్చుకోవల్సిన మనిషి ఇవాళ ప్రదర్శన సమయంలో సభ నుంచి బయటకు వెళ్లిపోయాడంటే సభ్య సమాజం *** తో ఇలాంటి నాయకుడినా ప్రతిపక్షపార్టీ నాయకుడిగా తీసుకువచ్చామని మొత్తం యావత్ ఆంధ్ర దేశం ఇవాళ *** తో తలవంచుకుంటోంది. ఇలాంటి దుర్మార్గమైన విధానం రోజు ఏమిటి? ఆటవిక విధానం. ఆటవిక సమాజంలాగా ఎంత అరాచకం రోజూ ఈ శాసనసభలో వారు సృష్టిస్తున్నారు? ఒక చట్ట సభకు విలువ లేకుండా, గౌరవం లేకుండా చేయడం జరుగుతోంది. గత మూడు సంవత్సరాలుగా ప్రతిపక్షపార్టీ నాయకుడి ప్రవర్తనను మనం చూస్తున్నాం. నిత్యం సభను సజావుగా జరగనీయరు. ఎక్కడ కూడా చర్చను కొనసాగనీయరు. బడ్జెట్‌కు సంబంధించిన డిమాండ్స్ పైన చర్చను ముందుకుపోనివ్వరు. ఇవాళ ఏదైతే హక్కుగా ఉందో సభలో అసలు క్వశ్చన్ అవర్ జరిగే పరిస్థితే కనబడటం లేదు. నిత్యం వారి పార్టీ సభ్యులను పోడియం దగ్గరకు పంపించడం పరిపాటిగా మారింది. అయ్య గారు పొమ్మంటారు, వాళ్లు వస్తారు. చివరకు వాళ్లను *** పెడుతున్నాడు. ఎంత దురదృష్టం.

Any how, మేం ఒకటే కోరుతున్నాం. పత్రికా స్వేచ్ఛను గౌరవిస్తాం. Forth estate గా గౌరవిస్తాం. కానీ, అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో పేపర్లు పెట్టి అందుకు ప్రతిపక్షాలను, ఇతర వర్ణాలనందరిని కూడా అబాసుపాలుచేయడం కోసం వ్యవహరించే చర్యలను మనం ఖండించాల్సిన అవసరముంది. మీడియా యాజమాన్యానికి అందరికి తెలిసేట్టుగా ఇవాళ భారత దేశంలోని పాత్రికేయులందరిగి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి పత్రికలు వ్యవహరించే తీరును ఖండించాల్సిన బాధ్యత యావత్ జాతీయ పత్రికా యాజమాన్యాల మీద ఉంటుంది. వీటిని ఖండించకపోతే ఈ విధానం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఎవరి హక్కులు వాళ్లకు ఉంటాయి. ప్రజాప్రతినిధులకు బాధ్యతలున్నాయి. అధికారగణానికి బాధ్యత ఉంటుంది. న్యాయ వ్యవస్థకు ఉంటుంది. అలాగే, పత్రికలకు కూడా కొన్ని హక్కులు, బాధ్యతలుంటాయి. ఆ పత్రికలు కొన్ని హద్దుమీరిపోయి ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తే చూస్తూపోయి కూర్చోవాలా? అదే విషయాన్ని నేను అడుగుతున్నాను. దానికి ఎక్కడో ఒకక్కడ ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన అవసరముంది. తప్పనిసరిగా ప్రజలందరూ ఆలోచించండి. ఈ సాక్షి పేపరు, సాక్షి టి.వి. ఎలాంటి అవాస్తవాలను ప్రసారం చేస్తుందో చూడండి. ఇవాళ ఇందాక అడిగారు. ముఖ్యమంత్రి గారు సభలో చెప్పారు. "జుడిషియల్ ఎంక్వైరీ వేస్తా, తప్పు చేస్తే నా మంత్రిని బయటకు పంపిస్తా" అని గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో చెప్పడం

***Expunged as ordered by the Chair

జరిగింది. ఆ మాట విని నీవు బయటకు వెళ్లడం దేనికి. నీకు ధైర్యం ఉంటే ఎందుకు ఆ సవాలుకు ఒప్పుకోలేదు? నేను వారిని ప్రశ్నిస్తున్నాను. నీవు చెప్పింది తప్పు కాకపోతే, నీవు చెప్పింది అరాచకం కాకపోతే ఎందుకు నీవు ఆ సవాలుకు ఒప్పుకోలేదని నేను వారిని అడుగుతున్నాను. అంటే, నీవు అబద్ధాలు చెబుతున్నావు. అరాచకం సృష్టించడం కోసం మంత్రుల మీద, మీ మీద, అందరి మీద ఈ విధంగా చేస్తూ ముందుకు వెళ్తున్నాడు కనుక అసలు ఈయన మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరముంటుంది. నేను మరల కోరుతున్నాను. సభ సజావుగా నడవాలి. మనం ఏదైతే బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో నిర్ణయం తీసుకున్నామో, ఆ ప్రకారంగా సభను సజావుగా నడిపించాల్సిన అవసరముంది. కొంచెం కఠినమైనా సరే, తమరి ద్వారా నేను ముఖ్యమంత్రి గారికి కూడా విజ్ఞప్తి చేసేది ఒకటే. ఇక్కడ హౌస్‌లో అందరి హక్కులు అరించబడుతున్నాయి. ఇక్కడకు వచ్చి కూర్చున్నాం. వచ్చి ఏమి సాధించామంటే, మన నియోజకవర్గంలోని ప్రజలకు ఏమి సాధించామని చెప్పుకోవాలి? ఏ సమస్య మీద మనం ప్రభుత్వం నుంచి ఆన్సర్ తెచ్చుకోగల్గుతున్నాం? ఏ సమస్య మీద పరిష్కారం కనుగొనగల్గుతున్నామో ప్రజలకు చెప్పే భాగ్యం లేకుండా పోతోంది. దయచేసి ఈ సభ సజావుగా నడిపించడం కోసం తమరు కూడా కఠినంగా నిర్ణయం తీసుకుని ప్రతిపక్షపార్టీ నాయకుడిని మరియు సభ్యులను హద్దులో పెట్టవల్సిన అవసరముంది. దయచేసి కొన్ని నిబంధనలను కచ్చితంగా అమలుచేయండి. ఇంత మంది సభ్యుల యొక్క హక్కులు అరించుకుపోతున్నాయి. చివరగా ఒకటే మాట ఏమిటంటే, క్షమించండి. మీలాంటి స్పీకర్‌కు ఇది జరిగి ఉండాల్సింది కాదు. మీరు చేసిన కార్యక్రమం "మహిళా ఎంపవర్‌మెంట్" అనేటటువంటిది బ్రహ్మాండమైనటువంటి కార్యక్రమం. కష్టాల్లో ఉన్న రాష్ట్రంలో అలాంటి ఈవెంట్ జరిగింది. నేను రెండు రోజుల పాటు ఆ ఈవెంట్‌ను చూశాను. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్న రాష్ట్రాల్లో కూడా అలాంటి ఈవెంట్ జరగలేదు. ఢిల్లీ లాంటి చోట కూడా నిర్వహించనటువంటి కార్యక్రమాన్ని ఏ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేని పవిత్ర సంగమం దగ్గర గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతో మీరు నిర్వహించారో, మీ కృషిని రెండు రోజులు ఉండి చూడటం జరిగింది. భారతదేశం, ప్రపంచమంతా హర్షించింది. ఏడున్నర కోట్ల మంది టి.వి.ల్లో వీక్షించారు. ఈవెంట్‌కు వచ్చిన మహిళలందరూ కూడా ఒక మాట చెప్పడం జరిగింది. బ్రహ్మాండంగా నిర్వహించిన ఇట్లాంటి ఈవెంట్ ప్రతి సంవత్సరం జరగాలని, మహిళలకు రక్షణ కల్పించేలాగా, హక్కులు కల్పించేలాగా అందరూ పాటుపడాలని ఈవెంట్‌కు వచ్చిన వారందరూ చెబితే దాన్ని కూడా తప్పుదారి పట్టించి వక్రభాష్యం చెప్పిన విధానాన్ని మేం ఖండిస్తున్నాం. దయచేసి ప్రజలందరి తరఫున ఇలాంటి దుర్మార్గులు చేసిన తప్పుకు మేమే మిమ్మల్ని క్షమాపణ వేడుకుంటున్నాం అధ్యక్షా.

**శ్రీ యనమల రామకృష్ణుడు**: అధ్యక్షా, బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ freedom of expression గురించి చెప్పారు. మన రాజ్యాంగంలో ఎక్కడ కూడా freedom of expression గురించి మెన్షన్ చేయలేదు. తరువాత వచ్చినటువంటి ఈ కేస్ అంతా సుప్రీమ్ కోర్టుకు వెళ్లినప్పుడు, సుప్రీమ్ కోర్టు చాలా categorical గా జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. Freedom of Speech, Freedom of expression క్రింద మీడియాకు కూడా హక్కు ఉంటుది, ఫ్రీగా వాళ్లు వ్రాసుకోవడానికి హక్కు ఉంటుందని చెప్పడం జరిగింది. కానీ, దానితో పాటు parallel గా రాజ్యాంగంలో ఇంకో విధంగా కూడా చెప్పబడింది. రాజ్యాంగంలోని Fundamental Rights లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. Character assassination చేసేటటువంటి హక్కు ఎవరికీ లేదు. ఒకరి character ను మరొకరు assassination చేసేటటువంటి హక్కు ఎవరికి కూడా లేదనేటటువంటిది రాజ్యాంగంలోని Fundamental Rights లో ఒక హక్కుగా అది పేర్కొనబడింది. ఎందువల్ల అంటే, నాకు freedom of speech

ఉంది కాబట్టి ఇష్టం వచ్చినట్టుగా మిమ్మల్ని తిట్టడం గానీ, లేకపోతే ఇంకొకర్ని తిట్టేటటువంటి హక్కు ఎవరికి కూడా లేదు. అదే విధంగా ప్రెస్‌కు కూడా లేదు. ప్రెస్‌కు కూడా కొన్ని లిమిట్స్ ఉంటాయి. ఎందుకంటే, వాస్తవాలు వ్రాయాలి, పబ్లిక్‌ను ఎడ్యుకేట్ చేయాల్సి ఉంటుందే తప్ప ప్రతి ఒక్కరి పైన అవాస్తవాలను ప్రచురించడమనేది కాదు. ఉదాహరణకు ఒకసారి నేను కౌన్సిల్‌లో ఆ రోజున ఉన్నాను. కౌన్సిల్‌లో ఏమి లేదు. పెద్దల సభ అని ఒక హెడ్డింగ్ పెట్టారు. దాంట్లో సారాంశం కూడా పెద్దగా ఏమి లేదు. పెద్దల సభ అని హెడ్డింగ్ పెట్టేసరికి ఆ అంశాన్ని ప్రివిలేజెస్ కమిటీకి రెఫర్ చేసి చాలా హంగామా ఆరోజున కాంగ్రెస్ పార్టీ నాయకులందరు కూడా చేయడం జరిగింది. అందుచేత, ఇక్కడ ఇది చూస్తే "పెద్దల సభలో గలాటా" అని పెట్టారు. ఇక్కడ ఇది చూస్తే రోజు ఏవరినో ఒకరిని ఈ సాక్షి టి.వి. గానీ, సాక్షి ఛానల్ గానీ పట్టుకోవడం జరుగుతోంది. దీంట్లో మనమేమి ఆ freedom of expression గురించి కామెంట్ చేయడం లేదు. కానీ, దీనికి అధిపతి ఎవరు? సాక్షి పత్రికకు, సాక్షి టి.వి. ఛానల్‌కు అధిపతి ప్రతిపక్షనాయకుడి గారి భార్య ఉన్నారు. మేనేజింగ్ డైరెక్టర్‌గా వారే ఉన్నారు. వారి భర్త గారే ఇక్కడ సభలో ప్రతిపక్షనాయకుడిగా ఉన్నారు. So, వారొక పొలిటికల్ పార్టీకి నాయకుడు. ఆ పొలిటికల్ పార్టీ యొక్క నాయకుడికి నాయకత్వ లక్షణాలు ఎట్లా ఉన్నాయంటే, ఎదుటి వాళ్లను డ్యామేజ్ చేసుకుంటూ పోతే వాళ్లకేమైనా మైలేజ్ వస్తుందేమో అనేది దీని వెనుక ఉన్న బ్యాక్ గ్రౌండ్. దీనికి freedom of expression కు అసలు సంబంధమే లేదు. అందువల్ల నాయకుడు బయట అదేవిధంగా ప్రవర్తిస్తున్నాడు, సభ లోపల కూడా అదేవిధంగా ప్రవర్తిస్తున్నాడు. అందుకు బేస్ ఏదంటే సాక్షి పేపరు, సాక్షి టి.వి. So, interconnected గా చూస్తే ఇది other political parties ను, other leaders ను damage చేయడానికి ఏదైతే సంపాదించిన డబ్బు ఉందో, ఆ డబ్బుతో సాక్షి పేపరును, సాక్షి టి.వి.ని పెట్టి నడిపి మొత్తం సమాజాన్నంతా భ్రష్టు పట్టించే కార్యక్రమాన్ని చేసేటప్పుడు definitely the House is concern, దానితో పాటు గౌరవ స్పీకర్ గారి మీద చేసినటువంటి allegations గానీ, అందరి మీద చేసినటువంటి allegations గానీ the House is definitely concern. అందువల్ల బుచ్చయ్య చౌదరి గారు చెప్పినట్టుగానే హౌస్ దీని పైన చర్యతీసుకోవల్సినటువంటి అవసరముంటుంది.

ఈరోజుకు వచ్చేసరికి హౌస్ ముందు మూడు ఇష్యూస్ ఉన్నాయి. ఒకటి సరే, అగ్రిగోల్డ్ మీద సభలో చర్చను మొదలు పెట్టారు, డిస్కషన్ అవుతోంది. ఆయనేదో చెబుతున్నారు. మధ్యలో ఏదో అలిగేషన్ మంత్రి గారి మీద పెట్టారు. First issue Agri Gold issue. ఆ అంశం మీద గౌరవ ముఖ్యమంత్రి గారు హౌస్‌కు స్టేట్‌మెంట్ ఇచ్చారు.

2.20pm

ఈ రోజు మన ముందు మూడవ విషయాలున్నాయి. మొదటిది ఏదో అగ్రి గోల్డ్‌పై డిష్కషన్ అవుతుంది. రెండవ విషయం మంత్రిగారి మీద అలిగేషన్. దానికి ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు దానికి ఆయన ఛాలెంజ్ చేశారు. ఆయన ఛాలెంజ్ చేయకుండానే, concede కాకుండానే చేశారు. మేమందరం కూడా అడిగాం మంత్రి గారు యాక్సెప్ట్ చేసినప్పుడు మీరు కూడా యాక్సెప్ట్ చేస్తారా అంటే ఇప్పటి వరకు యాక్సెప్ట్ చేయలేదు బయటకు వెళ్లిపోయారు.

మూడవ విషయం ఏమిటంటే ప్రతిపక్ష నాయకులు అది యాక్సెప్ట్ చేస్తే ఎస్ మీరన్నా ఉండాలి నేనన్నా ఉండాలి నిరూపించ గలిగితే నేను ఉంటాను. నేను నిరూపించ లేకపోతే నేను వెళ్లిపోతాను అని మంత్రి గారు చెప్పిన తరువాత వారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అదే వాళ్ల సభ్యులందరూ డిమాండ్ చేశారు. సరే హౌస్ కమిటి అని మంత్రి గారు అంటే వాళ్లు జుడీషియల్ కమిటి అని వాళ్లన్నారు. ముఖ్యమంత్రి గారు లేచి ఎస్ జుడీషియల్ కమిటీ కూడా వేయడానికి నాకు అభ్యంతరం లేదు ప్రొవైడెడ్.. మీరు దానికి ఒప్పుకుంటే.. దేనికంటే నేను జుడీషియల్ కమిటీలో కాని నేను చెప్పినది అబద్ధం అంటే ఆయన హౌస్‌లోకి రావడానికి లేదు, రాజకీయలలోకి ఉంటానికి వీలు లేదు అని ఆయన ఒప్పుకోవాల్సిన అవసరం ఉంది, ఇప్పటి వరకు ఆయన ఒప్పుకోలేదు.

ముఖ్యమంత్రి గారు ఆల్‌రెడీ అనౌన్స్ చేశారు, ఏమనంటే జుడీషియల్ కమిటీ వేయడానికి సిద్ధంగా ఉన్నామని. అందుచేత ప్రొవైడెడ్ ఆయన ఒప్పుకోవాలి. మూడు ఇష్యూస్ ఈ హౌస్ మీద ఉన్నప్పుడు ప్రతిపక్షం కూడా సభలో ఉంటే బాగుంటుంది. ప్రతిపక్ష సభ్యులు సభలోకి వచ్చి సమాధానం చెప్పాల్సిన బాధ్యత వాళ్ల మీద ఉంది. వారు సభలోకి వస్తారో, రారో మనకు తెలియదు. వారేదో బయట గేటు అవతలకు వెళ్లి చెప్పుకుంటున్నారంట. వస్తారో రారో తెలియదు, బట్ ఇన్ మీన్‌వైల్.. ఆ రెండు ఇష్యూస్ కూడా.. మీకు సంబంధించిన ఇష్యూ, అదే విధంగా మినిస్టర్ గారు ఛాలెంజ్ కౌంట్ ఛాలెంజ్ ఇష్యూ ఒక వేళ వాళ్లు వస్తే వాళ్లు చెప్పే దానిని బట్టి ఏ కమిటి వేస్తామో చెబుతాం. లేదంటే అగ్రిగోల్డ్ దానికి సంబంధించి విషయాన్ని పూర్తి చేసి.. ఇప్పటికే సమయం రెండున్నర గంటలు కావస్తుంది కాబట్టి దానిమీద మీరు నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది.

**శ్రీ పి. విష్ణుకుమార్ రాజు :** అధ్యక్షా తమరెంతో ఉన్నత ఆశయం తోటి ఉమెన్ ఎంపవర్‌మెంట్ గురించి ఒక సభ నిర్వహిస్తే, దేశం మొత్తం గర్వపడింది. దానిముందు మీరు చేసిన ప్రెస్ మీట్‌ను వక్రీకరించడం చాలా దారుణం. వీరికి మొదటి నుండి అలవాటు ఎక్కడ వక్రీకరించి వాళ్లు పేపర్‌లో కాని.. ఈమధ్య సోషల్ మీడియాలో కూడా రకరకాల వింత పోకడ ఒకటి మొదలయింది. సోషల్ మీడియాను కూడా మనం ఏవిధంగా అడ్డుకట్ట వేయాలనో ఆ విధంగా అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. ఉదాహరణ చెబుతాను, మెన్న చట్ట సభల్లో శాసన మండల్లో శ్రీ నారా లోకేష్ గారు వస్తున్నారు, ఒక చట్ట సభ పెద్దలు సభ అని చెప్పి ఒక ఏ సర్టిఫికేట్ లాగా... ఏదో ఒక అసభ్యకరమైన ఫోటో పెట్టి సోషల్ మీడియాలో తిప్పుతున్నారు. దీనికి మనం అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే... మార్ఫింగ్ ఫోటోసు ఇవన్నీ జరుగుతున్నాయి కాబట్టి మనం ఇమ్మీడియేట్ గా కంప్లైంట్ ఇచ్చినప్పుడు దానిమీద ప్రత్యేకమైన శ్రద్ధ వహించి, ప్రత్యేకంగా ఏదో ఒక చట్టం అనేది తీసుకు రాకపోతే కొంచెం ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. కారణమేమంటే ఉదయం నుండి మనం చూస్తున్నాము కదా అధ్యక్షా.

ప్రతిపక్షం వాళ్ల ఎప్పుడు వస్తారో తెలియదు, ఎప్పుడు వెళతారో తెలియదు, ఎందుకు వస్తారో తెలియదు, ఎందుకు వెళతారో తెలియదు. ఈ హౌస్ కూడా గత మూడు రోజుల నుండి కూడా ఇదే వింత పోకడ మాత్రమే

చూస్తున్నాం. తమరు మహిళ ఎంపవర్‌మెంట్ ఇవ్వాలి, మహిళకు ధైర్యం ఇవ్వాలి, మహిళా లోకమంతా ధైర్యంతోటి నిలబడాలి, వారి హక్కులు వారు తెలుసుకోవాలి అనే ఉద్దేశంతోటి ఉన్నతమైన భావంతోటి పెట్టిన నేషనల్ ఉమన్ పార్లమెంటేరియన్ సదస్సును కూడా ప్రారంభించారు. అందుకు వారు తమరిని మనోవేదనకు గురిచేసినందుకు చింతిస్తున్నాం. వారికి సంస్కృతి, సంస్కారం తెలియడం లేదు. మీ ప్రెస్ మీట్ వీడియో రికార్డింగ్ చూపిస్తున్నప్పటి కీ కూడా వారు సభనుండి బయటకు వెళ్లిపోయారనేది దేశంలో అందరికీ తెలుస్తుంది. కారణమేమంటే నిజాలు చూడటానికి వాళ్లకు మనసు రాదు. కళ్లు లేవు నిజాలు మాత్రం వాళ్లు చూడరు. ఎంతసేపు అబద్దాలు లేనిపోయి నవన్నీ కల్పించడం తప్ప వాళ్లకు ఇంకా వేరే పనేమి లేదు. ఇంకొక విషయం ఏమిటంటే ఉమెన్ ఎంపవర్‌మెంట్ గురించి ఉమెన్ హక్కుల గురించి తమరు చేసిన ప్రయత్నం కూడా వృథా అయిపోయిందేమోనని నా డౌట్ అధ్యక్షా. కారణమేమంటే ఇందాక సభలో వాళ్ల మహిళా సభ్యులు మాట్లాడుదాము అని అనుకొని ప్రయత్నం చేసినప్పుడు నోరు నొక్కేసింది ప్రతిపక్ష నేత అధ్యక్షా. శూన్య గంట సమయంలో మాట్లాడ వద్దని చెప్పి వాళ్ల నోరు నొక్కేసింది ప్రతి పక్ష నేత. అట్లాగే సభ్యులు వెల్ లోకి దూసుకు రావడం, చేస్తున్నది కూడా ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి గారు. వాళ్లకు ఇష్టం లేకపోయినప్పటికీ సభ్యులు బలవంతంగా మనసు చంపుకొని వెల్‌లోకి రావల్సిన పరిస్థితిని నేను గమనిస్తు న్నాను. దీనిని గురించి ఒక నేరం గాని, తప్పు కాని, చేస్తే ఇక్కడ వెల్‌లోకి వచ్చిన సభ్యులను కాదు అధ్యక్షా నిజంగా ఎవరైతే ఈ తప్పును ప్రేరేపిస్తున్నారో వాళ్లను సభనుండి సస్పెండ్ చేసినట్లైతే సభ సజావుగా జరుగుతుంది. ఇది కూడా ఆలోచించాలి అధ్యక్షా.. ఎవరికైనా అన్యాయం జరిగితే నేను చూస్తూ ఊరుకోను, నాకు చాత కాదు. ఎవరైనా సరే, శత్రువుకు అయినా సరే అన్యాయం జరిగితే నేను చెప్పవలసిన బాధ్యతగా నేను ప్రవర్తిస్తున్నాను. ఈ విషయంలో మీరు చాలా సీరియస్‌గా ఆలోచించాలి. వాళ్లకు ఇష్టం లేకపోయినప్పటికీ వారిని ప్రేరేపించి బలవంతంగా వారిని వెల్ లోకి పంపిస్తున్న ప్రతిపక్ష నేతను సస్పెండ్ చేస్తే చాలా పర్‌ఫెక్ట్‌గా ఉంటుంది. అందుకు ఏవిధమైన చర్యలు తీసుకో వాల్సి ఉందో ఆ విధమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. ఎవరికన్నా శాసనసభలో ఇబ్బంది కలిగినప్పుడు ప్రివిలేజ్ కింద మువ్ చేసి తమరికి సమర్పిస్తుంటాము, మీకు జరిగిన విషయాన్ని ప్రివిలేజ్ కింద పెట్టి వాళ్లు ఎవరైతే ఉన్నారో సాక్షి పత్రిక, సాక్షి టీవి కాని వాళ్లను కూడా సమన్ చేసి వాళ్ల చేత క్షమాపణ చెప్పించాల్సిన అవసరం మనంద రికీ ఉంది. తప్పనిసరిగా తమరు ఈ విషయాన్ని కన్సిడర్ చేయాల్సిన అవనసరం ఉంది.

**మిస్టర్ స్పీకర్ :** అనిత గారూ..

**శ్రీ వి. అనిత :** అధ్యక్షా కోరిన వెంటనే మహిళా పార్లమెంటేరియన్ సదస్సుకు సంబంధించి మీట్ ద ప్రెస్‌లో ఏం జరిగిందో ఈ రోజు డిస్‌ప్లే చేసినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే తమ రెంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క సహకారంతో మహిళా పార్లమెంట్‌ను నిర్వహించాలని

తలపెట్టిన తరువాత మీరు ఎంత కష్టపడ్డారో, ఎంత తపన పడ్డారో మేము కళ్లారా చూశాం. సుమారుగా వంద రోజుల ముందు నుండి కూడా ప్రణాళికలు తయారు చేసుకొని ఎంతో నియమంగా, నిబద్ధతలో జరగాలని, మనం ఏదైతే అనుకున్నామో మంచి మంచి తీర్మానాలు రావాలి, దీని ద్వారా మహిళల సాధికారతకు ఒక బేస్‌మెంట్ రావాలని మీరు ఏదైతే ఊహించుకున్నారో దానికి సంబంధించి మీకష్టం, అదేవిధంగా మీట్ ద ప్రెస్‌లు కాని, ర్యాలీలు గాని నిర్వహించిన తీరును మేమందరం కూడా చూశాం. మీ ఆదేశాలు మేరకు ప్రతి జిల్లాలో మేమందరం ర్యాలీలు కూడా ఏర్పాటు చేసి ఉన్నాం. మహిళా సాధికారిత మీద మంచి అడ్వర్‌టైజ్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా ఈరోజు ప్రెస్‌మీట్ కూడా చూస్తే అధ్యక్ష. ఈ ప్రెస్‌మీట్‌లో మీరు మూడు అంశాలను గుర్తుపెట్టుకొని ఈ మూడు అంశాల తాలుకా మహిళలు సాధికారత సాధించారని ఎంతో పర్టిక్యులర్‌గా ప్రవేశపెట్టి అందులోని సాధికారిత ఎట్‌దసేమ్‌టైై ప్రిస్కిమినేషన్ అదేవిధంగా వేధింపులకు సంబంధించి అన్నింటిలోనూ భయంగా ఉన్న స్త్రీలను బయటకు తీసుకు రావాలి వాళ్లు సాధికారతకు సాధించిన మహిళలు దగ్గర నుండి స్ఫూర్తి పొందాలని మంచి ఉద్దేశంతొ మాటలన్నింటిని కూడా పక్కన పెట్టి ఏదైతే ఒక విలేకరు అడిగిన ప్రశ్నకు దానికి సంబంధించి వాళ్లకు ఏదైతే కావాలో మేటర్ అది.. షడ్‌లో ఉంటేనే బండ్లు పాడవవు.. లేదు అనుకుంటే మహిళలు కూడా ఇంటిలోనె ఉంటేనే... ఆ ఒక్కటే తీసుకున్నారు కాని దానికి ముందు, వెనుక ఉన్న సబ్జెక్ట్ వాళ్లకు కనిపించలేదా అధ్యక్షా. ఏదైతే మహిళలు సాధికారత సాధించాలి, మహిళలు కరాటీలో కాని.. అన్నింటిల్లోనూ ముందుండాలి వాళ్లలో మానసికమైన బలం కావాలి అని మనస్ఫూర్తిగా కోరుకున్న ఒక సభాపతిగా దానికి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం కాని, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కాని తెలియజేసిన అంశాలు మీకు కనిపించకుండా మీరు అది ఒక్కటే కట్ అండ్ పేస్ట్ చేసిన తీరు చూస్తే ఒకానొక టైం లో మేము కూడా అనుమాన పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

దానికి సంబంధించి తమరును వివరణ కోరాము, డిస్‌ప్లే చేయమన్నాం చేశారు. ఈ డిస్‌ప్లే చేస్తామని చెప్పగానే బయటకు వెళ్లి ధర్నా చేసే కార్యక్రమం ప్రవేశ పెట్టారంటే దేనికి అధ్యక్షా వీళ్లు ధర్నా చేస్తున్నారు దీనికి సంబంధించి అబద్ధపు ప్రచారాలు ప్రజలకు వినిపించే ఒక మంచి సమయంలో ధర్నాలు చేస్తున్నారంటే దీనిని ఏరకంగా మనం తీసుకోవాలి. సోషల్ మీడియాలో తమరు గురించి కాని తమ కుటుంబ సభ్యుల గురించి కాని కాకుండా మిగతా ప్రజా ప్రతినిధులందరి గురించి ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి నుంచి, ప్రధాన మంత్రి స్థాయి వ్యక్తి వరకు ఇష్టానుసారంగా వాళ్లకు తెలియని విషయాలు చాలా అసభ్య పదజాలం ఉపయోగిస్తూ రాస్తున్నారు. దయచేసి సోషల్ మీడియా విధానం రాజకీయ నాయకుల పట్ల ఇలాగే ఉంటే రాబోయే కాలంలో మహిళా శాసనసభ్యులు శాసన సభకు రావడానికి భయపడుతారు. దయచేసి ఈ అప్పీలును సుమోటాగా తీసుకొని ముఖ్యంగా ఈ సోషల్ మీడియా మీద ఒక చట్టం తయారు చేయవల్సిందగా కోరుకుంటూ మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

**2.30 PM.**

**మిస్టర్ స్పీకర్:** శ్యాంసుందర్ శివాజి గారు.

**శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజి (పలాస) :** ఈ కొత్త శాసనసభలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. అయితే మరొకపక్కన ఈవిధంగా మాట్లాడటం కూడా బాధాకరంగా ఉంది. భారతదేశంలోనే ఎక్కడా జరగని విధంగా మీరు ఈ మహిళా సదస్సు అన్నది మన ముఖ్యమంత్రిగారి సహకారంతో, మీ ఆలోచనతో "నభూతో నభవిష్యతి" అన్న విధంగా నిర్వహించారు. దానికి ప్రపంచ దేశాలు కూడా ఆకర్షించబడ్డాయి. ఎందుకంటే మహిళలకు ఒక ప్రత్యేకత అన్నది మన రాష్ట్రం నుంచే మొదలైంది. అది అందరికీ తెలిసిన విషయమే. దిన దినాన అభివృద్ధి చెందుతుంది. అయితే మీరన్న మాట పరిస్థితి చూస్తే, ఒక నానుడి గుర్తుకు వస్తోంది. మీరు చెప్పింది అక్కడ అంత స్పష్టంగా ఉంటే.. రామాయణం విని ఎవరో ఒక వ్యక్తి ‘రామునితోక పివరుండిట్లనియె’ అన్నట్టుగా ఉంది. అంటే అసల్ది వదిలేసి ఏదో చెప్పినట్టుగా.

అయినా ఇది అమరావతి. ఈ అమరావతికి సంబంధించి కూడా మనం ఒక్కసారి పురాణాల్లోకి వెళ్లవలసిన అవసరం ఉంది. అమరావతి అంటే అది స్వర్గ లోకం. అంతటి ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని చెప్పి ఇక్కడ మనం రాజధానిని ఏర్పాటుచేసుకొని వెళ్తా ఉన్నాం. అయితే అప్పటి అమరావతికి, ఇప్పటి అమరావతికి కూడా చూస్తే ఒక సారూప్యం ఉంది. అప్పుడు అమరావతి మీద మాట్లాడితే ఏదో వరాలు పొందిన వాళ్లు రాక్షసులు దాడికొచ్చే వాళ్లు. దానిని సమర్థవంతంగా, మరి ఇంద్రుడు అనండి, అష్ట దిక్పాలకులు అనండి, తిప్పికొట్టేవాళ్లు. తిప్పికొట్టి వాళ్లని పారద్రోలేవారు. అయితే ఈ కలికాలం వచ్చేసరికి ఈ అమరావతిలోనే వాళ్లకు కూర్చొనే అవకాశం దక్కింది. కూర్చున్నా ఆ బుద్ధి మరి మారదు. అప్పటినుంచి ఇప్పట్టికీ అదే కంటిన్యూ అవుతోంది. అయితే, మీ సహనం చూస్తుంటే మట్టుగా మా అందరికీ ఆశ్చర్యమేస్తోంది. అది అందరికీ తెలిసిందే. ఇంకొకరు ఎవరు (గౌరవ సభాపతినుద్దేశించి) మీ స్థానంలో కూర్చున్నా అంత సహనంగా ఉండలేరేమో! ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తన చూస్తుంటే, మన సభ్యులందరికీ చాలా ఆవేశం వస్తోంది, విపరీతమైన ఆవేశం. మీరు ఇప్పుడు ఏదో సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో, మీదగ్గరకు వచ్చి మీకు వినపడేటట్టుగా దుర్భాషలాడుతున్నా మీరు ఎంతో సహనంతో ఉన్నారు. అయితే ఇది కలికాలం. అప్పుడు ఇంద్రుడు దగ్గర వజ్రాయుధం ఉండేది. ఇప్పుడు మీదగ్గర కూడా వజ్రాయుధం లాంటి నిబంధనలు ఉన్నాయి. దానిగురించి ప్రస్తావిస్తూ ఉన్నారు. అవన్నీ ఉపయోగించుకొని మట్టుగా సభను ఈ అమరావతిలో చక్కగా నడిచే పరిస్థితిని కల్పించాలంటే అది మీరే కల్పించగలరు. దానికిక వజ్రాయుధాన్ని ఉపయోగించవలసిన సమయం వచ్చింది. అది ఉపయోగిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఏమైనా ఈ పరిస్థితుల్లో మీరు ఒకసారి కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరముంది. ఇప్పుడు ప్రతిపక్షం వారు సభలో లేరు కాబట్టే ఈ మాత్రమైనా రెండు

మాటలు ప్రశాంతంగా మాట్లాడగులుగుతున్నాము. కాబట్టి ఈ విషయంలో మీరు చాలా కఠినంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

**మిస్టర్ స్పీకర్:** సభకీ, సభ్య సమాజానికి వాస్తవాలు తెలిసిన తర్వాత నిందితుల పట్ల ఏ చర్య తీసుకోవాలనేది సభకే నేను వదిలిపెడుతున్నాను. Now, I request the Leader of the House.

(ఈ సందర్భంలో శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

Yes, Minister garu..

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రిప్లై చెప్తారు. అగ్రిగోల్డ్ మీద ఇవాళ కంప్లీట్ అవ్వొచ్చు. ఎందుచేతంటే, ప్రతిపక్షం ఉండాలి. ఏదైతే మీరు ప్రెస్‌మీట్‌లో చెప్పారో అది చూడాలి. అదేవిధంగా రెండవది, గౌరవ మంత్రిగారు పత్తిపాటి పుల్లారావుగారికి, ప్రతిపక్ష నాయకుడుగారికి tussle ఏం జరిగిందో అది కూడా incomplete. ఈ రెండూ incomplete. కాబట్టి గమ్మున ఈరెండూ కంప్లీట్ అయ్యాయి కాబట్టి రేపు ఎట్లా ఓపెన్ చేస్తారూ అని అనకుండా, నేను ముందే మీకు మనవి చేస్తున్నాను. రేపు ఈ రెండూ ఓపెన్ చేయాలి. ఈ రెండింటి మీదా మాట్లాడాలి. ప్రతిపక్ష నాయకుడు ఏం సమాధానం చెప్తాడో వినాలి. అప్పుడు గవర్న్‌మెంట్ ఏం చేయాలో అది చేస్తాది. ఈలోపు అగ్రి గోల్డ్ ఇష్యూ, జనరల్‌గా మూడో ఇష్యూ కాబట్టి అది కంప్లీట్ చేస్తాం.

**MR SPEAKER:** Now, Leader of the House.

**శ్రీ నారా చంద్రబాబునాయుడు:** అధ్యక్షా, అగ్రీ గోల్డ్ పైన ఛైస్యళిజాఝ్హి చేసే మునుపు, ఈరోజు అతి ముఖ్యమైన విషయం. గడిచిన ప్రభుత్వంలో జరిగిన అగ్రీ గోల్డ్ యొక్క కుంభకోణం గురించి, ఆరోజు జరిగిన అవకతవకల గురించి దగ్గరదగ్గర 32, 2,607 మంది బాధితులు డిపాజిట్లు కట్టారు. మన రాష్ట్రంలో 19 లక్షల మంది ఈ బాధితులున్నారు. అదే సమయంలో దేశం మొత్తం రూ.6,380 కోట్లు డిపాజిట్లు కడితే, దగ్గరదగ్గర మన దగ్గర రూ.4,000 కోట్లు డిపాజిట్లు చేశారు. ఈ విషయంలో నిన్న.. అదే సమయంలో ఇది కోర్టులో కూడా ఉంది. 2014 మునుపు ఇది జరిగింది. ఆ తర్వాత దీనిని ఏవిధంగా ఎస్టాబ్లిష్‌చేయాలనుకున్నప్పుడు ఇవి కాకుండా ఒక 204 organizations రూ.2,900 కోట్లు default అయ్యారు. అవి కూడా ఉన్నాయి. వీటన్నింటిపైనా కఠినమైన చర్యలు తీసుకొని, ఈ బాధితులను ఏవిధంగా ఆదుకోవాలో.. బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం ముందుకు

పోయేటప్పుడు, కోర్టు కూడా ఉంది. కోర్టులో ఉన్నప్పుడు కోర్టు యొక్క పర్యవేక్షణలో CBCID enquiry ఎప్పటికప్పుడు చేస్తూనే, ఒకపక్క బాధితులయొక్క సమస్యలను enquire చేస్తూ కోర్టుకి రిపోర్టు చేసి, వారియొక్క డైరెక్షన్స్ తీసుకొని పరిష్కారం చేసే సమయంలో ఇది చర్చకు వచ్చింది. చర్చకు వచ్చినప్పుడు ప్రధానంగా ఇక్కడ రెండు విషయాలు. (1) పుల్లారావుగారిపైన ఆరోపణలు చేశారు, ఇంతకుమునుపు కూడా పుల్లారావుగారు దీనికి కౌంటర్ వేశారు. ఆరోజు కూడా స్పష్టంగా చెప్పాను. మళ్లీ ఈరోజు కూడా ఒక సవాల్ విసిరారు. సవాల్ విసిరిన తర్వాత బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడు.. ఈ హౌస్ అంటే ఏంటి అధ్యక్షా, మామూలుగా బయట మాట్లాడితే ఎవరిపాటికి వాళ్లు మాట్లాడతాం గానీ, హౌస్‌లో మాట్లాడినప్పుడు, నేరుగా ఒకరినొకరు చూసుకుంటూ మాట్లాడుతూ, మీరేదైనా అడిగితే మేము సమాధానం చెప్పడం, మేమేదైనా అడిగితే మీరు కూడా దానికి బాధ్యత తీసుకునే పరిస్థితి ఉంటుంది. వాస్తవాలను రాబట్టే పవిత్రమైన వేదిక, ప్రజా వేదిక, అత్యున్నతమైన వేదిక ఈ రాష్ట్రంలో ఈ అసెంబ్లీ. అలాంటి అసెంబ్లీలో మేమేదో చెప్పాం, కాబట్టి మీ ఇష్టం అనే పరిస్థితి ఉంటే ఏదైనా... అదీ కూడా చూడండి అధ్యక్షా, అగ్రి గోల్డ్ విషయంలో నేను సమాధానం ఎప్పుడు చెప్పాల్సి వచ్చిందీ, ప్రతిపక్షం వాళ్లు పోడియంలో ఉంటే నేను సమాధానం మొత్తం చెప్పాల్సి వచ్చింది. వాళ్లు ఎప్పుడు పోయారు? మళ్లీ ఆరోపణలు చేయడానికి వాళ్లందర్నీ పిలిస్తే వాళ్ల డెస్కుల దగ్గరకు వాళ్లు వెళ్లి అక్కడనుంచి మళ్లీ ఆరోపణలు చేసే పరిస్థితికి వచ్చారు. అంటే వాళ్ల ఉద్దేశం ఏమంటే ఈ హౌస్‌లో ముఖ్యమంత్రి గాని, ఎమ్మెల్యేలు గాని, మంత్రులు గాని ఎవ్వరూ మాట్లాడడానికి వీళ్లేదు. ప్రతిపక్షం వాళ్లు మాట్లాడిందే వేదం, వారు చేసిందే చట్టం, కాబట్టి వాళ్లు ఏం చెబితే అది మనం వినాలనే పరిస్థితిలో వాళ్లుండే పరిస్థితికి వచ్చారు.

నేను అందుకనే ఒక మాట అడిగాను. Judicial enquiry అన్నారు. నేను అదే అడిగాను. Judicial enquiry వేస్తాను, మీరు వెళ్లి కూర్చోండి అంటే కూర్చోలేదు. కడాన నేను చెప్పింది, రెండు ఆరోపణలు వచ్చాయి. (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారినుద్దేశించి) మీరు పుల్లారావుగారి పైన ఆరోపణలు చేశారు. పుల్లారావుగారు తిరిగి మీమీద చెప్పారు. నా ఆరోపణలు గాని మీరు నిజమని నిరూపిస్తే నేను రాజకీయాలను వదిలిపెడతానని, కాదంటే మీరు ఆ బాధ్యత తీసుకుంటారా అని అడిగినప్పుడు నేనేం చెప్పాను, ఫస్ట్ పుల్లారావుగారి పేరే చెప్పాను. పుల్లారావుగారి పేరు చెప్పి పుల్లారావుగారు చెప్పింది అవాస్తవమైతే, పుల్లారావుగారిని ఈ హౌస్‌కు రాకుండా బహిష్కరిస్తాము. అదేవిధంగా జగన్మోహన్‌రెడ్డి చెప్పిన విషయం అవాస్తవమైనదైతే, ఆయన ప్రూవ్ చేయలేకపోతే, వాస్తవం కాకపోతే, అంటే ఆయన చెప్పిందే నేను చెబుతున్నాను. ఆయన చెప్పిందే అవాస్తవం అయితే, ఇక్కడ allegations మీద మనం మాట్లాడుతున్నాం. Baseless allegations చేసినప్పుడు, ఈ హౌస్‌లో జరిగేదేంటి, వాస్తవాలను రాబట్టవలసిన వేదిక. సభలో మహాత్మాగాంధీ ఫొటో పెట్టుకున్నాం. సత్యమేవ జయతే అని ప్రతీరోజూ చూస్తున్నాం.

2.40 pm

సత్యాలు మాట్లాడాలి. అసత్యాలు మాట్లాడడానికి కాదు. అలాంటివి మీరు చెప్పినప్పుడు, దానికి మీరు ఎస్టాబ్లిష్ చేసి..., నేను ఆఫర్ ఇచ్చాను. ఒక సభా నాయకుడిగా, ఒక ముఖ్యమంత్రిగా, ఒక బాధ్యత కలిగిన వ్యక్తిగా. ఇది ఎక్కడో అక్కడ ఎండ్ కావాలి. ఏదో మాట్లాడడం, వెళ్ళిపోవడం.

ఈ హౌస్‌లో మనం చూశాం. ఇప్పుడే శివాజీ గారు చెప్పారు. అమరావతి. దేవతలుండే స్థానం. ఇంద్రుడి రాజధాని. ప్రజల్లో కూడా ఆ నమ్మకం ఉంది. అక్కడ కూర్చొని ప్రతిరోజూ... అందుకనే అధ్యక్షా, వాళ్ళు ఎప్పుడొచ్చినా సెల్ఫ్‌గోల్ వేసేసుకుంటున్నారు. ప్రతి ఒక్క దానిలో సెల్ఫ్‌గోల్ తప్ప, అసలు ఏంటి? ఏం మాట్లాడుతున్నారు? అనే ఆలోచన కూడా లేకుండా పోయిన పరిస్థితి వచ్చింది. నేను ఇప్పుడు కూడా ఈ ఇష్యూని క్లోజ్ చేయడం లేదు. రేపు క్వశ్చన్ అవర్ అవుతూనే, మనం ప్రతిపక్ష నేత, వాళ్ళ పార్టీ వాళ్ళందరూ కూడా accept చేయాలి. ఈ సభలో పుల్లారావు గారిపైన ఆరోపణలు చేశారు. పుల్లారావు గారు ఆయనపైన సవాలు విసిరారు. సవాలు విసిరినప్పుడు, ఏది వాస్తవమో తేల్చాల్సిన అవసరముంది. లేదూ, నేను చెప్పింది వాస్తవం కాదు. నేను క్షమాపణ చెప్తున్నాను, అనంటే, ఆయన్ను చెప్పమనండి. అట్లా కాకుండా ఇష్టానుసారంగా, తప్పించుకోవడానికి, నా యిష్టప్రకారం చేస్తానంటే కుదరదు.

అధ్యక్షా, రేపు క్వశ్చన్ అవర్ అవుతూనే, మరలా దీన్ని టేక్‌అప్ చేద్దాం. రెండవది, మీమీద సభా హుందాతనాన్ని కించపరిచే విధంగా, సభాపతిని కించపరిచే విధంగా.., సభను, సభాపతిని కించపరిస్తే, ఎవరిని కించపరుచుకోవడం అవుతుంది? ఇక్కడుండే ప్రజాప్రతినిధులందరినీ కించపరుచుకున్నట్లవుతుంది. ఈ రాష్ట్రంలో అత్యున్నతమైన స్థానం, ప్రజా వేదిక ఈ అసెంబ్లీ అయినప్పుడు, దానికి మీరు అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, ఆ గౌరవాన్ని మీకివ్వాలి. ఇక్కడ అధ్యక్షా, మీరు తప్పుచేస్తే చెప్పి ఉండవచ్చేమో గానీ, మీరు చేసింది ఏమాత్రం కూడా తప్పు లేనప్పుడు, దాన్ని కావాలని తప్పుగా టీవీల్లో వేసి, వాళ్ళిష్టప్రకారం యాడ్ చేసి, మిస్‌లీడ్ చేసి, దాన్ని ప్రచారం చేసి, అన్ని టీవీల్లో రెచ్చగొట్టేవిధంగా అప్రతిష్ట తీసుకొచ్చేవిధంగా చేయడం చాలా దారుణం. అది వేసిన తరువాత ఒక్కొక్క వ్యక్తి..., మనమందరికీ కూడా జవాబుదారీతనముంది. ముఖ్యమంత్రిగా నా స్థాయిలో నాకు జవాబుదారీతనముంది. ఎమ్మెల్యేలుగా మీకు జవాబుదారీతనముంది. లేకుంటే, ప్రతిపక్ష నాయకుడిగా ఉండే జగన్మోహన్‌రెడ్డిగారికుంది. కడాన, బిజెపి ప్రతిపక్ష నేతగా ఉన్నటువంటి విష్ణుకుమార్ రాజుకుంది. పత్రికలకు కూడా ఉంది. ఏ వ్యక్తి అయినా పత్రికల్లో రాస్తే, దాన్ని సపోర్ట్ చేసుకునే పరిస్థితి ఉండాలి. అలా కాకుండా, మా ఇష్టప్రకారం మేము రాస్తాం. మీరు ఏమైనా చేసుకోండి. అనే పరిస్థితి ఉన్నప్పుడు, ఎవరెవరికి వారి వారి పరిధులున్నాయి, హద్దులున్నాయి. దాన్ని ఎవరు క్రాస్ అయినా కరెక్టు కాదు. మనందరం కూడా ప్రజలకు జవాబుదారీతనం కలిగి ఉంటాము. అందుకే, అదికూడా రేపు మళ్ళీ వాళ్ళు వినాలి, చూడాలి. చూసిన తరువాత వాళ్ళ అభిప్రాయాన్ని కూడా వాళ్ళు చెప్పాలి. ఏవిధంగా జరిగిందో వాళ్ళ

అభిప్రాయాలు చెప్పిన తరువాత, వాళ్ళ అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొన్న తరువాత ఈ సభ వారి వారి అభిప్రాయలన్నీ కూడా చెప్పి, ప్రభుత్వపరంగా కూడా, మేము కూడా దీన్ని ఏవిధంగా ముందుకు తీసుకుపోవాలో..., ఇక్కడ రెండు విషయాలున్నాయి అధ్యక్షా, ఒక విషయం మంత్రిగారు, ప్రతిపక్ష నాయకుడి విషయం. రెండవది మీమీద ఆరోపణలు. ఈ రెండూ కూడా సభలో ఉండే మెంబర్స్‌కి అందరికీ బాధ్యత ఉంది. అందరూ కలిసి దీన్ని ఒక logical conclusion కు తీసుకుపోవాల్సిన అవసరముంది. దానికి కూడా సభా నాయకుడిగా, ముఖ్యమంత్రిగా నాకు కూడా ఒక బాధ్యత ఉంది. ఆ బాధ్యత నేను కూడా తీసుకోవాల్సిన అవసరముంది. కాబట్టి, రేపు question hour అవుతూనే...

అధ్యక్షా, మూడవ విషయం కూడా నేను మీకు చెప్పాలి. Adjournment Motions, Question hour అయిన తరువాత అని ఒక నిర్ణయం అయ్యింది. ప్రతీరోజూ question hour కూడా జరగనీయకుండా హౌస్‌లో అడ్డంపడడం కూడా కరెక్టు కాదు. అది కూడా మనం అమలు చేయాల్సిన అవసరముంది. అగ్రిగోల్డ్ బాధితుల విషయం వచ్చినప్పుడు, చాలా బాధాకరమైన సంఘటన. దేశంలో కూడా, ఎక్కడికక్కడ, కాంగ్రెస్ హయాములో గడచిన పది సంవత్సరాల్లో అవినీతిపరులు విచ్చలవిడిగా రెచ్చిపోయారు. ఇష్టప్రకారం ఫ్రాడ్‌లు చేశారు. లక్షల మందిని బలితీసుకునే పరిస్థితికి వచ్చారు, వీళ్ళ స్వార్థం కోసం. అందులోనే ఇది కూడా జరగడం జరిగింది.

అధ్యక్షా, ఇది మనం చూసినప్పుడు, రూ.6380 కోట్లరూపాయలు.., మనం రాష్ట్రంలో 4000 కోట్లరూపాయలు, దేశంలో 32 లక్షల మందైతే మన రాష్ట్రంలో 19 లక్షల మంది బాధితులు. చాలా బాధేస్తుంది. అయితే కోర్టులో కూడా ఉంది కాబట్టి, నేను ఇంతకుముందుకూడా చెప్పాను. ఎప్పటికప్పుడు కోర్టులో దీనిమీద బ్రీఫ్ చేస్తాం. కేబినెట్‌లో కూడా సమీక్షలు చేసుకుంటాం. అదేమాదిరిగా, రెండు మూడు విషయాలు మీరు చూస్తే, రైతులు ఎవరైతే... నేనొక సవాలుగా తీసుకున్నా, రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి వీలు లేదు, రైతుని కాపాడుకోవాలని ఉద్దేశంతో, అన్ని నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, విధిలేని ఏ పరిస్థితుల బలహీనతతో గానీ ఆయన ఆత్మహత్య చేసుకుంటే, అతనికి కూడా nature కనికరించకనో, ఏదైనా పరిస్థితి వచ్చి... ఆత్మహత్య చేసుకుంటే, 5 లక్షలు ఇచ్చాం. 'చంద్రన్న బీమా' కింద పదహైదు రూపాయలు కడితే, ఎక్కడైనా accident అయితే, వాళ్ళకి కూడా 5 లక్షలిచ్చాం. కానీ, ఈ కేసుని నేను ఇంకొక విధంగా చూశాను. బాధితులున్నారు. కానీ, వీళ్ళే willing గా డబ్బులు కట్టారు. అక్కడ నేచర్, సమయం. ఇక్కడ నేచర్ కంటే కూడా, ఒక విధంగా ఆలోచిస్తే, వీళ్ళే వాళ్ళ డబ్బులు పే చేశారు. ఆలోచించి, వాళ్ళకి 3 లక్షల రూపాయల ex-gratia అని కేబినెట్‌లో అన్నాను కానీ, ఈ హౌస్‌లో, ఇక్కడ మా కేబినెట్ మెంబర్స్ కూడా ఉన్నారు. కాదు, అందరితో సమానంగా 5 లక్షల రూపాయలు వారికి కూడా ex-gratia ఇవ్వడానికి నిర్ణయించింది, ఈ ప్రభుత్వం. వాళ్ళకు కూడా 5 లక్షల రూపాయల ఇస్తాం. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) అదేమాదిరిగా, ఈ ఒక్కటి ఇవ్వడమే కాకుండా, ఈరోజు ఏదైతే ఉందో, దానికి పూర్తిగా...

కోర్టుకు కూడా సహకరిస్తాం. కోర్టు కూడా అప్పీల్ చేస్తాం. అప్పీల్ చేసి, ప్రతి ఒక్క పైసా కూడా రికవర్ చేస్తాం. ఈ రాష్ట్రంలో ఫ్రాడ్ అనేది జరగడానికి వీల్లేదు. ఇష్టానుసారంగా ప్రజాధనాన్ని గానీ, లేకుంటే అమాయకులని గానీ, మోసాలు చేసి ఇష్టానుసారంగా లూటీ చేయడానికి వీలు లేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా ఈ సూటుకేసు కంపెనీలన్నింటిపైన కఠిన చర్యలు తీసుకున్నారు. బోగస్ కంపెనీలు అన్నింటిపైన కఠిన చర్యలు తీసుకున్నారు. ఇవన్నీ ఏంటి అధ్యక్షా. బోగస్ కంపెనీలు, షెల్ కంపెనీలు. Only ఇలాంటి accounts రాసుకోవడానికి వందల వేల కోట్ల రూపాయల అకౌంట్స్ రాసుకొని, మన రాష్ట్రంలో కూడా జరిగాయి, ఆ డిటెయిల్స్ కూడా ఉన్నాయి. మాట్లాడాలంటే రేపో, ఎల్లుండో మాట్లాడొచ్చు, ఇప్పుడు మాట్లాడడం సబబు కాదుగానీ, ఈ షెల్ కంపెనీలను అడ్డం పెట్టుకొని, ఇలాంటి కంపెనీలను అడ్డం పెట్టుకొని కొన్ని వేల లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని లూటీ చేశారు. వీళ్ళు కూడా ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేశారు. 80, 90 కంపెనీలు పెట్టారు. ఆ కంపెనీల్లో ఈ డబ్బులన్నీ వేసి siphon చేశారు.

ఇదెక్కడి దుర్మార్గం. డబ్బులు పేదవారిది. ఆ డబ్బులు తీసుకుని మీరు అడగరని ఇంతకుముందు కూడా ఇదేమాదిరిగా చేస్తే, ఒకసారి అధ్యక్షా, మీకు ఐడియా ఉంటుంది. ఏదైతే, micro finance companies కొన్ని వచ్చాయి. 50 శాతం వడ్డీరేటు. దానికి చట్టపరంగా వీళ్లు కేంద్రంలో ఆమోదించారు. 50 శాతం ఎవరన్నా డబ్బులు ఇవ్వకపోతే, ఆడవాళ్లను తీసుకుపోయి రాత్రి 12.00, 1.00 గంట వరకూ బలవంతంగా డబ్బులు వసూలు చెయ్యడం కోసం బాధించి, వేధించిన సందర్భాలు ఉన్నాయి. ఆరోజున నేను ఒక పిలుపు ఇచ్చాను. ఎవ్వరూ ఒక్క పైసా కట్టొద్దండీ, ఎవరన్నా వస్తే మాకు చెప్పండీ. మేము వచ్చి మీకు అండగా ఉంటామని చెప్పి ఆరోజు పిలుపు ఇస్తే, అందరూ కూడా ధైర్యంగా revolt అయ్యారు. ఎక్కడా డబ్బులు కట్టకుండా avoid జరిగింది. అలాంటి సంఘటనలు చాలా జరిగాయి. ఈరోజు కూడా అందుకనే ఇంకా 11మంది అరెస్టు కావాలి. ఒకొక్క వ్యక్తిని పట్టిస్తే, రూ.10లక్షలు ఇస్తామన్నాం. క్వశ్చనే లేదు. డెఫినెట్‌గా తీసుకుంటాం. ఎట్టి పరిస్థితుల్లో దోషుల్ని ఉపేక్షించే సమస్యే లేదు. ఎవరు fraud చేస్తే, ఆ fraud చేసిన వ్యక్తి శిక్షకు కూడా అర్హుడు. ఆ శిక్ష అనుభవించాల్సిందే. అందుకనే ఈరోజు ఇంత ఇన్ని లక్షల మంది ఘోష, ఇన్ని లక్షల మంది బాధ ఆ వ్యక్తికి కూడా తెలియాలి. ఆ pain కానీ, ఆ బాధ కానీ, ఆ suffering కానీ వాళ్లకు కూడా ఉండాల్సినటువంటి అవసరముంది. అందుకే వాళ్లను శిక్షిస్తాం. వాళ్ల ఆస్తుల్ని మొత్తం కోర్టు సహకారంతో, కోర్టు ఆదేశాలతో 100శాతం confiscate చేసి ప్రతీ ఒక్క ఆస్తిని కూడా auction వేసి, ప్రతీ ఒక్క పైసా రాబట్టి, ప్రతీ ఒక్కపైసా కూడా ఈ పేదవాళ్లు ఎవరైతే ఉన్నారో, ఆ డిపాజిటర్స్‌కి పూర్తిగా అండగా నిలబడే బాధ్యత, డబ్బులిప్పించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మరొక్కసారి హామి ఇస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అదేసమయంలో చిన్నవాళ్ళు ఉన్నారు. పెద్దవాళ్ళూ ఉన్నారు. కోర్టుకి కూడా అప్పీల్ చేస్తాం. వచ్చిన డబ్బులు మొదటి ప్రాధాన్యత చిన్నవాళ్లకి ఇస్తాం. రెండవ ప్రాధాన్యతలో అవసరమైతే పర్సంటేజ్ కూడా.. చిన్నవాళ్లు వెసులుబాటు తక్కువ ఉంటుంది కాబట్టి ఎక్కువ పర్సంటేజ్ ఇచ్చి recovery లో, పెద్దవాళ్లకి కొంత తక్కువ పర్సంటేజ్ ఇచ్చినా కొంత adjust అవుతుంది. దానికి కూడా నాంది పలుకుతామని నేను మీకు తెలియజేస్తున్నాను.

**2.50 pm**

దీనికి అవసరమైతే ఎంత డబ్బులైనా ఖర్చు పెడతాం. ఒక special cell ను కూడా ఏర్పాటు చేస్తాం. ఆ special cell ఈ పనిమీదనే ఉండి.. ఎప్పటికప్పుడు చట్టాల్లో మార్పులు చేర్పులు తీసుకొచ్చాం. ఆ మార్పులుచేర్పులు తీసుకొచ్చిన చట్టాల్ని ఒకసారి చూస్తే చాలా వరకు అమెండ్‌మెంట్స్ తీసుకొచ్చాం. కఠినతరం చేశాం. వాటిని కూడా ఏవిధంగా చేయాలో గట్టిగా పటిష్టంగా యాక్షన్ కూడా తీసుకుంటాం.

ఇంకోపక్క, ఎవరైతే డిపాజిట్‌దారులున్నారో వాటన్నింటిని కూడా ఆన్‌లైన్‌లో పెట్టమని నేను ఎప్పుడో చెప్పాను, ఇప్పుడు కాదు. అయితే దీనిని ఆన్‌లైన్‌లో పెట్టాలంటే ఇవన్నీ కూడా forensic audit జరగాలి. ఏవంటే అవి పెట్టడం కాకుండా forensic audit పెట్టాలి. ఇప్పటికే రెండు మూడుసార్లు అందరికీ అప్పీల్ చేశాం. అడ్వర్‌టైజ్‌మెంట్స్ ఇచ్చాం. ఎవరెవరివి డిపాజిట్స్ ఉన్నాయో పేర్లు ఇవ్వండి, మీరు enumerate చేసుకోండి. అవన్నీ కూడా మేము ఆన్‌లైన్‌లో పెడతాం. చెక్ చేసుకుంటామని చెప్పడం జరిగింది. Forensic audit ను మద్రాస్‌లో Chartered Accountant కు ఇచ్చాం. అది వస్తూనే court consent తో ఆన్‌లైన్‌లో పెడతామని నేను తెలియజేస్తున్నాను.

ఇంకోపక్క ఒకటి, రెండు విషయాలలో అగ్రిగోల్డ్ పరివార్ కోఆపరేటివ్ సొసైటీ చెప్పారు. ఇది ఎంప్లాయిస్‌కు సంబంధించిన సొసైటి. ఇది కంపెనీకు సంబంధించినది కాదు, subsidiary కాదు. ఇది కూడా ఇన్వెస్టిగేషన్‌లో ఉంది. వాళ్లను కూడా వదిలిపెట్టే పరిస్థితి లేదు. ఏ ఒక్కరినీ వదలిపెట్టాం. Small Deposits వారందరికీ మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ధైర్యంగా ఉండండి. ఈరోజు కొంతమంది మోసాలు చేయడానికి ముందుకొచ్చారు. మోసాల్లో మీరు (బాధితులను ఉద్దేశించి) కూడా బలిపశువులయ్యారు. ఏదిఏమైనా ఈ ప్రభుత్వం మీ పక్షాన ఉంటుంది, మీకు అండగా ఉంటుంది. అన్ని విధాలా మిమ్ములను ఆదుకోడానికి అన్ని చర్యలు తీసుకొని మీకు సహాయం చేస్తాం ధైర్యంగా ఉండండి.

సమస్య వచ్చినపుడు ఆత్మహత్య పరిష్కారం కాదు. ఒకసారి తప్పులు జరుగుతాయి. మనం calculations వేస్తాం, ఒక వ్యక్తిని నమ్ముతాం, ఆ వ్యక్తి మనలను మోసం చేస్తాడు. చేసినపుడు నిలదొక్కుకొని మళ్లీ ఏవిధంగా మన కష్టాలను అధికమించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఆవిధంగా ఆలోచించాల్సిందిగా వారిని (బాధితులను ఉద్దేశించి) కూడా కోరుతున్నాను.

ఏదిఏమైనా మీకు అండగా ఈ ప్రభుత్వం ఉంటుంది. అన్ని విధాలా సహకరిస్తాం. ఒక్క అగ్రిగోల్డే కాకుండా ఎలాంటి చిట్‌ఫండ్స్ గానీ **white card crimes** చేసిన వ్యక్తులు కానీ, **Financial Companies** గానీ అన్నిట్లో కూడా లాజికల్‌గా తీసుకొనిపోయేటట్లుగా, భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో ఎవరైనా ఫ్రాడ్ చేయాలంటే, ఎవరైనా తప్పుడు పనులు చేయాలంటే భయపడేవిధంగా నేరస్తులను శిక్షిస్తామని మరొక్కసారి మీ ద్వారా రాష్ట్ర ప్రజానికానికి హామి ఇస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అది ఏ **type of crime** కావచ్చు. ఏ దోవనైనాసరే ప్రజాధనాన్ని లూటీ చేయవచ్చు. ఏదైనాసరే ఇది ప్రజాధనం, అదే మాదిరిగా ప్రజలను మోసం చేయడం, అలాంటివారి పట్ల ఎలాంటి వివక్షత ఉండదు. అందుకోసమే తప్పకుండా శిక్షించి వీరికి న్యాయం చేస్తామని మరొక్కసారి అప్పీల్ చేస్తూ ఈరోజు ఈ సభలో జరిగిన విధానం పట్ల బాధను కూడా ఎక్స్‌ప్రెస్ చేస్తున్నాను. అదే సమయంలో మనందరం కూడా అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటాం. ఆ బాధితులను తప్పకుండా ఆదుకోవడంలో అన్ని విధాలా ప్రయత్నం చేసి న్యాయం చేపిస్తామని మరొక్కసారి హామీ ఇస్తూ మీ దగ్గర సెలవుతీసుకుంటున్నాను.

**MR.SPEAKER :**The House stands adjourned to meet again tomorrow at 9.00 a.m.

(The House then adjourned at 2.53 p.m. to meet again at 9.00 a.m.
on Friday, the 24th of March 2017)

# అనుబంధం

**NOTICE DATED:17.03.2017**

## BATCH NO - II
## DEMANDS FOR GRANTS FOR THE YEAR 2017-2018.

32 Sri P. Rajanna Dora : Sir, I beg to move ;

To reduce the allotment of Rs.1456,55,18,000/- for Housing by Rs.100/-

గృహ నిర్మాణ సంస్థలలో "Out Sourcing" ఉద్యోగులను తొలగింపునకు నిరసనగా నిరసనగా

33 Sri B. Mutyala Naidu : Sir, I beg to move ;

To reduce the allotment of Rs.1456,55,18,000/- for Housing by Rs.100/-

"మూడు సెంట్ల" స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయనందుకు నిరసనగా

34 Smt. G. Eswari : Sir, I beg to move;

To reduce the allotment of Rs.1456,55,18,000/- for Housing by Rs.100/-

"మూడు" సంవత్సరాలలో "ఒక ఇల్లు" కూడా మంజూరు చేయనందుకు నిరసనగా

35 Smt. V. Rajeswari : Sir, I beg to move;

To reduce the allotment of Rs.1456,55,18,000/- for Housing by Rs.100/-

నిధుల కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

36 Sri D. Rama Lingeswara Rao : Sir, I beg to move;

To reduce the allotment of Rs.1456,55,18,000/- for Housing by Rs.100/-

"క్రొత్త ఇళ్ళు" మంజూరు చేయనందుకు నిరసనగా

37 Sri C. Jaggi Reddy : Sir, I beg to move;

To reduce the allotment of Rs.1456,55,18,000/- for Housing by Rs.100/-

"పాత బకాయిలు" చెల్లించనందుకు నిరసనగా

**DEMAND NO.XXI - SOCIAL WELFARE**

38 Sri K. Srinivasulu : Sir, I beg to move;

To reduce the allotment of Rs.3692,43,56,000/- for Social Welfare by Rs. 100/-

"దళితుల" పై దాడులకు నిరసనగా

39 Sri K. Srinivasulu ; Sir, I beg to move;
To reduce the allotment of Rs.3692,43,56,000/- for Social Welfare by Rs. 100/-
నిధుల కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

40 Dr. A. Suresh ; Sir, I beg to move:
To reduce the allotment of Rs.3692,43,56,000/- for Social Welfare by Rs. 100/-
“SC” కాలనీలలో సరియైన “రోడ్” రోడ్లు లేనందుకు నిరసనగా

41 Sri G. Srikanth Reddy ; Sir, I beg to move;
To reduce the allotment of Rs.3692,43,56,000/- for Social Welfare by Rs. 100/
“ సంక్షేమ హాస్టళ్ళు” మూసివేతకు నిరసనగా

42 Sri K. Sanjeevaiah ; Sir, I beg to move;
To reduce the allotment of Rs.3692,43,56,000/- for Social Welfare by Rs. 100/-
“ సబ్‌ప్లాన్ చట్టాన్ని” పూర్తి స్థాయిలో అమలు చేయనందుకు నిరసనగా

43 Sri K. Rakshana Nidhi ; Sir, I beg to move;
To reduce the allotment of Rs.3692,43,56,000/- for Social Welfare by Rs. 100/-
“బ్యాక్‌లాగ్” పోస్టులు భర్తీ చేయనందుకు నిరసనగా

44 Sri M. Sunil Kumar ; Sir, I beg to move;
To reduce the allotment of Rs.3692,43,56,000/- for Social Welfare by Rs. 100/-
“భూమి లేని పేదలు కులాల” వారికి భూములు ఇవ్వనందుకు నిరసనగా

45 Sri G. Jayaramulu ; Sir, I beg to move;
To reduce the allotment of Rs.3692,43,56,000/- for Social Welfare by Rs. 100/
“నిధులు” దారి మళ్లించినందుకు నిరసనగా

**DEMAND NO.XXII- TRIBAL WELFARE**

46 Sri P. Rajanna Dora ; Sir, I beg to move;
To reduce the allotment of Rs.1815,32,87,000/- for Tribal Welfare by Rs. 100/-
“గిరిజన యువకులకు” ఉద్యోగ భృతి కల్పించడంలో విఫలమైనందుకు నిరసనగా

47 Smt. P. Pushpa Sreevani ; Sir, I beg to move;
To reduce the allotment of Rs.1815,32,87,000/- for Tribal Welfare by Rs. 100/-
గిరిజనులకు “2 ఎకరాల” భూమి పంపిణీ చేయడంలో విఫలమైనందుకు నిరసనగా

48 Smt. P. Pushpa Sreevani : Sir, I beg to move:

To reduce the allotment of Rs.1815,32,87,000/- for Tribal Welfare by Rs. 100/-

గిరిజన వసతి గృహాలలో సరైన "మౌలిక సదుపాయాలు" కల్పించనందుకు నిరసనగా

49 Smt. Giddi Eswari : Sir, I beg to move:

To reduce the allotment of Rs.1815,32,87,000/- for Tribal Welfare by Rs. 100/-

"గిరిజన సలహా మండలి" ఏర్పాటు చేయనందుకు నిరసనగా

50 Smt. Giddi Eswari Sir, I beg to move:

To reduce the allotment of Rs.1815,32,87,000/- for Tribal Welfare by Rs. 100/-

నిధులు కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

51 Dr. A. Suresh : Sir, I beg to move:

To reduce the allotment of Rs.1815,32,87,000/- for Tribal Welfare by Rs. 100/-

"50" సంవత్సరాలు దాటిన గిరిజనులందరికీ "1000/-" రూ.ల పింఛను కల్పించడంలో విఫలమైనందుకు నిరసనగా

52 Smt. V. Rajeswari : Sir, I beg to move:

To reduce the allotment of Rs 1815,32,87,000/- for Tribal Welfare by Rs. 100/-

"గిరిజన ఉప ప్రణాళిక" నిధులను సక్రమంగా అమలు చేయడంలో విఫలమైనందుకు నిరసనగా

**DEMAND NO.XXIII – BACKWARD CLASSES WELFARE**

53 Sri B. Mutyala Naidu : Sir, I beg to move:

To reduce the allotment of Rs.5013,50,36,000/- for Backward Classes Welfare by Rs. 100/-

B.C రుణాలను మంజూరు చేయనందుకు నిరసనగా

54 Sri M. Sunil Kumar : Sir, I beg to move:

To reduce the allotment of Rs.5013,50,36,000/- for Backward Classes Welfare by Rs. 100/-

B.C ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆధార్‌తో అనుసంధానం చేసినందుకు నిరసనగా

55 Dr.D. Thippa Reddy : Sir, I beg to move:

To reduce the allotment of Rs.5013,50,36,000/- for Backward Classes Welfare by Rs. 100/-

B.C వసతి గృహాలలో సరైన మౌలిక సదుపాయాలు కల్పించనందుకు నిరసనగా

..4..

56 Sri M. Pratap Appa Rao ; Sir, I beg to move;

To reduce the allotment of Rs.5013,50,36,000/- for Backward Classes Welfare by Rs. 100/-

"B.C" సబ్ ప్లాన్ నిధులను 10,000 కోట్లు విడుదల చేయనందుకు నిరసనగా

57 Sri G. Jayaramulu ; Sir, I beg to move:-

To reduce the allotment of Rs.5013,50,36,000/- for Backward Classes Welfare by Rs. 100/-

నిధులు కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

## DEMAND NO.XXIV – MINORITY WELFARE

58 Sri Amjad Basha ; Sir, I beg to move;

To reduce the allotment of Rs. 765,00,14,000/- for Minority Welfare by Rs. 100/-

"ముస్లింలకు" ప్రతిపాదించిన రిజర్వేషన్ల అమలు చేయడంలో విఫలమైనందుకు నిరసనగా

59 Sri Amjad Basha ; Sir, I beg to move;

To reduce the allotment of Rs. 765,00,14,000/- for Minority Welfare by Rs. 100/-

"ఉర్దూ" టీచర్ల పోస్టుల భర్తీ చేయనందుకు నిరసనగా

60 Sri Md. Mustafa ; Sir, I beg to move:-

To reduce the allotment of Rs.765,00,14,000/- for Minority Welfare by Rs. 100/-

నిధులు కేటాయింపు సరిగా లేనందు కు నిరసనగా

61 Sri C. Ramachandra Reddy ; Sir, I beg to move;

To reduce the allotment of Rs. 765,00,14,000/- for Minority Welfare by Rs. 100/-

"షాదీఖానా" ఏర్పాటు చేయనందుకు నిరసనగా

62 Sri Y. Isaiah ; Sir, I beg to move;

To reduce the allotment of Rs. 765,00,14,000/- for Minority Welfare by Rs. 100/-

"[illegible] పథకం" సక్రమంగా అమలు చేయనందుకు నిరసనగా

63 Dr. D. Thippa Reddy ; Sir, I beg to move;

To reduce the allotment of Rs.765,00,14,000/- for Minority Welfare by Rs. 100/-

" ఇస్లామిక్" బ్యాంక్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా

64 Sri G. Srikanth Reddy ; Sir, I beg to move ;

To reduce the allotment of Rs.765,00,14,000/- for Minority Welfare by Rs. 100/-

"మైనారిటీ" కార్పొరేషన్ ద్వారా 50% సబ్సిడీతో వడ్డీలేని రుణాలను మంజూరు చేయనందుకు నిరసనగా

65 Sri Y. Sai Prasad Reddy ; Sir, I beg to move ;

To reduce the allotment of Rs.765,00,14,000/- for Minority Welfare by Rs. 100/-

జస్టిస్ రంగనాథ కమీషన్ సిఫార్సులకు అనుగుణంగా "ముస్లింలకు సీట్లు" కేటాయింపులు చేయనందుకు నిరసనగా

## DEMAND NO.XXV – WOMEN, CHILD AND DISABLED WELFARE

66 Smt. R.K. Roja ; Sir, I beg to move ;

To reduce the allotment of Rs.1773,05,10,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-

"మహిళల" పై దాడులను అరికట్టడంలో విఫలమైనందుకు నిరసనగా

67 Smt. R.K. Roja ; Sir, I beg to move ;

To reduce the allotment of Rs.1773,05,10,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-

"శిశు" మరణాలను అరికట్టడంలో విఫలమైనందుకు నిరసనగా

68 Smt. G. Charitha Reddy ; Sir, I beg to move ;

To reduce the allotment of Rs.1773,05,10,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-

నిధుల కేటాయింపు సరిగా లేనందుకు నిరసనగా

69 Smt. V. Rajeswari ; Sir, I beg to move ;

To reduce the allotment of Rs.1773,05,10,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-

"డ్వాక్రా" రుణాలు మాఫీ చేయనందుకు నిరసనగా

70 Smt. G. Eswari ; Sir, I beg to move ;

To reduce the allotment of Rs.1773,05,10,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-

"మహాలక్ష్మి" పథకం అమలు చేయనందుకు నిరసనగా

71 Smt. P. Pushpa Sreevani ; Sir, I beg to move:

To reduce the allotment of Rs.1773,05,10,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-

"[illegible] కిట్ల" పథకం సక్రమంగా అమలు చేయనందుకు నిరసనగా

72 Smt. V.Kalavathi ; Sir, I beg to move;

To reduce the allotment of Rs.1773,05,10,000/- for Women, Child and Disabled Welfare by Rs. 100/-

"మహిళల" రక్షణకు ప్రత్యేక పోలీసు విభాగాన్ని [illegible] స్థాయిలో ఏర్పాటు చేయనందుకు నిరసనగా

MR. SPEAKER: Cut Motion from 32 to 72 are moved

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”